ఆహా ఏమి రుచి.. తినరా మైమరిచి..

- భోజన ప్రియులకు మక్కువ వనస్థలిపురం పిస్తా హౌస్
- బాంకెట్ హాల్, లగ్జరీ రూమ్స్, రెస్టారెంట్, బెకరీ, మండి వంటి సదుపాయాలు











నవతెలంగాణ -వనస్థలిపురం

జంట నగరాల్లోని శివార ప్రాంత వాసులకు అందుబాటులో ఉండే విధంగా ఆహా ఏమి రుచి తినరా మైమరిచి అనే విధంగా భోజనం ప్రియులకు ఎంతో మక్కువైన వనస్థలిపురం పిస్తా హౌస్ డబుల్ ట్రీ అనే విషయం ఎవరూ మరువరు. సుష్మా చౌరస్తా నుంచి పనామా చౌరస్తా మధ్యలో హిల్ కాలనీ జాతీయ రహదారిపై ఏప్రిల్ 2022న ఈ పిస్తా హౌస్‌ను నిర్వాహకులు నెలకొల్పారు. ఈ పిస్తా హౌస్‌లో మీరు ఏమి కోరుకున్నా మరు నిమిషంలో మీరు కోరిన ఆహార పదార్థం మీ ముందు ఉంటుంది. ఫంక్షన్ హాల్, బాంకెట్ హాల్ లలో సుమారు 80 మంది నుంచి ఎనిమిది వందల మంది వరకు వివిధ శుభకార్యాలకు సదుపాయం అందుబాటులో ఉంది. లగ్జరీ రూమ్స్, రెస్టారెంట్, బేకరీ, మండిలు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు తెలియజేశారు. ఈ పిస్తా హౌస్‌లో మారాగ్ మటన్, జఫ్రా హనీ కబాబ్, జఫ్రా హనీ టీ, ఫిష్ మండిలతోపాటు అనేక రకాలైన విదేశాల్లో దొరకని బిస్కెట్స్,కేక్స్, ఐస్ క్రీమ్స్ పదార్థాలు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయి. హోమ్ డెలివరీకి జొమోటో, స్విగ్గీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలియజేశారు. ఇప్పుడు భోజన ప్రియులతో కళకళలాడుతున్న వనస్థలిపురం పిస్తా హౌస్ డబల్ ట్రీ శివార ప్రాంత వాసుల భోజన ప్రియులకు వరంగా మారింది. రెస్టారెంట్‌లో అన్ని రకాల పదార్థాలు భోజన ప్రియులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయని,ముఖ్యంగా పరిశుభ్రత, నాణ్యత ప్రమాణలతో కూడిన ఆహారం అందించటంతో పాటు, వచ్చిన భోజన ప్రియుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగుతున్నామని నిర్వాహకులు తెలియజేశారు.



పద్మ అవార్డ్స్ కన్నా ప్రజా నటి గొప్పబిరుదు అన్న జమున

- వంశీ రామరాజు

నవతెలంగాణ-కల్చరల్

వంశీ సంస్థతో తొలి నుంచీ అనుబంధం ఉన్న జమున తో సుజారమణకు సన్నిహితురాలని వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు తెలిపారు. ఎంతో ఖ్యాతి నటిగా పార్లమెంటే రియన్ గానూ పొందినా పీ.వీ.వంటి ప్రధానులు బాగా తెలిసినా పద్మా అవార్డ్స్ కన్నా ప్రజానటే తనకు గొప్ప బిరుదు అని జమున అనే వారని ఆయన వివరించారు. శ్రీ త్యాగరాయ గాన సభ ప్రధాన వేదిక పై సుజారమణ కల్చరల్ అకాడెమీ నిర్వహణ లో విఖ్యాత నటి జమున 87 వ జయంతి సభ జరిగింది.ముఖ్య అతిథిగా వంశీ పాల్గొని మాట్లాడుతూ జమున ఆత్మ గౌరవం ఆత్మాభిమానం కల నటి అని సుజాతతో సన్నిహితంగా ఆమె ప్రయాణాలు చేసేవారని తెలిపారు. సుజాతను రామ రాజు సత్కరించారు. సంఖ్యా శాస్త్రవేత్తదైవజ్ఞ శర్మ , శైలజ సుంకరపల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జమున సినీ పాటలను సుజా త, బైరి శ్రీనివాస్,యశస్వి ఇందునయన తదితరులు మధురంగా ఆలపించారు. రమణ రావు వ్యాఖ్యానం సందర్భోచితంగా ఉంది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

"నిరంతరం వెలుగునిచ్చే సూర్యున్ని చూసి చీకటి భయపడుతుంది. అలాగే నిరంతరం కష్టపడేవాడిని చూసి ఓటమి భయపడుతుంది"









అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్





- బాపూజీ పాఠశాల కరస్పాండెంట్ నవ్వ ప్రభాకర్ రావు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రక్షాబంధన్ (రాఖీ) పండుగ నిలుస్తుందని బాపూజీ హై స్కూల్ చైర్మెన్, కరస్పాండెంట్ నవ్వా ప్రభాకర్ రావు అన్నారు. రక్షాబంధన్ పురస్కరించుకుని బుధవారం జగద్గిరిగుట్ట పరిధి, వెంకటేశ్వర నగర్ లోని బాపూజీ హైస్కూల్ క్యాంపస్‌లో విద్యార్థు లు, ఉపాధ్యాయులు రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినిలు విద్యార్థులకు, ఉపాధ్యాయునీయులు ఉపాధ్యాయులకు, కరెస్పాండెంట్ నవ్వా ప్రభాకర్ రావుకు రాఖీ కట్టి పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు పండగల విశిష్టతను తెలుసుకో వాలని, సంస్కృతి, సాంప్రదాయాలు పాటించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగిరెడ్డి, సత్యనారాయణ, రేణుక, జగదీష్ ,రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



పెరుగుతున్న ధరలు, నిరుద్యోగంపై

దేశవ్యాప్తంగా సీపీఐ(ఎం) నిరసనలు

- దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 1 నుంచి 7 వరకు..
- హైదరాబాద్‌లో 2న నిరసన
- జయప్రదం చేయాలి: ఎం.శ్రీనివాస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

కేంద్రప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సెప్టెంబర్ 1 నుంచి 7వరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అధిక ధరలు, నిరుద్యోగం, ఉపాధి కుదింపుతో కూలీల జీవితాలు ఆందోళనకరంగా మారాయని, ప్రజావ్య తిరేక విధానాలను అమలు చేస్తూ మరోవైపు కార్పొరేట్లకు, పెట్టుబడి దారులకు లక్షలకోట్ల రూపాయలను రాయితీ ఇస్తోందని గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ సెక్రెటరీ ఎం.శ్రీనివాస్ తెలిపారు. కేంద్రప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ హైదరాబాద్ సిటీలో 2న నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఎం.శ్రీనివాస్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తూ కార్పొరేట్ సంస్థలకు లాభాలు కట్టబెడుతోం దన్నారు. దేశంలో రోజురోజుకీ నిత్యావ సర సరుకుల ధరలు పెరుగుతు న్నాయన్నారు. దేశంలో కోట్లాది మంది ప్రజలు పేదరికంలో మగ్గుతు న్నారని, వీరిపై పన్నుల భారం పెంచి మరింత దారిద్ర్యంలోకి నెడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో పేదలు, సామాన్య మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పేదలకు ఉచితంగా వైద్య సౌకర్యం కల్పించాలని, ఖాళీ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్ర మంలో ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.







కళలు దైనందిన జీవితంలో భాగం కావాలి

నవతెలంగాణ -కల్చరల్

కళలు దైనందిన జీవితం లో భాగం భాగం కావాలని రాజ్య సభ సభ్యుడు బి. సీ జాతీయ నాయకుడు అర్. కృష్ణయ్య అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ గౌతం నగర్, పెండ్యాల నృత్య భారతి అకాడెమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ నిర్వహణ లో అజాది కా అమృతోత్సవ్ కార్యక్రమం జ్యోతి నగర్ లోని కమ్యూనిటీ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా ఎనభై ఏండ్లు దాటిన వివిధరంగ ప్రముఖులను కృష్ణయ్యతో పాటు శాసన మండలి పూర్వ సభ్యుడు రామచంద్ర రావు తో కలసి సత్కరించారు. ప్రఖ్యాత నాట్య గురువు, కేంద్ర సంగీత నాటక అకాడమీ కి సభ్యురాలైన డాక్టర్ యస్.పీ.భారతి కి అభినందనలు తెలిపారు



నవతెలంగాణ
హైదరాబాద్
గురువారం । 31 ఆగస్టు । 2023

ఎమ్మెల్యేను కలిసిన బస్తీవాసులు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీమాగంటి గోపినాథ్‌ను మహాత్మానగర్ బస్తీవాసుల కలిసి గృహలక్ష్మి దళితబంధు, డబుల్ బెడురూమ్ వంటి పథకాలకు దరఖాస్తు చేసుకున్న రసీదులు ఎమ్మెల్యేకు అందజేసినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సహాయం అందజేయాలని బస్తీ అధ్యక్షులు కె.ఆనంద్‌కుమార్ కోరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క రికి న్యాయం జరుగుతుం దని, కుల, మతాలకు రాజకీయాలకు సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బస్తీకమిటీ సభ్యులు ఈ.శంకర్, పెద్దకుర్మయ్య, కనకయ్య, సుగుణ, పోషమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

న్యూ కృష్ణా నగర్ బస్తీ సమస్యలు తీరుస్తా : ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట

కృష్ణానగర్ బస్తీసమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బుధవారంగోల్నాక డివిజన్ పరిధిలోని న్యూ కృష్ణా నగర్ బస్తీ వాసులు అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మర్యాదపూర్వకంగా కలిసి తమ బస్తీలో సీసీ రోడ్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, వరద నీటి కాలువను శుద్ధి చేయించాలని, బస్తీ సరిహద్దులో ప్రహరీ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బస్తీ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో అభివృద్ధి చెందిన దేవాలయాలు





- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-జూబ్లీహిల్స్/బేగంపేట

రాష్ట్రం ఏర్పాటు అనంతరం దేవాలయాలు ఎంతో అభివృద్ధి చెందాయని, రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం అమీం పేట డివిజన్‌లోని కనకదుర్గమ్మ దేవాలయం, గురుమూర్తి నగర్‌లోని వినాయక దేవాలయాల నూతన పాలక మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆయా ఆలయాల నూతన కమిటీ సభ్యులతో దేవాదాయ శాఖ అధికారులు ప్రమాణం చేయించారు.మంత్రి మాట్లాడుతూ, ఆల యాలకు వచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికా కుండా అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. అధికారులు, అర్చకులతో సమన్వ యం చేసుకుంటూ ఆలయ అభివృద్ధికి పాటుపడాలన్నారు. కనకదుర్గమ్మ, వినాయక ఆలయాలలో ప్రభుత్వం, దాతల సహకారంతో భక్తులకు అనేక సౌకర్యాలు కల్పించడం, అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని వివరించారు. పాలకమండలి సభ్యులుగా భగవంతుడికి సేవ చేసుకొనే అవకాశం లభించిందని, సద్వినియోగం చేసుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, ఈఓ నరేందర్ రెడ్డి, కనకదుర్గమ్మ ఆలయ కమిటీ సభ్యులు వెంకట సాయి , సత్యనారాయణ, లత, వివేక్ నాద్, శ్రీలక్ష్మి అరుణ, మోహన్ నాయుడు, ఆకుల రాజు, పియూష్ గుప్తా, వినాయక ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మరో అరుదైన ఘనత సాధించిన కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రి

- అరుదైన శస్త్రచికిత్సలో విజయం సాధించిన వైద్యులు : డాక్టర్ గురవారెడ్డి



నవతెలంగాణ-బేగంపేట్

యాంకెల్ గాయాలకు సౌత్ ఏసియాలోనే మొట్ట మొదటి సారిగా సికింద్రాబాద్, కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రిలో ఆర్థోపెడెక్ అండ్ ట్రామా సర్జన్ డాక్టర్ కమలాకర్, డాక్టర్ సుబ్రమణ్యంలు స్విడన్‌కు చెందిన ప్రముఖ ప్రొఫెసర్ డాక్టర్ లీఫ్ రిడ్ నేతృత్వంలో ఎపిసీలర్ జాయింట్ రీసర్‌పేసింగ్ పద్దతిలో యాంకిల్ ప్రత్యేక ఇంప్లాంట్‌ను అమర్చి అరుదైన శస్త్రచికిత్సను టీం వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. బుధవారం ఉదయం 8గంటలకు ప్రారంభమైన శస్త్రచికిత్స 10గంటలకు పూర్తి సౌత్ ఏసియాలోనే మొట్ట మొదటి సారిగా అరుదైన ఘనత సాధించినట్లు డాక్టర్ గురవారెడ్డి తెలిపారు. కాన్సులెంట్ ఆర్థోపెడిక్ అండ్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్, కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్స్ ఎక్స్ క్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఆదర్శ్ అన్నపరెడ్డి మాట్లాడుతూ సికింద్రాబాద్ కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్‌లో ట్రామా టీం డాక్టర్ల నేతృత్వంలో ఆగస్టు 30వ తేదీన అరుదైన శస్త్రచికిత్సను స్విడన్ నుంచి తెప్పించిన ప్రత్యేక ఇంప్లాంట్ (ఎపిసీలర్) అమర్చి విజయ వంతంగా నిర్వహించడం గొప్ప విషయమని, ఇంతకముందు ఇలాంటి శస్త్రచికిత్స 'మనదేశంలోకొచ్చి, బెంగ లూర్ లలో నిర్వహించారని, ఆ తరువాత హైదరాబాద్ నగరంలో కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రిలో మొదటి సారి నిర్వహించినట్లు తెలి పారు. ఈ విలేకరుల సమావేశంలో కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్స్ ఆర్ సి ఓఓ సౌరబ్ గుప్తా, ఆర్థోపెడిక్ సర్జన్లు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ హర్ష, డాక్టర్ యశస్వి, డాక్టర్ వంశి, డాక్టర్ హరితో పాటు అనస్థటిస్ట్ డాక్టర్ ఖుబ్‌చండ్, డాక్టర్ రఘు, రమేష్‌తో పాటు టీం సభ్యులు పాల్గొన్నారు.

నిజమైన అంబాసిడర్స్ క్రీడాకారులే..ఎస్ఎస్ఎఫ్ ఆవిర్భావంలో వక్తలు



నవతెలంగాణ-ఓయూ

నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా, స్పోర్ట్స్ విద్యార్థులు నూతనంగా స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎస్ఎస్ఎఫ్) ఏర్పాటు చేసి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ రాష్ట్రంలో 1600 పీఈటీ పోస్టులు ఖాళీలు ఉన్నాయని, రాష్ట్రంలోని ప్రతి గ్రామ, మండల జిల్లా ల్లోని స్కూల్స్, కళాశాలలో ఫిజికల్ టీచర్స్ కొరత ఎక్కువైపోయిందని, వెంటనే ఫిజికల్ టీచర్ల నియామకాలు జరిగేట్టుగా చూడాలని, గ్రౌండ్ లేని స్కూల్స్‌కి కళాశాలకు పర్మిషన్ ఇవ్వకూడదని, ఇక్కడికి వచ్చిన ముఖ్య అతిథులకు విద్యార్థులు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఓయూ యూజీసి డీన్ ప్రొ.జి.మల్లేశం, ఫుడ్ కార్పొరేషన్ చైర్మెన్ రాజీవ్‌సాగర్, ప్రొ.విష్ణుదేవ్, ప్రొ. సత్యనారాయణ, రాజేశం, స్టాండింగ్ గ్రూప్ చైర్మన్ ప్రదీప్ రెడ్డి, కో చైర్మన్ డా.కటారం సునీల్, సలహాదారు ప్రశాంత్ చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా ధ్యాన్ చంద్‌కు పుట్టినరోజు సందర్భంగా ఆయన చిత్రపటానికికి పూల మ లాలు వేసి నివాళులర్పించారు. ఈ స్పోర్ట్స్ విద్యార్థుల ను ఉద్దేశించి అతిధులు మాట్లాడారు.ఈ స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ గ్రామ స్థాయి విద్యార్థులకు ముఖ్యంగా మహిళా విద్యార్థుల ను ప్రోత్సహిస్తూ అందరికీ ఉపయోగపడేలా చూడాలని కోరారు. ప్రతి స్కూల్లో కాలేజీలో ఫిజికల్ టీచర్ నియమిస్తామని స్పోర్ట్స్ కాలేజీ, యూనివర్సిటీలను ఏర్పాటుకు కృషి చేస్తామని వక్తలు తెలిపారు. అతిధుల చేతుల మీదుగా నూతన కమిటీని ప్రకటించారు.

ఎస్ఎస్ఎఫ్‌నూతన కమిటీ : స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ శాంగంటి రాజేష్, ప్రధాన కార్యదర్శి మట్టపల్లి. సతీష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్,నాగయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు మహేందర్,ట్రాజరర్ వెంకన్న ,జాయింట్ సెకరేటరి కిరణ్, రాగి బాయి, మనస్విని యాదవ్, కో ఆర్డినేటర్ రాజేష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ విద్యార్థులు భారీగా తరలివచ్చార.

'రాష్ట్రంలో ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి

- ప్రభుత్వం మెగా డీఎస్సీని ప్రకటించాలి
- ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 25 వేల టీచర్ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు వలీ ఉల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్రలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సీఎం కేసీఆర్ అసెంబ్లీ సమావేశాల్లో ఇచ్చిన హామీ మేరకు ఉపాధ్యాయ పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం హిమాయత్ నగర్ లోని ఎస్.సత్యనారా యణ రెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లా డుతూ ఉపాధ్యాయ అభ్యర్థులపై కేసీఆర్ ప్రభుత్వం అసెంబ్లీలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని చెప్పి, మోసం చేశారని, తొమ్మిదేండ్లుగా ఉపాధ్యాయ పోస్టుల ఊసేత్తకుండా నామ మాత్రంగా పోస్టులు భర్తీ చేసి, ఓట్లు దండుకు నేందుకు కొత్త ఎత్తుగడలతో వస్తున్నారని ఆరోపించారు.రాష్ట్రంలో 25 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, పీఆర్సీ కమిటీ రిపోర్ట్ ప్రకటిస్తే 5వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రకటించడం దారుణమన్నారు.తెలంగాణలోని ప్రాథమిక పాఠశాలల్లో 22 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించారన్నారు. ఖాళీగా ఉన్న 25 వేల టీచర్ పోస్టులను ఈ అసెంబ్లీ ఎన్నికల్లోపే భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర సచివాలయం, ప్రగతి భవన్ లను నిరుద్యోగ అభ్యర్థులతో కలిసి ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నేతలు నెర్లకంటి శ్రీకాంత్, లింగం రవి, వెంకటేశ్వర్లు, సత్యప్రసాద్, శ్రీనివాస్, మహమూద్, మహేష్, మానస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించాలి



- మందకృష్ణ మాదిగ

నవతెలంగాణ-ఓయూ

తక్షణమే పార్లమెంట్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. బిల్లును ప్రవేశపెట్టకపోతే బీజేపీ దళిత ద్రోహిగా నిలబడుతుందన్నారు. బుధవారం పార్సీగుట్ట ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో అన్నారు. మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ సాధారణ కార్యకర్తల నుంచి ప్రధాని మోడీ వరకు వర్గీకరణకు అనుకూలమని చెబుతున్నప్పుడు, ఎందుకు ప్రవేశపెట్టడం లేదని ఆయన ప్రశ్నించారు. బిల్లు ప్రవేశపెట్టి ఆమోదిస్తే తెలంగాణలో బీజేపీ తమ మద్దతు ఉంటుందని, ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ కట్టుబడి ఉంటే పార్టీ జాతీయ అధ్యక్షునిగా ఖర్గే ప్రధాని మోదీకి లేఖ రాయాలని సూచించారు. రాజ్యసభ, లోక్‌సభలో రాహుల్‌గాంధీ, ఖర్గే వర్గీకరణ పై మాట్లాడా లన్నారు. వర్గీకరణ పట్ల కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు బీఆర్ఎస్ కృషి చేయాలన్నారు. వర్గీకరణ, బీఆర్ఎస్ స్థానాల్లో మాదిగల ప్రాతినిధ్యం పెంచుట గురించి చర్చించేందుకు కేసీఆర్ అపాయిం ట్మెంట్ కోరినట్లు చెప్పారు. రాష్ట్రంలో ఎస్సీ రిజర్వుడు స్థానాల్లో మాదిగలకు ప్రాతినిధ్యం తగ్గిందన్నారు. 60 నుండి 70 వేల మంది మాదిగలు ఉన్న స్థానాల్లో సైతం మాదిగలకు టికెట్లు కేటాయించకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్‌మాదిగ,సత్యంమాదిగ , ఉపేందర్ మాదిగ, డప్పు మల్లికార్జున్ మాదిగ ,సామెల్ మాదిగ, నర్సయ్య మాదిగలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవల కోసమే వార్డ్ కార్యాలయాలు

- సికింద్రాబాద్ పార్లమెంటుకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఒక్క రూపాయి నిధులైనా తెచ్చారా?
- కావాలనే ప్రభుత్వంపై విపక్షాల దుష్ప్రచారం : మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్





నవతెలంగాణ-అంబర్‌పేట

ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలి, త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలనే సదుద్దేశంతో ప్రభుత్వం జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో వార్డు ఆఫీసులను ఏర్పాటు చేసిందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. బుధవారం నల్లకుంట డివిజన్ పరిధిలోని తిలక్ నగర్ లో వార్డు ఆఫీస్, అంబర్ పేట నియోజకవర్గ పరిధిలోని తిలక్ నగర్ లో అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తో కలిసి వార్డు ఆఫీస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలు వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన తమ సమస్యల పరిష్కారం కోసం వేరు వేరు ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, వార్డు ఆఫీస్ వ్యవస్థ వలన జీహెచ్ఎంసీ పరిధిలోని వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్, హార్టికల్చర్ తదితర శాఖల అధికారులు అంతా ఒక్కచోట ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధికారులకు కూడా ప్రజల నుండి వచ్చే సమస్యలపై సకాలంలో స్పందించి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటారని చెప్పారు. జిహెచ్ఎంసి పరిధిలోని 150 డివిజన్‌లలో డివిజన్ కు ఒకటి చొప్పున గతంలో 137 వార్డు ఆఫీసులను ప్రారంభించడం జరిగిందని, మిగిలిన 13 ఆఫీసులను ప్రారంభించి ప్రజలకు అందుబాటులో కి తీసుకొచ్చినట్లు వివరించారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులి జాల గెల్వయ్య బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు మేడి ప్రసాద్, స్థానిక నాయకులు మధుసూదన్ రెడ్డి, అనిల్, శంకర్, భాస్కర్ గౌడ్, ప్రదీప్ రావు పలువురు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

రాంగోపాల్‌పేట డివిజన్ జీహెచ్ఎంసీ కార్యాలయం ప్రారంభం : పాల్గొన్న మంత్రి తలసాని

నవతెలంగాణ-బేగంపేట్

ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగా అవసరమైన చర్యలను ప్రభుత్వం చేపడుతుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. బుధవారం సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని ఏంజీ రోడ్డులో రాం గోపాల్‌పేట డివిజన్ జీహెచ్ఎంసీ వార్డు ఆఫీసును మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం వేరు వేరు ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ శాఖలకు చెందిన కార్యాలయాలకు వెళ్లాల్సి వస్తుందని, ప్రజలకు ఆ ఇబ్బం దులను దూరం చేయాలనే ఆలోచనతో ప్రభు త్వం ఈ వార్డు ఆఫీసు వ్యవస్థను తీసుకొచ్చిందని చెప్పారు. ఈ వార్డు ఆఫీసులో వివిధ శాఖలకు చెందిన అధికారులు ఉంటారని, ప్రజల నుండి పలు సమస్యలపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకుంటారని తెలిపారు. స్థానిక ప్రజల సౌక ర్యార్థం పాన్ బజార్‌లో రూ.5కోట్ల వ్యయంతో మల్టి పర్పస్ ఫం క్షన్ హాల్ నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభించడం జరుగుతు ం దని, రాణిగంజ్ రైల్వే బ్రిడ్జి విస్తరణకు రూ.60 కోట్లు మంజూరైనట్లు, త్వరలోనే పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. డీఈ శంకర్, కార్పొరేటర్ సూచిత్ర, మాజీ కార్పొరేటర్‌లు అత్తిలి మల్లి ఖార్జున్ గౌడ్, కిరణ్మయి, ఈఈ సుదర్శన్, వాటర్ వర్క్స్ సీజీఎం ప్రభు, శానిటేషన్ డీఈ శ్రీనివాస్, ఎలక్ట్రికల్ డీఈ శ్రీధం పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఉచిత వైద్య శిబిరాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని అమీర్ పేట ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సంస్థ సభ్యులు తెలిపారు. బుధవారం సనత్‌నగర్ ఇండస్ట్రియల్ పార్క్ వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని జనరల్ ఫిజిషియన్, డా.స్వాతి నేతృత్వంలోని బృందం పార్క్‌లో ప్రతి నిత్యం వ్యాయామం, నడకలో పాల్గొనే వారితో పాటూ పార్క్ చుట్టు ప్రక్కల కాలనీ వాసులకు బీపీ, షుగర్, ఆక్సిజన్ స్థాయి లాంటి పలు పరీక్షలు నిర్వహించారు. అనంతరం రోగులకున్న ఇతరత్రా ఇబ్బందులను అడిగి తెలిసికొని వైద్యులు వారికి తగిన సలహా సూచనలు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరంతరం వ్యాయామం, క్రమశిక్షణతో కూడిన జీవన శైలి, మంచి ఆహారపు అలవాట్లు లాంటిని అవలంభించాల్సిన అవసరంఉందని, మంచి జీవన శైలి కారణంగా ఎన్నో రకాల వ్యాధులు, రుగ్మ తలు రాకుండా జాగ్రత్త పడవచ్చని వివరించారు. ముఖ్యంగా ఏదైనా ఆరోగ్యసమస్యకు గురయితే నిపుణులైన వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా.స్వాతి, జనరల్ ఫిజిషియన్, ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి సిబ్బందితో పాటూ నర్సింగ్ సిబ్బంది తాతాజీ, దుర్గ, శైలజ, ఈశ్వరిలు పాల్గొన్నారు. 100 మందికి పైగా సందర్శకులు ఈ వ్యాధి నిర్ధారణ శిబిరంలో వైద్య పరీక్షలు చేయిం చుకున్నట్లు తెలిపారు.



రాజకీయ పార్టీలు ముఖ్యం కాదు ప్రజాసేవ ముఖ్యం



- నాయకులు ప్రజాసేవలో నిమగ్నమవ్వాలి
- పార్టీలు కేవలం ఎన్నికల వరకే
- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, డిప్యూటీ స్పీకర్ పద్మారావు

నవతెలంగాణ-అడిక్‌మెట్

రాజకీయ పార్టీలకు జెండా బాద్‌లు ముఖ్యం కాదని ప్రతి నాయకుడు పార్టీల కండువాలు పక్కనపెట్టి ప్రజాసేవలో నిమగ్నమవ్వాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ డిప్యూటీ స్పీకర్ పద్మారావు అన్నారు. ముషీరాబాద్ నియో జకవర్గంలోని బోలక్‌పూర్, రాంనగర్ డివిజన్‌లలో జీహెచ్ఎంసీ వార్డ్ కార్యాలయాలను స్థానిక ఎమ్మెల్యే ముఠాగోపాల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రజల తమ సమస్యలు పరి ష్కారానికి ఎవరి ప్రమేయం లేకుండా నేరుగా సంబంధిత అధికారులతో కలిసి సమస్య పరిష్కారం చేసు కోవాలని దూరదృష్టితో ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అతి గొప్ప ఆలోచన జీహెచ్ఎంసీ వా ర్డు కార్యాలయాల ఏర్పాటని తెలిపారు. వార్డు కార్యాలయాలలో అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు ప్రజ లకు అందుబాటులో ఉంటారని, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నేరుగా కార్యాల యంలో సిబ్బందితో సమస్యలు పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రాంనగర్ కార్పొరేటర్ రవిచారి, యువనాయ కులు ముఠా జయసింహ, లక్ష్మీ గణపతి దేవాలయ చైర్మెన్ మచ్చకుర్తి ప్రభాకర్, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య, డివిజన్‌ల అధ్యక్షులు వై.శ్రీనివాస్, ఆర్ మోజెస్, బల్లశ్రీనివాస్‌రెడ్డి, రాకేష్ కుమార్, నర్సింగ్ ప్రసాద్, కొండాశ్రీధర్ రెడ్డి, ఆకులఅరుణ్, ఎయిర్టెల్ రాజు, నాయకులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం

నవతెలంగాణ-బాలానగర్

మూసాపేట సర్కిల్ ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ నేతాజీ కాలనీ కమ్యూనిటీ హాల్లో ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ జరిగిన అభివృద్ధి పనులపై నేతాజీ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వరాహ స్వామి, కార్యదర్శి వెంకట రామ నరసయ్య, జీహెచ్ఎంసీ ఏఈ పవన్, స్థానికులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ లో కాలనీల వారీగా సమీక్షా సమావేశాలను నిర్వహించి ఆయా ప్రాంతాల్లో ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్న పనులను గుర్తించి వాటి పరిష్కారానికే ఈ సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డివిజన్‌లో 90 శాతం పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఇతర అభివృద్ధి పనులను తప్పనిసరిగా యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తి చేస్తామన్నారు. ప్రతిపాదిత పనులతోపాటు వివిధ పనులపై అధికారులతో చర్చించి పెండింగ్‌లో ఉన్న పనులను వీలైనంత త్వరలో పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో నరసింహారావు, రాజ్ కుమార్, కంచి స్వామి, కంచి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



జగద్గిరిగుట్ట శ్రీవారి ఆలయ ప్రాంగణంలో గల శ్రీ శివ పంచాయతన మార్కండేయ స్వామి మందిరంలో (జంధ్యాల పూర్ణిమ) రక్షాబంధన్ వేడుకలు కమిటీ సభ్యులు బుధవారం ఘనంగా నిర్వహించారు. దేవాలయ సంఘం అధ్యక్షులు మునిపల్లి జనార్ధన్ దంప తులు, సంఘం నాయకులు తౌట నర్సింగ్ రావు దంపతులు, హెూమ పూజలు నిర్వహిం చారు. కుత్బుల్లాపూర్ నియోజ కవర్గం పద్మశాలి సంఘం అధ్యక్షులు బేతి గోపాల్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ ప్రధాన అర్చకులు నోముల రమేష్ ఋషి జంధ్యాల మార్పిడి కార్యక్రమం గాయత్రి మంత్రం ఉచ్చరిస్తూ కొనసాగించారు. పద్మశాలి సంఘం నేతలు యారమాద హరి నారాయణ, మాయకోటి ప్రభాకర్, సామల వెంకటేష్, ఊషకోయల నర్సింగ్ రావు, రంగా భాస్కర్, సదాశివుడు, కూచిన రవి, సమ్మయ్య, ఎల్లయ్య నరసయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నల్లా కనెక్షన్ల వెనుక

కార్పొరేటర్లు, నాయకుల హస్తం

- మేమున్నాం ఏం కాదంటూ ప్రోత్సాహం
- క్రిమినల్ కేసులు నమోదుతో మాకేం తెలియదంటూ నాయకుల బుకాయింపు
- పలువురు యజమానులపై క్రిమినల్ కేసులు
- అక్రమ నల్లా కనెక్షన్లపై జలమండలి విజిలెన్స్ అధికారుల ప్రత్యేక నిఘా
- ఈ ఏడాది దాదాపు 100మందిపై 20కిపైగా కేసుల నమోదు



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ వర్క్స్ ఆధ్వర్యంలో నగరంలో తాగు నీటి సరఫరా జరుగుతోంది. దాదాపు 12లక్షలకుపైగా నల్లా కనెక్షన్ల ద్వారా ప్రతిరోజు కృష్ణా, గోదావరి నదుల నుంచి ప్రతీ రోజు 2 మిలియన్ గ్యాలన్ల నీటిని తరలించి, శుద్ధి చేసిన నీటిని జలమండలి ఇంటింటికి అందజేస్తోంది. ప్రతి వెయ్యి లీటర్ల నీటిని తరలించి, శుద్ధి చేయడానికి దాదాపు రూ. 47 ఖర్చు చేస్తుంది. నెలకు 20వేల లీటర్ల వరకు ఉచిత తాగునీరు అందిస్తోంది. ఎంతో విలువైన నీటిని వినియోగించాల్సిన బాధ్యత నగరవాసులపై ఉంది. కానీ కొందరు నగర వాసులు అక్రమ నల్లా కనెక్షన్లను తీసుకున్నారు. మరికొందరు మీటర్ లేకుండానే నీటిని వినియోగిస్తున్నారు. ఇంకొందరైతే ఏకంగా నల్లాకే మోటార్ పెట్టి తోడేస్తున్నారు. మరికొందరైతే స్థానిక నాయకులు, కార్పొరేట్ల ధీమాతో అక్రమ నల్లా కనెక్షన్లు తీసుకుంటున్నారు. దాంతో జలమండలికి తీవ్ర నష్టం వాటిల్లుతోంది. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు జలమండలి విజిలెన్స్ ప్రత్యేక దృష్టి సారించింది. ఈ ఏడాది ఎనిమిది నెలల కాలంలో దాదాపు 100 మందిపై 20 క్రిమినల్ కేసులు నమోదు చేయించారు.

కొందరి కార్పొరేటర్ల హస్తం?

నగరంతోపాటు శివారు ప్రాంతాలల్లో కొందరు యధేచ్ఛగా అక్రమ నల్లా కనెక్షన్లను తీసుకుని నీటిని వినియోగిస్తున్నారని సమాచారం. కొందరు కార్పొరేటర్లు, స్థానిక నాయకులు అక్రమ నల్లాకనెక్షన్లను తీసుకునేలా ప్రోత్సాహిస్తున్నారని తెలిసింది. తమ పరిధిలో ఇండ్లు, భవనాలు కట్టుకున్న వారికి నల్లాకనెక్షన్ కావాలని కోరితే ఏం కాదులే నేనున్నానంటూ దొంగచాటున నల్లాకనెక్షన్లను ఇప్పిస్తున్నారని ఆరోపణలున్నాయి. అధికారులు వచ్చినప్పుడు మాట్లాడ్తాంలే అని కొందరు స్థానిక నాయకులు, కార్పొ రేటర్లు ఇంటి యజమానులకు భరోసా ఇవ్వడంతో, వారు సైతం అక్రమ నల్లా కనెక్షన్లకే మొగ్గుచూపుతున్నారని తెలిసింది. ఐదారు అంతస్తులు వేసుకుని సైతం అధికారుల అనుమతులతో నల్లాకనెక్షన్ తీసుకోకుండానే అక్రమంగా నీటిని వినియోగిస్తున్నారు. ఇలాంటి వారిపై విజిలెన్స్ అధికారులు ఆరా తీస్తున్నారు.

26 మందిపై క్రిమినల్ కేసు నమోదు

అక్రమ నల్లా కనెక్షన్ దారులపై జలమండలి విజిలెన్స్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. జలమండలి సరఫరా చేస్తున్న పైపులైను నుంచి అక్రమంగా నల్లా కనెక్షన్ పొందిన 26 మందిపై ఇటీవలే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో క్రిమినల్ కేసులు నమోదైన విషయం తెలిసిందే. శివారు ప్రాంతంలోని ఓ అపార్టుమెంట్‌లో అధికారుల అనుమతి లేకుండా రెండు 25 ఎంఎం, ఒక 20 ఎంఎం పరిమాణం గల పైపు లైను కనెక్షన్లు తీసుకుని నీటిని వాడుకుంటున్నారు. విజిలెన్స్ అధికారుల తనిఖీలో భాగంగా ఈ విషయం బయట పడింది. దీంతో 26 మందిపై సంబంధిత పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో క్రిమినల్ కేసులు నమోదు చేశారు. అధికారుల అనుమతులు లేకుండా అక్రమ నల్లా కనెక్షన్లు తీసుకుంటే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జలమండలి అధికారులు ఈ సందర్భంగా హెచ్చరించారు. అక్రమ నల్లా కనెక్షన్లు గుర్తించినా, డొమెస్టిక్ కనెక్షన్ తీసుకుని కమర్షియల్ అవసరాలకు వినియోగిస్తున్నా వారి వివరాలను విజిలెన్స్ బృందానికి 9989998100, 9989992268 నెంబర్ల ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలని జలమండలి అధికారులు కోరారు.

అమాయకులం మాకేం తెలియదు..

అక్రమ నల్లా కనెక్షన్ల దారులపై కేసులు నమోదు కావడంతో వారు ఆందోళనకు గురవుతున్నారు. అక్రమ నల్లా కనెక్షన్ విషయంలో సదురు యజమానులను అధికారులు ప్రశ్నించడంతో ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నట్టు తెలిసింది. పలానా వ్యక్తి అంతా తానే చూసుకుంటానని చెప్పడంతో నల్లా కనెక్షన్ తీసుకున్నామని సమాధానం ఇస్తున్నారు. తీరా తమపై కేసులు నమోదు కావడంతో ఆ వ్యక్తి నాకేం సంబంధం లేదు మీరే చూసుకోవాలంటూ తప్పించుకుంటున్నారని ఆరోపించారు. భరోసా ఇచ్చి ఇప్పుడేమో చేతులెత్తేస్తున్నాడని, తాము అమాయకులం మాకేం తెలియదంటూ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. అయితే కేసులు నమోదు కావడంతో ఈ విషయం కోర్టులోనే తేలనుంది.

ఒకటి, రెండు రోజుల్లో సమ్మె విరమించాలి



- లేకపోతే మెమో, షోకాజ్ నోటీసులు జారీ
- జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

సమ్మెలో పాల్గొనే ఏఎన్ఎంలు 24/48 గంటల్లోపు ఉపసంహరించుకోవాలని, లేదంటే నిబంధనల ప్రకారం మెమో, షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ హెచ్చరించారు. ఉద్యోగాన్ని టెర్మినేషన్ వంటి క్రమశిక్షణా చర్యలను నివారించడానికి తక్షణమే సమ్మెను ఉపసంహరించుకోవాలని సూచించారు. 14 రోజులుగా సమ్మెలో ఉన్న ఏఎన్ఎంలను డీఎంఅండ్‌హెచ్ఓ బుధవారం కలెక్టరేట్‌లో చర్చలకు పిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఉన్న ఏఎన్ఎంల కంటే అధిక వేతనంతోపాటు ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మరిన్ని ప్రయోజనాలు కల్పిస్తున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరీక్ష, నోటిఫికేషన్ రద్దు చేయాలనే డిమాండ్‌ను అంగీకరించడానికి, వారి సేవలను క్రమబద్ధీకరించడానికి సిద్ధంగా లేదన్నారు. తిరిగి విధులకు హాజరు కావాలని ఆదేశించారు. ఇదిలా ఉండగా తమ సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఏఎన్ఎంలు డీఎంఅండ్‌హెచ్‌కు వినపతిపత్రం అందజేశారు.

మోడల్ వైకుంఠధామంగా తీర్చిదిద్దుతాం

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్‌లో సుమారు రూ. 50 లక్షలతో చేపడుతున్న వైకుంఠ ధామం అభివృద్ధి పనుల కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కేపి వివేకానంద్, స్థానిక మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ఈ శ్మశాన వాటికను ఒక మోడల్ గ్రేవ్ యార్డు వైకుంఠధామంగా తీర్చిదిదుతామని, ఇక్కడకు వచ్చే వారు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్టు, అలాగే ప్రశాంతమైన వాతావరణం కల్పించే విధంగా పచ్చదనం పెంపు, కూర్చునేందుకు వీలుగా వసతి గదులు, తదితర సౌకర్యాలను కల్పిస్తా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో – ఆప్షన్ సభ్యులు, అధికా రులు, ఎన్ఎంసి బీఆర్ఎస్ అధ్యక్షులు, డివిజన్ల అధ్యక్షులు అనుబంధ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువజన నాయ కులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, కాలనీ అసోసియేషన్ సభ్యుల, స్థానికులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ : 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని సూరారం మార్కెట్ రోడ్ ఆనంద్ నగర్లో పునర్నిర్మాణం చేపడుతున్న పోచమ్మ ఆలయ నిర్మాణ పనులను



బుధవారం ఎమ్మెల్యే కె పి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధిలో ఎల్లప్పుడూ ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో ఓపెరటివే చైర్మెన్ మన్నే రాజు, మాజి కౌన్సిలర్ బోబ్బా రంగారావు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మఖ్సూద్ అలీ, పెద్ద వెంకట స్వామి, పందిరి యాదగిరి, రాజ్ కుమార్, చందు, ఆలయ కమిటీ ప్రెసిడెంట్ మల్లేష్, నారాయణ, మొగులయ్య, రమేష్, రాజు, రవికుమార్, భాస్కర్, సాయి కుమార్, వెంకటేష్, వారాల మహేష్ , వారాల శేషు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వివిధ పార్టీల నేతలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు అన్నారు. కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు , నాయకులు రాంబాబు నాయుడు ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ డివిజన్ కు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు సుమారు 50 మంది బుధవారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి జరిగిందని, ప్రజల కు మౌలిక సదుపాయాలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా అందుతు న్నాయన్నారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధి చూసి ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే మాధ వరం కష్ణారావు నాయకత్వంలో పనిచేయడానికి బీఆర్ఎస్ పార్టీలో చేరామని తెలిపారు.

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

'మచ్చ బొల్లారం'ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా



- ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మచ్చ బొల్లారం డివిజన్‌ను అభివృద్ధిలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హను మంతరావు తెలిపారు. బుధవారం ఆయన మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్‌తో కలిసి మంగాపురం కాలనీలో 60 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించబోయే అంతర్గత రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని కాలనీలలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి మచ్చ బొల్లారం డివిజన్‌ను ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు డి.మహేష్, సాంబయ్య కాలనీ పెద్దలు స్థానిక నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, బలవంత రెడ్డి, రాజసింహా రెడ్డి, నాగేశ్వరరావు, ఢిల్లీ పరమేష్, ఉదయ్, మధు, గణేష్ యాదవ్, ఇస్సాక్ ఖాన్ ,షేక్ గౌస్, అక్రమ్ పాష, అతిక్ పాష, సరితా, రమేష్, సులోచన తదితరులు పాల్గొన్నారు

టిఫిన్స్ అండ్ మీల్స్" సెంటర్ ప్రారంభం

యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి అవకాశాలు ఎంచుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. బుధవారం ఆయన స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ తో కలిసి అల్వాల్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఓ యువకుడు నూతనంగా ఏర్పాటు చేసుకున్న " నాగరాజ్ టిఫిన్స్ అండ్ మీల్స్" సెంటర్ ను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రుచికరమైన శుభ్రతతో కూడిన టిఫిన్స్‌లను అందజేయాలని అప్పుడే వినియోగదారుల ఆదరణ లభిస్తుందన్నారు. వినియోగదారుల మన్ననలతో మీ వ్యాపారం బాగా వద్ధి లోకి రావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాజ నరసింహారెడ్డి, నాగేశ్వరరావు, బలవంత రెడ్డి, నిర్వాహకులు నాగరాజు, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



సీసీ రోడ్డు పనుల పరిశీలన

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

రోడ్ల అభివద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, నాణ్యత ప్రమాణంలో రాజీ పడేది లేదని సూరారం 129 డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ అన్నారు. నిర్మాణ పనులలో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. సూరారం 129 డివిజన్‌లోని సోనియా గాంధీ నగర్‌లో రూ. 49.8 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను స్థానికులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. సీఎం కేసీఆర్ ఆదేశానుసారం ప్రతి కాలనీకి నాణ్యమైన రోడ్డు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతి కాలనీలో



అవసరమైన మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్పొరేటర్‌తో పాటు స్థానిక నాయకులు నగేష్ , రాణి , టాక్ లక్ష్మణ్ , మహేశ్వర్ రెడ్డి , నర్సింగ్ ,గణేష్ రెడ్డి , సాయి, స్థానికులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి : ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ వసంత పూరి కాలనీలో బుధవారం ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు కార్పొరేటర్



ప్రేమ్ కుమార్ అధికారులతో కలిసి పర్యటించారు. స్థానికులు రోడ్డు, డ్రయినేజీ పనులు కావాలని కోరారు. పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ తెలిపారు. అనంతరం రూ. 20 లక్షలతో కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ శ్రీకాంత్, వాటర్ వర్క్స్ మేనేజర్ వేణుగోపాల్ నాయుడు, వర్క్ ఇన్‌స్పెక్టర్ రజినీకాంత్, బాబు, సత్యనారాయణ, సంపత్, కిషోర్, కాలనీ వాసులు ముత్తు శ్రీనివాస్, వెంకట స్వామి, సూర్యనారాయణ, సంతోష్ కుమార్, సోమయ్య, శకుంతల, శోభరాణి, లక్ష్మి సునీత, పద్మా రోజా మేరీ తదితరులు పాల్గొన్నారు.

చంద్రశేఖర్ తొలి వర్ధంతి.. టీఎన్జీవోస్ నేతల నివాళి



నవతెలంగాణ-సిటీబ్యూరో

రిజిస్ట్రేషన్ కార్యాలయ అధికారి ఏ.ఎం.చంద్రశేఖర్ తొలి వర్ధంతి సందర్భంగా బుధవారం టీఎన్జీవోస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డా.ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) తెలంగాణ రాష్ట్ర రిజిస్ట్రేషన్ కార్యాలయ మాజీ అధ్యక్షులు సుబ్బారావు, రిటైర్డ్ అధికారి డానియల్, జిల్లా కార్యదర్శి ఎస్.విక్రమ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు ఉమర్ ఖాన్, కుర్రాడి శ్రీనివాస్, సభ్యులు నరేష్ కుమార్, ఖాలీద్ అహ్మద్, వైదీక్ శాస్త్ర, శ్రీధర్ నాయుడు, శివకుమార్, శేఖర్, ఈఎస్ఐ రాజ్ కుమార్, నాలుగో తరగతి యూనియన్ సహ అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ ముజీబ్, మిత్రులు ఉస్మాన్ అలి ఉస్మాని, రామకృష్ణారెడ్డి, డాక్టర్ ఇసాక్, ఏపీఆర్వో మహమ్మద్ వహీద్, ముస్తఫా షరీఫ్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళలర్పించారు. ఈ సందర్భంగా ఏ.ఎం. చంద్రశేఖర్ చేసిన సేవలను స్మరించుకున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించండి : ఎస్‌ఎఫ్‌ఐ



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కార్తీక్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. షాపూర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం పాఠశాల ముందు విద్యార్థులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షాపూర్ నగర్ ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు, తాగునీరు, పాఠశాల పరిసర ప్రాంతం చెత్తతో నిండిపోయాయని, పాఠశాల, తరగతి గదులు శుభ్రత లేకపోవడం, వల్ల విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం మన ఫౌండేషన్ ద్వారా సరఫరా చేయడం వల్ల ఏమాత్రం కూడా నాణ్యత లేక విద్యార్థులు తినలేక పోతున్నారన్నారు. గతంలో మధ్యాహ్న భోజనం పాఠశాల ఆవరణలోనే వండి పెట్టినప్పుడు విద్యార్థులందరూ కూడా పాఠశాలలోనే తినేవారు.. ఇప్పుడు చాలామంది పిల్లలు ఇంటి దగ్గర నుండి భోజనం తీసుకుని వచ్చి పాఠశాలలో తినవలసి వస్తున్నదన్నారు. మన ట్రస్టు ద్వారా వచ్చే భోజనం చాలావరకు బయటపడేయడం జరుగుతుందని.. మధ్యాహ్న భోజనం సమయంలో కనీసం మంచినీళ్లు లేక పాఠశాల చుట్టుపక్కల ఉన్న ఇండ్లలోకి విద్యార్థులు వెళ్లి మంచినీళ్లు అడుక్కునే దుస్థితి వచ్చిందని చెప్పారు. మరుగుదొడ్లు వాడుదామంటే నీటి సౌకర్యం లేక దరిదాపుల్లో కూడా వెళ్లే పరిస్థితి లేదని.. తప్పనిసరి వెళ్ళవలసి వస్తే అనారోగ్యానికి గురికావాల్సి వస్తుందని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు లేకపోవడం వల్ల , అలాగే ఉన్న తరగతి గదులలో కరెంటు లైటు ఫ్యాన్స్ సౌకర్యం లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు మాత్రం గత 20 సంవత్సరాల నుండి షాపూర్ నగర్ పాఠశాలను దత్తత తీసుకొని కార్పొరేట్ పాఠశాలలను తలదన్నే విధంగా తయారు చేస్తాం అని ఇచ్చిన వాగ్దానాలు ఇప్పటిదాకా అమలు కాలేదన్నారు. ఇంకా కొంతమంది ప్రజాప్రతినిధులు ఒక అడుగు ముందుకేసి పాఠశాలను దత్తత తీసుకొని విద్యార్థుల బాగోగులు అంతా తామే చూస్తామని చెప్పి వెళ్లారని.. సంవత్సరాలు గడుస్తున్న తిరిగి కూడా ఇటు చూడకపోవడం శోచనీయం అన్నారు. ఇక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం బాగుండట్లేదని, మన ట్రస్ట్ నుంచి నాణ్యతగా రావట్లేదని.. కావున మన ట్రస్టు మధ్యాహ్న భోజనం మాకు వద్దు అని విద్యార్థులు నినాదాలు చేశారు. స్వయంగా కార్మికులను పెట్టి మధ్యాహ్న భోజనం తయారు చేయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో డీఈవో, ఎంఈఓ ఆఫీసులను ముట్టడిస్తామని హెచ్చరించారు. విద్యాశాఖ డైరెక్టర్ పాఠశాలల్లో విద్యార్థి సంఘాలు వెళ్లొద్దు అని చెప్పడం కాదు,విద్యార్థులు ఎదుర్కొం టున్న సమస్యల మీద మాట్లాడండి అని కోరారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించే విధంగా అధికారులు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఏసీ గదుల్లో కూర్చొనే అధికారులకు విద్యార్థుల సమస్యలు ఏం తెలుస్తుందని ప్రశ్నించారు. పాఠశాలలు ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు ఒక్కసారి కూడా ప్రభుత్వ అధికారులు పాఠశాలలను పర్యవేక్షణ చేయకపోవడం సిగ్గుచేటు అని, ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సమస్యలన్నిటిని పరిష్కరించాలని లేనిపక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు లక్ష్మణ్, డివైఎఫ్ఐ మాజీ నాయకులు ఆంజనేయులు, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు శివ, పసుల సాయికుమార్ ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, వెంకట్ రాములు, భాస్కర్, నాని, చందు,నితీష్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాఖీ పండుగ సందర్భంగా మహిళలకు ఆర్టీసీ బంపర్ ఆఫర్



కే. కవిత

నవతెలంగాణ-బోడుప్పల్

రాఖీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ ఆర్టీసీ మహిళలకు బంపర్ ఆఫర్ ప్రకటించినట్లు ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే. కవిత తెలిపారు. ఆమె ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో బుధవారం మాట్లాడుతూ.. రాఖీ పండుగ రోజు ఆర్టీసీ బస్సులలో ప్రయాణించిన మహిళలు తమ టికెట్ వెనుకాల తన పేరు, ఫోన్ నెంబరు రాసి బస్టాండ్‌లలో ఏర్పాటు చేసిన బాక్సుల లో వేయాలని తెలిపారు. అనంతరం తీసే లక్కీ డ్రాలో గెలిచిన మహిళలకు విలువైన బహుమతులను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి మహిళా వినియోగించుకొని లబ్ధిపొందాలని డిపో మేనేజర్ సూచించారు.

చిల్కానగర్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత జోనల్ కమిషనర్ పంకజను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్‌లోని మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్, బీరప్ప గడ్డలోని శివరేజ్ పైప్ లైన్ వేసిన ప్రాంతంలో సీసీ రోడ్లు, సీనియర్ సిటిజన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. వెంటనే పనులకు నిధులు కేటాయిస్తామని జోనల్ కమిషనర్ హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, శ్యామ్ ఉన్నారు.

స్వయం ఉపాధితో యువత ఎదుగుదల



నవతెలంగాణ-బోడుప్పల్

స్వయం ఉపాధితో యువత ఎదుగుదల సాధ్యమైతుందని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి అన్నారు. బుధవారం కార్పొరేషన్ పరిధిలోని సరస్వతీ నగర్‌లో శ్రీ మల్లికార్జున రాయల్ ఎన్ ఫీల్డ్ సర్వీసు సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యువతకు విద్యను అభ్యసించడం ఒక్కటే మార్గం కాదని, తనలో స్వయం ఉపాధికి కావాల్సిన నైపుణ్యం కూడా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పులకండ్ల హేమలత జంగారెడ్డి, పీర్జాదిగూడ కార్పొరేటర్ కౌడె పోచయ్య, నాయకులు పులకండ్ల జంగారెడ్డి, తాల్క శత్రజ్ఞ, పులకండ్ల కీర్తన్ రెడ్డి, శ్రీహరి గౌడ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

'సమస్యలు పరిష్కరించే వరకూ ఉద్యమిస్తాం'



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను పరిష్కరించే వరకు ఉద్యమిస్తామని బీజేపీ నాయకులు గద్దం సాయి కిరణ్ అన్నారు. బుధవారం కాప్రా సర్కిల్ పరిధిలోని సాయి ప్రియ కాలనీ, అశోక్ నగర్, ఎల్లారెడ్డి గూడ, దాబా గార్డెన్, కట్ట మైసమ్మ రోడ్డుతోపాటు పలు కాలనీల్లో పర్యటించారు. ఆయ కాలనీవాసులు సమస్యలను సాయికిరణ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 6 నెలలకు పైగా రోడ్డుపై వీధి దీపాలు లేక, ఉన్న కొన్ని దీపాలు వెలుగకా కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. ప్రభుత్వం వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంతకుముందు సమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ కమిషనర్ ముకుందరెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రాగి వెంకట్ రెడ్డి, పారుపల్లి హనుమంతరావు, మంజునాథ, విజయ్ కిరణ్, సిద్ధార్థ నిధీష్ మల్లికార్జున, తరుణ్ సింగ్, ఉదయ్, పీసరి శంకర్, ఆవుల సుధాకర్, సుదర్శన్ రెడ్డి, గద్దం వెంకట్ సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అభివృద్ధికే పట్టం కడతారు



● జవహర్ నగర్ మేయర్ మేకల కావ్య

నవతెలంగాణ-జవహర్‌నగర్

బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే జవహర్ నగర్‌లో అద్భుతమైన ప్రగతి పనులు సాగుతున్నాయని, ప్రజలు అభివృద్ధి పనులకే ప్రజలు పట్టం కడతారని మేయర్ మేకల కావ్య అన్నారు. బుధవారం కార్పొరేషన్‌లోని 7వ డివిజన్ పాపయ్య కాలనీలో కార్పొరేటర్ మెట్టు ఆశాకుమారి సొంత నిధులతో డ్రయినేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. కార్పొరేషన్‌లో గతంలో ఎప్పుడూ లేని విధంగా రూ.125 కోట్లతో మౌలిక వసతులు కల్పిస్తూ ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. మంత్రి మల్లారెడ్డి జవహర్ నగర్‌ను తన గుండెకాయ అన్నారని..అందులో భాగంగానే అభివృద్ధి చేసి నిరుపించారని తెలిపారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. బీఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రగతి పనుల్లో ప్రజల భాగస్వామ్యం అభినందనీయమన్నారు. సీసీ రోడ్డు వేయాలని పాపయ్య కాలనీవాసులు కోరడంతో త్వరలోనే వేస్తామని మేయర్ హామీచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జిట్టా శ్రీవాణి శ్రీనివాస్ రెడ్డి, 7వ డివిజన్ అధ్యక్షుడు మెట్టు వెంకన్న, కాలనీవాసులు సంజయ్ శర్మ, ప్రసాద్ శర్మ, బబ్లూ, మహేందర్ కుమార్, కాలనీవాసులు పాల్గొన్నారు.

'విద్యార్థులు క్రీడాఖ్యాతిని చాటి చెప్పాలి'



నవతెలంగాణ-ఉప్పల్

సర్ మౌంట్ విద్యార్థులు తమ క్రీడాఖ్యాతిని జాతీయ స్థాయితో పాటు ప్రపంచ స్థాయికి చాటి చెప్పాలని సర్ మౌంట్ పాఠశాల చైర్మెన్ విజయేందర్ రెడ్డి అన్నారు. జార్ఖండ్‌లో జరిగిన వాకో ఇండియన్ కరాటే ఛాంపియన్ షిప్ లో సర్ మౌంట్ విద్యార్థి అవినాష్ గోల్డ్ మెడల్ సాధించడంతో అతడిని పాఠశాల యాజమాన్యం బుధవారం సన్మానించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోరారు. తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రామాంజనేయులు, సెక్రటరీ మహిపాల్, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్, అవినాష్‌కు అభినందనలు తెలిపారు.

ఆలయాల అభివృద్ధికి కృషి : భద్రారెడ్డి



నవతెలంగాణ-ఘట్కేసర్

నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మెన్ డాక్టర్ చామకూర భద్రారెడ్డి అన్నారు. ఘట్కేసర్ మున్సిపల్ 16వ వార్డులో ఎల్లమ్మ ఆలయ పున: నిర్మాణానికి రూ.4 లక్షలు అందజేస్తామని హామీ ఇచ్చారు. మొదటి విడతగా లక్ష రూపాయలు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పావనీజంగయ్య యాదవ్ , వైస్ చైర్మెన్ మాధవరెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ గౌడ్ ,కౌన్సిలర్లు ఆంజనేయులుగౌడ్, మల్లేష్, జహంగీర్, నరేష్ యాదవ్, నర్సింగ్ రావు , రవీందర్, మాజీ సహకార చైర్మెన్ శ్రీనివాస్ గౌడ్ తదితరులున్నారు.

ఫిర్యాదులను..

సిటిజెన్ చార్ట్ ప్రకారం పరిష్కరించాలి

● మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
● గోషామహల్, రెడ్‌హిల్స్, మెహదీపట్నం వార్డు కార్యాలయాల ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

వార్డు కార్యాలయంలో సమస్యలపై వచ్చిన ఫిర్యాదులు సిటిజెన్ చార్ట్ ప్రకారం పరిష్కరించాలని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. చింతల్ బస్తీలో ఏర్పాటు చేసిన రెడ్ హిల్స్ వార్డు కార్యాలయంతో పాటు, మెహదీపట్నం గోషామహల్ వార్డు కార్యాలయాలను బుధవారం మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ జీహెచ్ఎంసీ పరిధిలోని 150 వార్డులకు గాను కొన్ని అనివార్య కారణాల వలన 14వార్డులో వార్డు కార్యాలయాలను ప్రారంభించలేక పోయామని అలాంటి ప్రాంతాలల్లో వార్డు కార్యాలయాలను ప్రారంభించడం జరిగిందన్నారు. దీంతో 150 వార్డు కార్యాలయాలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను విన్నవించెందుకు హెడ్ ఆఫీస్, జోనల్, డీ.సీ కార్యాలయాలు వెళ్లేవారని, ఇప్పుడు ప్రజల ముంగిట్లో పరిపాలనకు వార్డు కార్యాలయాలు ఏర్పాటు అయ్యాయన్నారు. వార్డు కార్యాలయలకు వచ్చే ఫిర్యాదు దారులను కోపగించుకోకుండా మర్యాదగా వ్యవహరించాలని, అంతేకాకుండా ఇతర శాఖలకు, వార్డుకు సంబంధించిన సమస్యల పై విన్నపాలను స్వీకరించి పరిష్కారానికి సంబంధించిన శాఖకుగానీ, వార్డుకు సిపార్స్ చేయాలని అధికారులను ఆదేశించారు. పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా నగరంలో ఏర్పాటు చేసిన వార్డు కార్యాలయంలో ప్రజల సమస్యల పై మంచి స్పందన వస్తోందని మేయర్ అన్నారు. వార్డు కార్యాలయంలో శానిటేషన్, ఎంటమాలజీ, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, యూసీడీ, యూబీడీ, జలమండలి, ఎలక్ట్రిసిటీలతో పాటు వార్డు పరిపాలన అధికారి బాధ్యుడుగా ఉంటారని మేయర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ వెంకటేష్ దెత్రె, గోషామహల్ కార్పొరేటర్ లాల్ సింగ్, డీ.సీ.లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికి తీయడానికే క్రీడా పోటీలు

● సన్ ఫ్లవర్ వేదిక్ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సరితాకుమార్



నవతెలంగాణ-శామీర్‌పేట

విద్యార్థులలో క్రీడా నైపుణ్యాన్ని ప్రతిభను పెంపొందించడానికి క్రీడా పోటీలు దోహదపడుతాయని సన్ ఫ్లవర్ వేదిక్ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సరితాకుమార్ అన్నారు. తూంకుంట మున్సిపాలిటీ దేవరయాంజల్ పరిధిలోని సన్‌ఫ్లవర్ వేదిక్ పాఠశాలలో ఈ నెల 28, 29 తేదీలలో క్రీడా పోటీలు నిర్వహించారు. బుధవారం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. "ఖేల్ దివస్" కార్యక్రమానికి ఆతిథ్యం ఇవ్వడానికి "సన్ ఫ్లవర్ వేదిక్ పాఠశాల" సిద్ధమైందని తెలిపారు. ఈ పోటీలలో 20 పాఠశాలల నుంచి 1203 మంది ఔత్సాహిక విద్యార్థులు పాల్గొన్నారని పేర్కొన్నారు. ఈ క్రీడా పోటీలతో శారీరక దృఢత్వం పెరిగి ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ పోటీలలో అనేక రకాల క్రీడలను ప్రదర్శించారు. బాస్కెట్ బాల్, ఫుట్ బాల్ ఔత్సాహికులు తమ జట్టు కృషితో పాటు చురుకుదనాన్ని ప్రదర్శించారు. రన్నింగ్ రేస్, రిలేలు, విద్యార్థుల పరుగు పందెల పరాక్రమాన్ని ముందుకు తెచ్చాయి. లాంగ్ జంప్, హై జంప్, షాట్‌పుట్ ఈ వెంట్లలో పాల్గొన్న విద్యార్థులు అద్భుతమైన సామర్థ్యాలతో ప్రేక్షకులను ఆశ్చర్యపరిచారు. టెన్నిస్ నైపుణ్యం ఈ పోటీలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. టెన్నిస్ మ్యాచ్ ఆటగాళ్ల శారీరక దృఢత్వాన్ని మాత్రమే కాకుండా ప్రత్యర్థుల ఎత్తుగడలను వ్యూహరచన చేస్తూ వారి మానసిక దృఢత్వాన్ని కూడా ప్రదర్శించడం ప్రత్యేక ఆకర్షణగా నిలించిది. కేవలం వ్యక్తిగత ప్రదర్శన మాత్రమే కాకుండా జట్టు కృషిని, స్నేహాన్ని ఐక్యత భావాన్ని పెంపొందించాయన్నారు. విద్యార్థి సమగ్ర వికాసంలో క్రీడల ప్రాముఖ్యతను వివరించారు. క్రీడలు క్రమశిక్షణ, పట్టుదలతో పాటు జట్టు సమిష్టి కృషి విలువలను పెంపొందిస్తాయ న్నారు. విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించడానికి, జీవిత నైపుణ్యాలను నేర్చుకోవడానికి వేదికగా నిలుస్తాయని" అన్నారు..



ఘనంగా పిట్టల నరేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు

-హాజరైన ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ మలిదశ ఉద్యమకారులు పిట్టల నరేష్ ముదిరాజ్ పుట్టినరోజు సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు భేతి సుభాష్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పిట్టల నరేష్ శాలువాతో సత్కరించారు. కేక్‌కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బండారి లక్ష్మారెడ్డి హాజరై శుభాకాక్షలు తెలిపారు. కార్యక్రమంలో జగదీష్, మోహన్, రమేష్, చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు నర్సింగరావు, మధుసూదన్, రవీందర్‌రెడ్డి, రవీందర్ ముదిరాజ్, బాల్‌రెడ్డి శ్రీనివాస్ తదితరులున్నారు.

'రోడ్ల అభివృద్ధికి తగిన కృషి చేస్తా'



నవతెలంగాణ-ఘట్కేసర్

కాలనీలో సీసీ రోడ్ల అభివృద్ధికి తగిన కృషి చేస్తానని ఘట్కేసర్ మున్సిపల్ వైస్ చైర్మెన్ పలుగుల మాధవరెడ్డి అన్నారు. మున్సిపాలిటీలోని 9వ వార్డు ఈడబ్ల్యూఎస్ కాలనీలో మంత్రి మల్లారెడ్డి రూ.10 లక్షల వ్యయంతో వేస్తున్న సీసీ రోడ్డు పనులు బుధవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి గ్రామాలను, మున్సిపాలిటీలను చక్కగా అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోపాల్‌రెడ్డి, ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు బండారి రామదాసు, గవర్నమెంట్ అభివృద్ధి సెల్ డైరెక్టర్ అబ్బాగోని మీనా గౌడ్, ఈడబ్ల్యూఎస్ కాలనీ మైనారిటీ అధ్యక్షులు నజీర్, బాబు, వేణు, కాలనీవాసులు పాల్గొన్నారు.

బీఎల్ఆర్‌ను కలిసిన పలు కాలనీల ప్రజలు

నవతెలంగాణ-కాప్రా

సైనిక్‌పూరిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని కేసీఆర్, మల్లికార్జున నగర్ కాలనీల ప్రజలు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా, సామజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాని తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంద్రయ్య, అధ్యక్షుడు రాంబాబు, ఉపాధ్యక్షుడు రాంబాబు, ప్రధాన కార్యదర్శి లింగస్వామి, పరశురాం, రాజు, వెంకటేశ్వర్లు బోపయ్య శ్రీనివాస్ ఉన్నారు.

చెవి మెషిన్లను పంపిణీ చేసిన కౌన్సిలర్



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు కౌన్సిలర్ అర్చనా సందీప్ గౌడ్ ఆధ్వర్యంలో డాక్టర్ దీన్ దయాల్ ఈఎన్టీ కేర్ సెంటర్ వారి సహకారంతో వార్డులో చెవి వినికిడి సమస్యలు ఉన్న వారికి రూ.50 వేలు విలువ చేసే సిగ్నియా చెవి మెషిన్లు ఉచితంగా అందజేశారు. కోరిన వెంటనే చెవి మిషన్లు పంపిణీకి ముందుకు వచ్చిన ఈఎన్టీ కేర్ సెంటర్ వారికి కౌన్సిలర్ అర్చన ధన్యవాదాలు తెలిపారు. వార్డు పరిధిలో చెవి మెషీన్లు కొనలేని పేదలకు మరిన్ని మెషిన్లు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

వెంటేనే స్పందించి రూ.10 వేలు విలువ చేసే సిగ్నియ చెవి మెషిన్‌లను 5మందికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలు ఉచిత హెల్త్ క్యాంపులు పెట్టి కృషి చేసిన కౌన్సిలర్ అర్చనా సందీప్ గౌడ్‌కు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మహేష్ యాదవ్, బాబు గౌడ్, ఆర్పీలు బాలమణి, జయమ్మ, అనిత పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



నవతెలంగాణ-మేడ్చల్

సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిదని మేడ్చల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు చీర్ల దయానంద యాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గౌడవెల్లికి చెందిన ఎస్.జంగయ్యకు రూ.1లక్షా 25వేలు, పి.దుర్గయ్యకు రూ.1లక్షా 25వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి మల్లారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ.. గౌడవెల్లికి చెందిన ఇద్దరు వికలాంగుల కాలు బాగుకోసం జర్మనీ టెక్నాలజీతో పద్ధతితో బాగు చేయడానికి ఎమ్మెల్యే నిధుల నుండి రూ.2లక్షల 50వేల చెక్కును ఇద్దరికీ ఇచ్చామని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల్ అధ్యక్షులు దయానంద్ యాదవ్, మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు గోమారం శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ జగన్ రెడ్డి, వార్డు సభ్యులు సుదర్శన్ రెడ్డి, సంతోష్ భాను, రాజగోపాల్ రెడ్డి, శివ కుమార్, యుగవతి, సాయి కుమార్, విగ్నేష్ యాదవ్, శ్రీనివాస్ ఉన్నారు.

కుల వివక్షతను వీడాలి : తహశీల్దార్



నవతెలంగాణ-మేడ్చల్

కులవివక్షతను వీడాలని తహశీల్దార్ శైలజ అన్నారు. బుధవారం మేడ్చల్ మండల పరిధిలోని డబిల్‌పూర్‌లో సర్పంచ్ గీతాభాగ్య రెడ్డి అధ్యక్షతన పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువు మాట్లాడుతూ పౌర హక్కుల దినోత్సవాన్నిసద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ కుల వివక్షతను వీడి ముం దుకుసాగాలన్నారు. దళితులు మంచి గా చదివి ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధన్‌రాజ్ నాయక్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు గౌస్, ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి, జెడ్పీటీసీ శైలజ విజయనందారెడ్డి, తహశీల్దార్ శైలజ, ఎంపీడీఓ పద్మావతి, కోఆప్షన్‌లు తులసి, గంగారామ్, భాగ్యరెడ్డి, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీకర్ రెడ్డి, దళిత కమిటీ కన్వీనర్ వెంకటేష్ తదితరులున్నారు.

మంత్రి హామీని అమలు చేయాలి

● తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి బి.శోభారాణి



నవతెలంగాణ-సిటీబ్యూరో

మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి బి.శోభారాణి డిమాండ్ చేశారు. బుధవారం వినాయకనగర్‌లో మల్కాజిగిరి మండల అంగన్‌వాడీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బి.శోభారాణి మాట్లాడుతూ.. సీఎం 2022లో అసెంబ్లీలో అంగన్‌వాడీ టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.2 లక్ష రూపాయలు, హెల్పర్లకు రూ.లక్ష ఇస్తామని చెప్పినట్టు గుర్తు చేశారు. ఈ నెల 18వ తేదీన మహిళా శిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఐసీడీసెల్‌లోని యూనిన్లను అన్నింటినీ పిలిపించి వారి సమస్యలను పరిష్కరిస్తామని, పీఆర్సీ ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.2లక్షలు టీచర్లకు, హెల్పర్లకు రూ.లక్ష ఇస్తామని, వేధింపులను అరికడతామని, పని భారం తగ్గిస్తామని ఈ చర్చల సందర్భంగా చెప్పినట్టు గుర్తు చేశారు. ఆ తర్వాత టీచర్లకు రూ.లక్ష, హెల్పర్స్‌కు రూ.50 వేలు ఇస్తామని చెప్పడం దుర్మార్గం అన్నారు. మంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, లేదంటే సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. సమ్మె నోటీస్‌ను రాష్ట్ర కమిషనర్, జిల్లా కలెక్టర్‌కు ఇచ్చినట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని కోరారు. సమావేశంలో మండల నాయకులు ఆశారాణి, రాణి, సునీత, రమాదేవి, మీనాక్షి, అనురాధ, టీచర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమమే లక్ష్యం : ఎమ్మెల్యే బేతి



నవతెలంగాణ-ఉప్పల్

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అన్నారు.

బుధవారం ఉప్పల్ సర్కిల్ పరిధిలోని రామంతాపూర్‌లో రూ.38.3 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు కార్పొరేటర్ బండారు శ్రీవాణితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాజకీయాలకు తావు లేకుండా అన్ని డివిజన్లను అభివృద్ధి పథంలో నడిపిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్, డీఈ నాగమణి, ఏఈ శ్వేత, జలమండలి మేనేజర్ రవీందర్ స్థానిక కాలనీలవాసులు, బీఆర్ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర రెడ్డి, బద్దం భాస్కర్‌రెడ్డి గరిక సుధాకర్, జేసీబీ రాజు, వేముల చిన్న, డాన్ శీను, కొంగల శ్రీధర్, దాచేపల్లి శ్రీధర్, విజయలక్ష్మి, స్థానిక కాలనీల వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపనలకే పరిమితం అవుతున్న అభివృద్ధి

ఉప్పల్ సర్కిల్ పరిధిలోని జీహెచ్ఎంసీ అధికారుల అలసత్వంతో అభివృద్ధి పనులు టెంకాయలు కొట్టడం, శంకుస్థాపనలకు పరిమితం అవుతున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రామంతపూర్‌లోని డ్రయినేజీ వ్యవస్థకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు అధికారులను ప్రశ్నించారు. సమస్యలపై అధికారులకు ఫోన్లు చేసినా స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

సీఎం సహాయనిధి చెక్కులు అందజేత



నవతెలంగాణ-కాప్రా

అనారోగ్యంతో ఆస్పత్రుల్లో చికిత్స పొందిన పలువురికి సీఎం సహాయనిధి నుంచి మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అందజేశారు. బుధవారం సైనిక్‌పూరిలోని బీఎల్ఆర్ కార్యాలయంలో చర్లపల్లి డివిజన్ నాగార్జున నగర్‌కు చెందిన నగేష్‌కు చెక్కును అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. కార్యక్రమంలో మహేష్, సత్తిరెడ్డి, రమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

'అన్ని వర్గాలకూ అందుబాటులో ఉంటా'



నవతెలంగాణ-కాప్రా

వచ్చే ఎన్నికల్లో తనను గెలిపిస్తే అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటానని బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ పరిధిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ సభ్యులు తన కార్యాలయంలో కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..లక్ష్మీనరసింహ స్వామి కాలనీవాసులకు నాణ్యమై వైద్యం అందించేందుకు ఉచిత వైద్య ఆరోగ్య కార్డు రూ.5 లక్షలు ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో లక్ష్మీ నరసింహస్వామి కాలనీ అధ్యక్షులు పరమేష్‌చారి, ప్రధాన కార్యదర్శి సుధాకర్, నరసింహ, శ్రీనివాస్, కనకయ్య, శ్రీనివాస్, బీఆర్ఎస్ నేత మహేష్ ఉన్నారు.



మీర్‌పేట్ హెచ్ బీకాలనీ డివిజన్ పరిధిలోని కృష్ణానగర్ కాలనీలో రోడ్ నెంబర్ 3లో మంచినీటి పైప్ లైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి. వారి వెంట వాటర్ వర్క్స్ ఏఈ వేణుగోపాల్ ఉన్నారు.

నవతెలంగాణ-కాప్రా

మొక్కలు నాటి సంరక్షించాలి : కార్పొరేటర్ సుజాతా నాయక్



నవతెలంగాణ - హస్తినాపురం

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, సంరక్షించుకోవాలని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాతా నాయక్ అన్నారు. డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ రోడ్ దేవకమ్మ తోట వద్ద హరితహారంలో భాగంగా బుధవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణతోపాటు భవిష్యత్ తరాలకు సంపూర్ణ ఆరోగ్యం, రక్షణ ఉంటుందని..వృక్ష సంపద విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి నాయకులు రాజు గౌడ్, గొడ్డలి కృష్ణ, దయ్యాల వెంకటేష్, మమతా మల్లేష్ గౌడ్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఫండాల రాజశేఖర్ గౌడ్, మర్యాద రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఆర్ఎస్‌జేసీ వైస్ చైర్మెన్‌గా యాదవ రెడ్డి



నవతెలంగాణ - చైతన్యపురి

నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్(ఎన్ హెచ్ ఆర్ఎస్‌జేసీ) తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా వంగూరి యాదవ రెడ్డి నియామకం అయ్యారు. నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ బుధవారం యాదవ రెడ్డిని కలిసి, శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా యాదవ రెడ్డి మాట్లాడుతూ యూత్, చిల్డ్రన్స్, స్టూడెంట్స్, వర్కర్స్, ఉద్యోగులు, మహిళలు, పబ్లిక్‌కు హక్కులపై అవగాహన కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. 20 సంవత్సరాలుగా హ్యూమన్ రైట్స్ కమిషన్ లలో పని చేసినట్లు తెలిపారు. గతంలో జస్టిస్ సుభాషన్ రెడ్డి ఆధ్వర్యంలో పనిచేసి ఎంతోమందికి అండగా ఉన్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో గొడుగు శ్రీనివాస్, జగిని రమేష్, కొండ్ర శ్రీనివాస్, దుబ్బాక శేఖర్, పెంబర్తి శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, కంచర్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చట్ట సభల్లో మాకు అవకాశం కల్పించాలి

- తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సిల్మర్తి శేఖం



నవతెలంగాణ -నాగోల్

చట్ట సభల్లోకి వెళ్లేందుకు ఎరుకల, గిరిజనులకు అవకాశం కల్పించాలని, అప్పుడే ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదుగుతామని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సిల్మర్తి శేఖర్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచిపోతున్నా నేటికీ ఏ రాజకీయ పార్టీ కూడా ఎరుకల, గిరిజన సమాజాన్ని గుర్తించి. అవకాశాలు కల్పించలేకపోయారన్నారు. దీంతో ఆర్థికంగా, సామాజికంగా, చదువుల్లో కూడా వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఏడు లక్షల మంది ఎరుకల, గిరిజనులు ఉన్నప్పటికీ అన్ని రాజకీయ పార్టీలు ఇతర తెగల వారైనా లంబాడీ వారికి అవకాశాలు కల్పిస్తూ.. ఎరుకల, గిరిజనులకు అవకాశాలు కల్పించకపోవడం విచారకరమన్నారు. నేటికీ కులవృత్తిని నమ్ముకుని ఎంతోమంది జీవనం గడుపుతున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయం అంతంత మాత్రమే కొనసాగుతుండడంతో ఎరుకల, గిరిజనులు తయారు చేసిన వస్తువులకు ఆదరణ లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో పట్టణ ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని చెప్పారు. కుల వృత్తినే నమ్ముకున్న తగిన ప్రోత్సాహం, ఆదరణ కరువై కుటుంబ పోషణ భారమైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నేటికీ ఎంతో మందికి పక్కా ఇళు లేక పూరి గుడిసెల్లోనే నివసిస్తున్నారని తెలిపారు. నిరుపేదలైన ఎరుకల, గిరిజనులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలని కోరారు. ఇప్పటికైనా మా ఎరుకల, గిరిజన జాతిని గుర్తించి.. రాజకీయంగా సీట్లను కేటాయించి, చట్ట సభల్లోకి పంపించాలని కోరారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సాల్మన్ జోసెఫ్



నవతెలంగాణ- చైతన్యపురి

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే.. ప్రమాదాలను అరికట్టవచ్చని ఎల్బీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సాల్మన్ జోసెఫ్ అన్నారు. ఎల్బీనగర్ శివగంగా కాలనీలోని నారాయణ పాఠశాలలో బుధవారం ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్, కారులో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. సిగ్నల్స్ వద్ద రెడ్ లైట్ పడినప్పుడు తప్పనిసరిగా ఆగాలని సూచించారు. వేగంగా వాహనాన్ని నడపవద్దని కోరారు. హెల్మెంట్, సీట్ బెల్ట్ ధరించేలా మీ తల్లీదండ్రులకు తెలియపరచాలని విద్యార్థులకు సూచించారు. తర్వాత లా అండ్ ఆర్డర్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవి ప్రసాద్, ప్రిన్సిపల్ హరి ప్రసాద్, ఏవో రాధ, ఏడీ నరేష్, సిహెచ్. రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాపారం పేరుతో మోసం



- 10 కార్లు స్వాధీనం..ఇద్దరు వ్యక్తులు అరెస్ట్
- పరారీలో మరో ఇద్దరు
- రూ. కోటీ 20 లక్షల విలువ గల సొత్తు స్వాధీనం





నవతెలంగాణ - వనస్థలిపురం

విలాసవంతమైన జీవితం అనుభవించాలనే దురుద్దేశంతో ఓ నలుగురు వ్యక్తులు ఐపీఎల్ బెట్టిం గులు, ఇతరత్రా బిజినెస్‌లో పెట్టుబడులు పెట్టి నష్టపోయారు. దీంతో వారు కొత్త పద్దతిలో వ్యాపారం పేరుతో మోసాలకు తెరలేపారు. ఈ నలుగురిలో ఇద్దరి వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.కోటీ 20లక్షల విలువ గల 10 కార్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... చింతలగుంట బట్టు జానయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. శంకులోల్లు నాగరాజు.. దుర్గా నగర్ కాలనీ రోడ్ నెం-2 కర్మంఘాట్, బైరమాల్ గూడలో శివప్రకాష్ ట్రావెల్స్ అనే సెల్ఫ్ డ్రైవింగ్ కార్స్ బిజినెస్ చేస్తూండేవాడు. ఈ క్రమ ంలో సుమారు 10 మంది దగ్గర కార్లను కిరాయికి తీసుకోని సెల్ఫ్ డ్రైవింగ్ బిజినెస్ చేస్తూ యజమానులకు ప్రతి నెలా కిరాయి డబ్బులు ఇస్తుండేవాడు. కానీ తక్కువ టైంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ఐపీఎల్ బెట్టింగులు, ఇతర బిజినెస్‌లు పెట్టి డబ్బులు పోగొట్టుకున్నాడు. ఈ క్రమంలో బెక్కమ్ వెంకటేష్..బేతవోలు గ్రామం, సూర్యపేట జిల్లా వడ్డీ వ్యాపారస్తుడి దగ్గర 10 శాతం వడ్డీ లెక్కన కిరాయికి తీసుకున్న కార్లను నాగరాజు తాకట్టు పెట్టాడు. కార్ల యజమానులను మోసం చేస్తూ వచ్చాడు. వనస్థలిపురం పోలీసులకు వచ్చిన ఫిర్యాదు మేరకు నాగరాజును అదుపులోకి తీసుకొని విచారించారు. తర్వాత బెక్కమ్ వెంకటేష్‌ను కూడా అరెస్ట్ చేసి 10 కార్లను రికవరీ చేశారు. పరారీలో ఇద్దరు వ్యక్తులు ఉన్నట్లు తెలిపారు. వారి గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు. అనంతరం ఈ కేసులో సమర్థవంతంగా పని చేసిన వనస్థలిపురం ఎస్ఐ నర్సింగ్ రాథోడ్, సిబ్బందిని వనస్థలిపురం ఏసీపీ అభినందించినారు.

కారు ఎత్తుకెళ్లిన ఇద్దరు వ్యక్తులు రిమాండ్

నవతెలంగాణ - నాగోల్


నాగోల్ ఫ్లైఓవర్ పై ఆదివారం రాత్రి ఓ కారు డ్రైవర్‌పై దాడి చేసి, కారు ఎత్తుకెళ్లిన ఇద్దరు వ్యక్తులను నాగోల్ పోలీసులు బుధువారం పట్టుకొని రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. చాంద్రాయన్ గుట్ట ప్రాంతానికి చెందిన ఆజాం కార్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం రాత్రి బోడుప్పల్ నుండి చాంద్రాయన్ గుట్టకు వెళ్తున్నాడు. నాగోల్ ఫ్లైఓవర్ వద్దకు రాగానే ఓ వ్యక్తి కారు ఆపి నాకు ఒక పర్సు దొరికిందని అందులో ఉన్న నెంబరుకు ఫోన్ చేసి అందజేయాలని కోరాడు. దీంతో ఆజాద్ ఆ వ్యక్తికి ఫోన్ చేసి సమాచారం అందించగా..ఆ పార్సిల్ తనదేనని పది నిమిషాల్లో అక్కడికి చేరుకుని తీసుకుంటానని చెప్పాడు. దీంతో కారు డ్రైవర్ ఆజాం అతని కోసం ఎదురుచూస్తుండగా మరో ఇద్దరు వ్యక్తులు బైక్ పై వచ్చి ఆజాంపై దాడి చేసి డబ్బులను డిమాండ్ చేశారు. డబ్బులు లేవని చెప్పడంతో కారు తీసుకుని పారిపోయారు. బాధితుడు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు దర్యాప్తులో భాగంగా సీసీటీవీ ఫుటేజీల ద్వారా నేరస్తులను గుర్తించారు. మంగళవారం నాగోల్ బ్రిడ్జి వద్ద గల శ్రీ వైష్ణవి బార్ ప్రాంతంలో విచారించగా.. నిందితులు జి.మహేష్, బండి మనోజ్ కుమార్‌లని తెలిసింది. వెంటనే వారిని పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారి వద్ద నుండి ఒక కారు, బైక్‌లను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేశారు.

సమాజ సేవలో ముందుండాలి : నిరాజ్ సింగ్



నవతెలంగాణ - సంతోష్ నగర్

యువత సమాజసేవలో ముందుండాలని ఇంటర్నేషనల్ హ్యూమన్స్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ ఆర్గనైజేషన్ నేషనల్ ప్రెసిడెంట్ నిరాజ్ సింగ్ అన్నారు.వార్షికోత్సవంలో భాగంగా వివిధ రాష్ట్రాల నాయకులు, అధ్యక్షులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మెమొంటోలు, సర్టిఫికెట్లు అందజేస్తూ శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రెసిడెంట్ నిరాజ్ సింగ్ మాట్లాడుతూ యువత అని రంగాల్లో రాణించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు అనేక సంక్షేమ ఫలాలు అందిస్తున్నాయని కొనియా డారు. యువత రాబోయే తరాలకు గుర్తుండాలంటే.. నిరుపేదలకు సహాయ సహకారాలు అందిస్తూ అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామ్ నారాయణ, ఈశ్వర్, సునీల్, మహమ్మద్ ఆరిఫ్ ఖాన్ పాల్గొన్నారు.



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్ గ్రామంలో చేపట్టిన హనుమాన్ దేవాలయ నిర్మాణం కోసం ది భాగ్యనగర్ రైతు సేవా సహకార సంఘం బ్యాంక్ చైర్మన్ మర్రి నరసింహారెడ్డి బుధవారం 1లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - బడంగ్‌పేట్

సెప్టెంబర్ 1న మహా ధర్నా

- ఉపాధ్యాయ సంఘం పోరాట కమిటీ రాష్ట్ర కార్యదర్శి గాలయ్య

నవతెలంగాణ - వనస్థలిపురం / తుర్కయంజాల్

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పీయూ) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న హైదరాబాదులో ధర్నా చౌక్ వద్ద నిర్వహించనున్న మహా ధర్నాను జయప్రదం చేయాలని ఉపాధ్యాయ సంఘం పోరాట కమిటీ రాష్ట్ర కార్యదర్శి ఈ. గాలయ్య కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ పీఆర్సీ కమిటీ వేసి వెంటనే ఐఆరు ఇవ్వాలన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని, ఎన్పీఎస్ రద్దు చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు కల్పించాలన్నారు. పండిట్, పీఈటీల పోస్టులు అప్గ్రేడేషన్ చేయాలన్నారు. 317 జీవోలోని బాధితులకు న్యాయం చేయాలని కోరారు. హైదరాబాద్ ఇంద్రా పార్క్ ధర్నా చౌక్ వద్ద మహాధర్నా కార్యక్రమాన్ని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు బి. రాములయ్య, కల్పన అబ్దుల్లాపూర్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏ. చంద్రయ్య , కే మహిపాల్‌లు కోరారు.

ప్రసిద్ధ హాస్పిటల్‌లో అరుదైన శస్త్ర చికిత్స



నవతెలంగాణ- సిటీబ్యూరో

ప్రసిద్ధ హాస్పిటల్‌లో డాక్టర్లు సూర్యప్రకాశ్, భార్గవ్‌ల ఆధ్వర్యంలో బుధవారం అరుదైన శస్త్ర చికిత్స చేశారని హాస్పిటల్ ఎండీ చైతన్య రాజు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ఎల్బీనగర్‌కు చెందిన అనంతోజు సముద్రమ్మ (77) కడుపు నొప్పితో హాస్పిటల్‌లో అడ్మిట్ అయిందన్నారు. ఆమెకు వివిధ రకాల పరీక్షలు చేయగా..కడుపులో కణితి ఉందని తేలిందన్నారు. వెంటనే ఆపరేషన్ చేసి 12 కిలోల కణితిని బయటకు తీసినట్లు చెప్పారు. ప్రస్తుతానికి ఆమె ఆరోగ్యం నిలకడగానే ఉందన్నారు. అనంతరం సముద్రమ్మ కుటుంబ సభ్యులు హాస్పిటల్ యజమానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, నర్సులు, సముద్రమ్మ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

‘ సెప్టెంబర్ 3న పద్మశాలి శంఖరావం’



నవతెలంగాణ - ఎల్బీనగర్

సెప్టెంబర్ 3న సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో పద్మశాలి శంఖరావం నిర్వహించనున్నట్లు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి రవిరాల సంధ్యారాణి తెలిపారు. ఎల్బీనగర్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో పద్మశాలీలకు దక్కాల్సిన రాజకీయ వాటా దక్కాలి అన్నారు. దానికోసం 3న నిర్వహించే శంఖరావంకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం శంఖరావం బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మచ్చ ప్రభాకర్, ముఖ్య కార్యదర్శి చిక్క భారతి, ఉపాధ్యక్షురాలు గర్దాసు చంద్రకళ, గౌరవ ఉపాధ్యక్షురాలు వర్దలీల, ఉమా శ్రీనివాస్, మాధవి పాల్గొన్నారు.

నారాయణ ఈ టెక్నో స్కూల్‌లో రక్షా బంధన్



నవతెలంగాణ- సంతోష్ నగర్

చంపాపేట్‌లోని నారాయణ ఈ టెక్నో స్కూల్‌లో బుధవారం ఘనంగా రక్షా బంధన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు ఎంతో ఉత్సాహంతో రాఖీలు కట్టుకున్నారు. తర్వాత రక్షా బంధన్ ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. అనంతరం మిఠాయిలతో వారి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్య క్రమంలో ఏజీఎం హేనంబర్, డీజీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం హేమంబర్, పీఆర్ఐ రవి ప్రసాద్, ప్రిన్సిపల్ రోహిణి, వైస్ ప్రిన్సిపల్స్ భాగ్యలక్ష్మి, ఎ. గీత తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్‌లో

సత్తా చాటిన లార్డ్స్ స్కూల్ విద్యార్థులు



నవతెలంగాణ-మీర్‌పేట్

తెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్ ఫెడరేషన్‌లో జిల్లెలగూడ లార్డ్స్ హై స్కూల్ విద్యార్థులు అండర్ 14 విభాగంలో సత్తా చాటారు. ముగ్గురు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.ఈ సందర్భంగా లార్డ్స్ విద్యాసంస్థల చైర్మన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ మా విద్యాసంస్థల్లో విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు, ఇతర ఃఆక్టివిటీస్ తప్పనిసరిగా నేర్పిస్తామని అన్నారు. విద్యార్థుల మానసిక, శారీరక స్థితిగతులను ఆటలు మాత్రమే మారుస్తాయని చెప్పారు. లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్లో విద్యకు ఎంత స్థానం ఉంటుందో ఆటపాటలకు అంతే స్థానం ఉంటుందని పేర్కొన్నారు.

మంత్రి సబితా ఇంద్రారెడ్డిని

భారీ మెజార్టీతో గెలిపిస్తాం

రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కర్రే కృష్ణ

నవతెలంగాణ - బడంగ్‌పేట్

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు కర్రే కృష్ణ అన్నారు. ఈ మేరకు బుధవారం మంత్రి సబితా ఇంద్రారెడ్డిని ఆమె నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ మంత్రి సబితా ఇంద్రారెడ్డితోనే బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి జరిగిందన్నారు. నియోజకవర్గాన్ని తన కుటుంబంలాగా చూసుకునే మంత్రికి అండగా ఉంటామన్నారు. ఆయనతో పాటు నాయకులు హనుమంతరావు, రఘుపతి, నవీన్ తదితరులు ఉన్నారు.

స్థలం కేటాయించాలని మంత్రికి వినతి



నవతెలంగాణ - మీర్ పేట్

ఆర్యవైశ్య సంఘం భవనానికి స్థలం కేటాయించాలని కోరుతూ బాలాపూర్ ఆర్యవైశ్య సంఘం ట్రస్ట్ సభ్యులు బుధవారం రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలాపూర్ ఆర్యవైశ్య సంఘం, వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం నిర్మాణ కమిటీ ట్రస్టు చైర్మన్ తేరేటిపల్లి శ్రీనివాస్ గుప్తా, అధ్యక్షులు శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ..మహేశ్వరం నియోజవర్గం బాలాపూర్ మండల పరిధిలో అత్యధికంగా ఆర్యవైశ్యులు నివాసం ఉంటున్నారని తెలిపారు. అందుకు గానూ ఆర్యవైశ్య సంఘం భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ విషయంపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో ప్రధాన కార్యదర్శి ఇరువెంటి సురేష్ గుప్తా, కోశాధికారి గందే వెంకటేశ్వర్లు గుప్తా తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకాలు సరే.. పనులెప్పుడు మరి

- మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాఘువేందర్ రెడ్డి



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి.. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఒకే రోజు 65 అభివృద్ధి పనులకు శిలాఫలకాలు వేయడం భాగానే ఉంది కానీ పనులు ఎప్పుడు మొదలు పెడతారని మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ప్రశ్నించారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్ గూడలోని యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తన అనుచరులతో కలిసి బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని హడావుడిగా ఒకే రోజు 65కు పైగా వివిధ అభివృద్ధి పనులకు రూ.12కోట్లా 30లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారన్నారు. నాలుగు సంత్సరాల కాలంగా చేయని అభివృద్ధి.. కేవలం ఈ మూడు నెలల్లో ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. గతంలో కూడా మంత్రి ఎన్నికల సమయంలో ఇదే విధంగా హడావుడిగా దాదాపు వందకు పైగా శంకుస్థాపనలు చేశారని గుర్తుచేశారు. కానీ అప్పటి అభివృద్ధి పనులే ఇప్పటికీ పూర్తికాలేదన్నారు. చెరువుల సుందరీకరణ, ట్రంక్ పైపు లైన్ నిర్మాణం, నాళాల విస్తీర్ణ పనులు చేపట్టి దాదాపు ఏడాది గడుస్తున్నా ఇప్పటికీ పూర్తికాలేదన్నారు.అభివృద్ధి పేరుతో మంత్రి సబితా ఇంద్రారెడ్డి మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు.ఈ సమావేశంలో ఏదుళ్ళ ప్రతాప్ రెడ్డి, సామ ప్రభాకర్ రెడ్డి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలపై అవగాహన ఉండాలి



- సహాయ సంచాలకులు డాక్టర్. విదిశ

నవతెలంగాణ - ధూల్ పేట్

ప్రజల దైనందిన జీవితంలో వినియోగించే వస్తువులపై భారతీయ ప్రామాణిక సంస్థ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్) ప్రమాణాలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ హైదరాబాద్ శాఖ సహాయ సంచాలకులు డాక్టర్.విదిశ అన్నారు. సిటీ కళాశాల స్టాండర్డ్ క్లబ్, భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో హాల్ మార్కింగ్, ఐఎస్ఐ మార్కులపై నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆమె ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడారు. భారతదేశంలో వస్తు ఉత్పత్తి వినియోగానికి సంబంధించి పాటించాల్సిన ప్రమాణాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. భారత ప్రామాణిక సంస్థ సర్టిఫికేషన్ ప్రాముఖ్యత, ఆవశ్యకతను వివరిస్తూ.. దేశ వ్యాప్తంగా అనేక పరిశ్రమలలో తయారయ్యే వస్తు విభాగాలకు బీఐఎస్ జారీచేసే నాణ్యతా ప్రమాణాల కోడ్స్ గురించి వివరించారు. బంగారం, వెండి నాణ్యతా ప్రమాణాల హాల్ మార్కింగ్ గురించి జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్ మాట్లాడుతూ.. స్టాండర్డ్ క్లబ్ ల ద్వారా నేర్చుకున్న జ్ఞానాన్ని మార్కెట్లో వివిధ రకాల వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు అన్వయించుకోవాలని కోరారు. తదనంతరం విద్యార్థులకు వివిధ వస్తువుల ప్రమాణాలను గుర్తించడంలో పోటీలు నిర్వహించి, పదివేల రూపాయల నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిటీ కళాశాల స్టాండర్డ్ క్లబ్ మెంటర్ డాక్టర్ వై.వాసుదేవ రెడ్డి, భౌతికశాస్త్ర విభాగ అధిపతి డాక్టర్.వినోదిని, తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల ఫోరం అధ్యక్షులు అంబు రాథోడ్, డాక్టర్. పర్వతాలు, డాక్టర్. చిన్నికృష్ణ, డాక్టర్. లక్ష్మీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బోడ్రాయి ఉత్సవాలకు దండెం బ్రదర్స్ విరాళం



నవతెలంగాణ- అబ్దుల్లాపూర్ మెట్

పెద్దఅంబర్‌పేటలో నాభిశిల, పోత లింగన్నల స్వామి విగ్రహాల పున:ప్రతిష్ఠ కోసం దండెం బ్రదర్స్.. దండెం నరసింహారెడ్డి, దండెం కృష్ణారెడ్డి,(కౌన్సిలర్) దండెం రాంరెడ్డి (టీపీసీసీ కార్యదర్శి)లు వారి తల్లీదండ్రుల జ్ఞాపకార్థం బుధవారం రూ.లక్షా యాభై ఐదు వేలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యనిర్వాహక సభ్యులు దండెం రాంరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక పండుగలని అన్నారు. పెద్ద అంబర్ పేటలో సెప్టెంబర్ 2 నుంచి 5వ తేదీ వరకు జరిగే బొడ్రాయి, పోత లింగన్న స్వామి పర్వదిన ఉత్సవాలను పట్టణ ప్రజలు ఘనంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ఎన్నో ఏండ్ల నుంచి మా తల్లీదండ్రుల పేరు మీద అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ..తమ వంతు బాధ్యతగా సేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు.

హామీల అమలులో రాష్ట్ర సర్కార్ విఫలం



నవతెలంగాణ - బడంగ్ పేట్

గత ఎన్నికల హామీలను అమలు చేయడంలో సీఎం కేసీఆర్ ఘోరంగా విఫలమయ్యారని మహేశ్వరం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి ఎడ్ల మల్లేష్ ముదిరాజ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు బుధవారం ఆర్డీఓ కార్యాలయం కందుకూరు, బాలాపూర్ మండల తహశీల్దార్ మాధవిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు, నిరుద్యోగ భృతి, రైతులకు రుణ మాఫీ, పంట బీమా, ధరణిలో ఉన్న లోపాలు, మహిళా సంఘాలకు వడ్డీ రాయితీని బ్యాంక్ ఖాతాలో జమ చేయాలన్నారు. ఈ హామీలన్నీ నెరవేర్చకపోతే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల అధ్యక్షులు బాలరాజు, మహేశ్వరం మండలం అధ్యక్షులు నరేష్ నేత, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కృష్ణ యాదవ్, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు సవెందర్ చౌహన్, కొమరేష్, శ్రీనివాస్, వెంకటయ్య పాల్గొన్నారు.

శ్రేయాస్ కళాశాలలో భారీ దొంగతనం

- కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు

నవతెలంగాణ-హయత్‌నగర్

నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి శ్రేయాస్ కళాశాలలో భారీ దొంగతనం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బండ్ల గూడ లో ఉన్న శ్రేయాస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 29న కళాశాలలో విద్యార్థుల నుండి జమ చేసిన 13లక్షల నగదును లాకర్‌లో పెట్టగా ఒక గుర్తు తెలియని వ్యక్తి మాస్క్ ధరించి లాకర్ లో ఉన్న నగదును అపహరించాడు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యారు. పిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

'కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల పై పోరాటం'



నవతెలంగాణ - ధూల్ పేట్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల పై పోరాటం చేయాలని సీపీఐ(ఎం) సౌత్ జిల్లా కన్వీనర్ అబ్దుల్ సత్తార్ అన్నారు. చార్మినార్ బహదూర్ పుర జోన్ కమిటీ సమావేశం నిర్వహించారు. బాబర్ఖాన్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. ఒకటో తేదీ నుంచి 7వ తేదీ వరకు సీపీఐ(ఎం) పిలుపు మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆందోళన పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా బిజెపి ప్రభుత్వానికి కొమ్ముకాస్తున్నదని విమర్శించారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఖండిస్తూ ఎంఆర్‌ఓ ఆఫీసుల దగ్గర నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జోన్ నాయకులు ఎం. మీనా, షేక్ యాకూబ్, జాహీదా బేగం పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా శ్రీ వై.వెంకట్ రెడ్డి గారి పేరిట ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ వారు జారీ చేయబడిన ఐడీ కార్డు నెం.2207736 10-01-2023 తేదీ నుంచి కనిపించడం లేదు/పోయినది. సదరు ఐడీ కార్డు ఎవరికైనా దొరికినట్లయితే దయచేసి మేనేజర్ డెట్ సర్వీసెస్& మేనేజ్‌మెంట్ గ్రూప్, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, హైదరాబాద్ వారికి అప్పంగించాలని అభ్యర్థించ డమైనది. ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ వారు తమ యొక్క కస్టమర్లకు తెలియజేయునది ఏమనగా పైన పేర్కొన్న ఐడీ కార్డు నెం.2207736కు సంబంధించి సదరు కార్డు కల్గివున్న అనధీకృత వ్యక్తికి ఎలాంటి చెల్లింపులు చేయకూడదని కోరడమైనది. ఇంతేకాకుండా తమరికి తెలియజేయునది ఏమనగా పైన పేర్కొన్న కార్డును కల్గివున్న సదరు అనధీకృత వ్యక్తికి ఎలాంటి చెల్లింపులు చెల్లించినా అతడు/ఆమె వారియొక్క వ్యయాలను, ఉత్పన్న మయ్యే పరిణామాలను భరించుకోవాల్సి ఉంటుంది. ఈక్రమంలో ఐసిఐసిఐ బ్యాంక్ వారు సదరు చెల్లింపులకు ఎలాంటి బాధ్యత వహించరని బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయనైనది.

తేది:16-01-2023 అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్

గౌరవనీయమైన స్పెషల్ ఎక్సైజ్ మేజిస్ట్రేట్ కమ్ మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సంగారెడ్డి కోర్టులో
ఐ. ఏ. నెం. 154 ఆఫ్ 2023
ఇన్
ఓ. యస్. నెం. 307 ఆఫ్ 2023

మధ్య:
1. శ్రీమతి చెరువుగారి భాగ్యమ్మ ...ధరఖాస్తుదారు / వాది
మరియు
1. కావలి లలిత మరియు ఇతరులు ...ప్రతి వాది / ప్రతి వాది

నోటీసు

శ్రీ కాకతీయ పెల్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్., # 8-2-595/3, ప్లాట్ నెం. 12లో దాని రిజిస్టర్డ్ కార్యాలయం ఉంది, రోడ్ నెం. 10, బంజారాహిల్స్ హైదరాబాద్ - 500 034, దాని జనరల్ మేనేజర్ ద్వారా ప్రతినిధి శ్రీ. జయసూర్య కోట్ల S/o లేట్ గోపాల్ కృష్ణ.

సర్,

ఐ. ఏ. తో పాటు దావా షెడ్యూల్ ఆస్తికి సంబంధించి విభజన మరియు ప్రత్యేక స్వాధీనం కోసం వాది పై దావాను దాఖలు చేసినట్లు దయచేసి గమనించండి. ప్రధాన దావాను నిగ్రహించు పెండింగ్‌లో ఉన్న పిటిషన్ షెడ్యూల్ ఆస్తిపై ఎటువంటి చార్జీని విధించకుండా ప్రతివాదులు / ప్రతివాదులను నిరోధించడానికి మరియు అదే మీరు ముందు హాజరుకావడానికి వస్తోంది, దీనిపై గౌరవ న్యాయస్థానం మీకు ప్రత్యామ్నాయ నోటీసును ఆదేశించడం పట్ల సంతోషం వ్యక్తం చేసింది. మరియు పై ఐ.ఏ. మీ హాజరు కోసం 06-09-2023 ఉదయం 10-30 గంటలకు పోస్ట్ చేయబడింది, కాబట్టి మీరు దయచేసి గౌరవనీయమైన కోర్టుకు వ్యక్తిగతంగా లేదా న్యాయవాది ద్వారా తప్పకుండా హాజరుకావాలి, లేకుంటే పై పిటిషన్ మెరిట్‌లపై పిటిషన్ మెరిట్‌లపై నిర్ణయం తీసుకోబడుతుంది.

(కోర్టు ఆదేశం మేరకు).

తేది: 25-08-2023
స్థలం: సంగారెడ్డి

Sd/-M. నర్సింలు, న్యాయవాది
H.No.11-201, శాంతినగర్ కాలనీ, పటాన్‌చెరు, సంగారెడ్డి జిల్లా
మొబైల్ నెం. 9440477482

IN THE COURT OF THE HON'BLEIX JUNIOR CIVIL JUDGE:: CITY CIVIL COURTS ::AT: HYDERABAD
ORIGINAL SUIT NO.107 OF 2023
AND
IA. No. 54 of 2023
IN
ORIGINAL SUIT NO.107 OF 2023

Between:
Sri S. Prabhakar Yadav. ... Petitioner/Plaintiff
A N D
Sri Ashok Jaiswal alias
Sri Mohammed Anwar and others. ... Respondents/Defendants

To,
The Respondents/Defendants No. 7, 11, 13 & 14.
1. Sri S.V.Raghava Reddy, S/o. Sri S.Ramachandra Reddy, Aged about 49 years, Occupation: not mentioned by him in the Subject Suit Documents fabricated by him, R/o. Flat No.601, Veda Apartments, # 152/B, S.R. Nagar, Hyderabad - 500038.(Respondent/Defendant No.7)
2. Sri.A. Yadagiri, S/o. Sri. Babaiah, Aged about 56 years, Occupation: Govt. Employee, R/o.H.No.13-6-438/3, Satyanarayana Colony, Gudimalkapur, Hyderabad, T.S. (Respondent/ Defendant No.11)
3. Sri. M. Vidya Sagar, S/o. Late Sri. M. Ramchander, Aged about 49 years, Occupation: Advocate, R/o. H.No.13-6-616/1, Karwan, Hyderabad. (Respondent/Defendant No.13)
4. Sri. J. Ravinder, S/o. Sri. J. Kashiram, Aged about 49 years, Occ: Business, R/o.13-6-616/1, Karwan, Hyderabad, T.S. (Respondent/Defendant No.14)

Please take notice that, the Petitioner/Plaintiff had filed the above suit for seeking perpetual injunction against you Respondents/Defendants and others. Hence you all are required to appear before the Hon'ble IX Junior Civil Judge Court, at City Civil Courts, Hyderabad, either in person or through an authorised Advocate, on 8thday of September 2023, at 10.30 a.m., as otherwise the said Suit and its Interlocutory Application would be adjudicated in accordance with law in your absence.

//BY ORDER OF THE HON'BLE IXJUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, HYDERABAD//
Sd/-
For M/s. **B.SHASHIDHAR,** Advocates.
COUNSEL FOR THE PETITIONER/PLAINTIF.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, RANGAREDDY DISTRICT AT KUKATPALLY
O.S. No. 1148 OF 2022

BETWEEN :-
Smt TBV Gayatri, W/o. S.Sreekanth ...Plaintiff
AND
The GHMC, Rep by its Commissioner, Tank Bund Road, Hyd.
The Dy Commissioner, GHMC, Circle XI, Serilingampally, R R Dist ...Defendants

R. Dasarath Goud S/o R. Anjaiah
Aged about 40 years,
Occ : Business,
R/o Plot No 64, Masjid Banda, Kondapur, Serilingampally, R.R.Dist.
.... Proposed Defendant No. 3

NOTICE

That the plaintiff filed I.A. No. 23 / 2023 in I.A. No. 1065/2022 in O.S. No. 1148/2022 to set aside the order dated 11-10-2022 in I.A. No. 1065/2022 and the said matter is posted on **05-09-2023** for your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble Court on the above said date at 10.30 a.m. either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE HON'BLE COURT //
A Rajeshwar Reddy
Advocate
Cell : 9246367644

IN THE COURT OF THE HON'BLEIX JUNIOR CIVIL JUDGE:: CITY CIVIL COURTS :: AT: HYDERABAD
ORIGINAL SUIT NO.109 OF 2023
AND
IA. No. 56 of 2023
IN
ORIGINAL SUIT NO.109 OF 2023

Between:
Sri Uddaraju Rama Jogi Raju. ... Petitioner/Plaintiff
A N D
Sri Ashok Jaiswal alias Sri Mohammed Anwar and others. .. Respondents/Defendants

To,
The Respondents/Defendant No.7.
1. Sri S.V.Raghava Reddy, S/o. Sri S.Ramachandra Reddy, Aged about 49 years, Occupation: not mentioned by him in the Subject Suit Documents fabricated by him, R/o. Flat No.601, Veda Apartments, # 152/B, S.R. Nagar, Hyderabad - 500038.
(Respondent/Defendant No.7)

Please take notice that, the Petitioner/Plaintiff had filed the above suit for seeking perpetual injunction against you Respondents/ Defendants and others. Hence you all are required to appear before the Hon'ble IX Junior Civil Judge Court, at City Civil Courts, Hyderabad, either in person or through an authorised Advocate, on 8th day of September 2023, at 10.30 a.m., as otherwise the said Suit and its Interlocutory Application would be adjudicated in accordance with law in your absence.

//BY ORDER OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, HYDERABAD//
Sd/-
For M/s. **B.SHASHIDHAR,** Advocates.
COUNSEL FOR THE PETITIONER/PLAINTIF.

IN THE COURT OF THE HON'BLE SPL. EXCISE MAGISTRATE CUM III ADDL. JUNIOR CIVIL JUDGE SANGAREDDY
O.S.NO. 307 OF 2022

Between:
1. Smt. Cheruvugari Bhagyamma ...Plaintiff
AND
1. Kavali Lalitha and others ....Defendants

NOTICE

To,
Sri Kakatiya Shelters Pvt Ltd,. Having its registered office at 8-2-595/3, Plot No.12, Road No.10, Banjarahills Hyderabad 500 034. Rep. by its General Manager Sri. Jayasurya Kotla S/o.Late Gopala Krishna.

Sir,

Please take notice that the plaintiff filed the above suit for partition and separate possession in respect of the suit schedule property and the same is coming for appearance of you, on which the Hon'ble court was pleased to order substituted service of summons to you and the above suit is posted on 06-09-2023 at 10-30 a.m. for your appearance, hence you please appear before the Hon'ble court in person or through counsel without fail, otherwise above suit will be decided on merits.

(By order of the court)
Date: 25-08-2023
Place: Sangareddy
Sd/-
M. Narsimlu
Advocate
H.No.11-201, Shanthinagar Colony, Patancheru, Sangareddy Dist.
Mobile No. 9440477482

IN THE COURT OF THE HON'BLE I ADDL.JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY
O.S.No. 451 of 202 1

Between:-
Bhanuri Kamsamna & others ...Plaintiffs
AND
Sangannagari Rukkamma and others ...Defendants

NOTICE

To
Musunuru Venkataramana S/o. M. Kaleswara Rao, aged about 44 years, Occ: Business, R/o. Flat No.201, Anikat Residency, 3-5-807/1, Hyderguda, Hyderabad. ...Defendant No.4

Whereas, the plaintifit filed the suit vide O.S.No.451 of 2021 on the file of Hon'ble I Addl. Junior Civil Judge at Sangareddy for partition and separate possession and declaration of Regd. Sale Deed Doc.No. 13606/2005 dated 07-10-2005 as null and void, against you and the said suit is nqw stands posted on 04-09-2023 for your appearance.

Hence, you are hereby informed to appear before the Hon'ble I Addl. Junior Civil Judge at Sangareddy on 04-09-2023 at 10.30 a.m., either in person or thougn counsel, failing which, the matter will be dcided exparte as per law.

(By ord r of the Court)
(C. NARSING RAJ)
Advocate, Sangareddy

IN THE COURT OF THE HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE - CUM - II ADDL METROPOLITAN MEGISTRATE MEDCHAL MALKAJGIRI DISTRICT AT :: MALKAJGIRI
O.S. No. 601 OF 2023

Between:-
Smt. Chirra Aruna and others ...Plaintiffs
AND
All Concerned And another ...Defendants

NOTICE

Please take notice that the Plaintiffs have filed a above suit for Declaration of Legal Heirs of Deceased Chirra Narashima Reddy, if anybody have any objections and If any. You hereby informed through this notice to appear before above said Court, either personally or through Advocate on **13.09.2023 at 10:30 A.M**, failing which the Hon'ble Court shall proceed further as per law.

(BY ORDER OF THE COURT)
K. Venkataiah,
Advocate
#4-70/E, Flat No.203, Prutvi complex, Street No. 8, Habsiguda, Hyderabad-07. Cell: 81062 84837

IN THE COURT OF HON'BLE _III ADDL DISTRICT AND SESSIONS JUDGE CUM II ADDL MSJ -CUM-PRINCIPAL FAMILY COURT, MEDCHAL MALKAJIGIRI DISTRICT AT : KUKATPALLY
O.S. NO. 45 OF 2023

BETWEEN:
1) SRI. SAYYAPURAJU BHASKAR S/o. LATE S.SATYANARYANA RAJU, Aged about 57 years, Occ: Pvt. Employee, R/o. H.No: 7-6-3-345/2, Road no:1, Dwarakapuri colony, opp Vengalrao Park,Lane next to Puma store, Khairthabad, Hyderabad.
2) SRI. SAYYAPURAJU SRINIVAS RAJU S/o. LATE S.SATYANARYANA RAJU, Aged about 55years, Occ: Pvt. Employee, R/o. H.No: SRT -746, Near Nehru Park, Sanathnagar, Hyderabad. ....Plaintiff
AND
1)The Tahsildar, Balanagar Mandal Medchal - Malkajgiri Dist.Telangana State.
2) To All Concerned ....Defendants

Please take notice that the above suit file for declaration to declare the plaintiffs as the legal heir of the deceased Late SAYYAPURAJU SATYANARYANA AND SAYYAPURAJU PARVATHI for below mention schedule properties, Hence Hon'ble court issue notice to appear before the court on 11-09-2023 at 10:30am for your appearance before the court personally or through your advocate, other wise matter will be decided as per law.

SCHEDULE OF PROPERTY A :
All that the Residential House bearing Plot No. 746/SRT, H.NO:1001, Consisiting with three floors building extent 150 sqyds, Situated at Sanathnagar, Balanagar mandal, Medchal-Makajigiri Dist, Telangana State, and bounded as follows: **NORTH**: SRT-747, **SOUTH**: SRT-745,**EAST**:ROAD, **WEST**: SRT-755

SCHEDULE OF PROPERTY B :
All that the Residential House bearing, H No : 6-3-1091/13, 6-3-1091/14, 6-3-1091/15, Consisiting with ten floors building extent 31.36 sq.yds, Situated at Somajiguda, Hyderabad, on which the proposed unit no: 6 on 2nd floor with a built up area of 1129 sq.ft with in the limits of the municipal corporation ,of hyderabad,Telangana State, and bounded as follows: **NORTH**: Land belongs to Neighbours, **SOUTH**: open nala, **EAST**: Neighbours Land, **WEST**: Rajbhavan Road,

(BY ORDER OF THE HON'BLE COURT)
B.DAMODAR.
ADVOCATE,
HYDERABAD, CELL:9866188180

PUBLIC NOTICE

General public are hereby informed that my client I, **Smt Dr.Kamineni Vasundhara W/o Dr.Kamineni Shashidhar**, Age about.61 years, Occ: Doctor, R/o5-9-261, King Koti Road, Abides, Hyderabad- 500 001, he is holding of said property namely Late Parliker Vaijanath Narayana Rao S/o Parlikar Narayana Rao his died on.20-06-2002, has lost the original sale deed No.3420/1987, dated. 8-01-1987, open Plot No.304, Admeasuring 200 Sq.Yards or 167.2 Sq. Meters out the approved lay out plan covered by Survey No.78,81 to 85 situated at Nadergul Village Saroornagar Revenue Mandal RR District.

My client was going to HMDA office home permission for the purpose of approvals from HMDA, my client was lost the documents on.25 08-2023. Founder of the document is hereby requested to return the said original sale deed to office address furnished below.

G.Srinivas Yadav
Advocate
#11-8-112,Vikasu Nagar Colony. Kothapet, Hyderabad-35
Ph.No.93934 71965

IN THE COURT OF THE HON'BLE III SENIOR CIVIL JUDGE AT: SECUNDERABAD
I.A.NO. 1004 OF 2023
IN
O.S. No. 102 OF 2022

Between:
Sri Erukul Surender ...Plaintiff
AND
1. Sri Laxmee Narasimha Swamy Constructions & 4 Others ...Defendants

SUMMONS

To,
(1) Sri Laxmee Narasimha Swamy Constructions, Rep. by its Proprietor Sri A. Harinath, Regd. Office at Hyderabad, is Defendant No. 1, and
(2) A. Harinath, S/o. Late A. Bikshpathi, Aged about 51 years, Occ.: Business, Residing at Flat No. 501, H. No.: 1-3-183/39/A/B, Hyderabad, is Defendant No. 2. Gandhi Nagar, Kavadiguda,

Take Notice that the above Suit is filed by Plaintiff for Suit for Specific Performance of Agreement of Sale Deed filed against you both and others. The Summons/Notices sent to you have been returned and the same posted to 29.09.2023 for your Appearance before Hon'ble III Senior Civil Judge, at 10.30 A.M., either in person or through a Pleader, if you fail to attend before the above Hon'ble Court on the said date, the matter will be heard and decided in your absence as per Law.

(BY ORDER OF THE HON'BLE COURT)
Dr. B. MANOJ KUMAR
0/0. TheLawMan™
Advocates & Arbitrators,
H. No.: 8-3-36, M.C. No.: 1000, Second Bazar, Secunderabad -03.
880 1681 999.

IN THE COURT OF THE HON'BLEIX JUNIOR CIVIL JUDGE:: CITY CIVIL COURTS ::AT: HYDERABAD
ORIGINAL SUIT NO.114 OF 2023
AND
IA. No. 61 of 2023
IN
ORIGINAL SUIT NO.114 of 2023

Between:
Sri S. Prabhakar Yadav. ... Petitioner/Plaintiff
AND
Sri Ashok Jaiswal alias
Sri Mohammed Anwar and others. ... Respondents/Defendants

To,
The Respondents/Defendants No.7, 9, 10 & 12.
1. Sri S.V.Raghava Reddy, S/o. Sri S.Ramachandra Reddy, Aged about 49 years, Occupation: not mentioned by him in the Subject Suit Documents fabricated by him, R/o. Flat No.601, Veda Apartments, # 152/B, S.R. Nagar, Hyderabad - 500038. ...(Respondent/Defendant No.7)
2. Sri. G Srinivasa Chary, S/o. G Keshava Chary, Aged about 49 years, Occ: Business,R/o.H.No.13-6-462/A/23,Bhagavandas Bagh, Karwan, Hyderabad. (Respondent/Defendant No.9)
3. Sri. A. Yadagiri,S/o. Sri. Babaiah, Aged about 56 years, Occupation: Govt. Employee,R/o.H.No.13-6-438/3, Satyanarayana Colony, Gudimalkapur, Hyderabad, T.S. (Respondent/Defendant No.10)
4. Sri. M. Vidya Sagar, S/o. Late Sri. M. Ramchander, Aged about 49 years, Occupation: Advocate, R/o. H.No.13-6-616/1, Karwan, Hyderabad. (Respondent/Defendant No.12)

Please take notice that, the Petitioner/Plaintiff had filed the above suit for seeking perpetual injunction against you Respondents/ Defendants and others. Hence you all are required to appear before the Hon'ble IX Junior Civil Judge Court, at City Civil Courts, Hyderabad, either in person or through an authorised Advocate, on 8th day of September 2023, at 10.30 a.m., as otherwise the said Suit and its Interlocutory Application would be adjudicated in accordance with law in your absence.

//BY ORDER OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, HYDERABAD//
Sd/-
For M/s. **B.SHASHIDHAR,** Advocates.
COUNSEL FOR THE PETITIONER/PLAINTIF.1

IN THE COURT OF HON'BLE XI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT SECUNDERABAD
O.S.NO: 744/2023

Between:
1. K.V. Lakshminarasamma
2. Kodhudhala B D TejaReddy ....Plaintiff
And
1. The M.R.O (Tahsildar) Marredpally
2. All Concerned ....Respondents

PUBLIC NOTICE

The Respondents and General Public please take notice that the above named Plaintiff filed O.S.No. 744 of 2023 for Declaration of Legal heirs of deceased late. Kodudhala Joji Reddy against you before the above said Hon'ble court. The said case is posted to 03.11.2023 you shall appear before the above court at 10.30 AM on 03.11.2023 either in person or through an Advocate. Otherwise the matter will be heard and decided as per law.

(By the order of the court)
T.V.Ramana
P.L.Jaisimha
Pavan Kumar Singh
G.Nandini
Advocates
12-1-508/24, Laxminagar colony Lalapet, Secunderabad-17.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, AT: RAJENDRANAGAR
O.S.NO. 829 OF 2022

Between:-
Shravan Kumar Agarwal
S/o Rajkumar Agarwal Aged about 50 years, Occ: Business
R/o Villa No. 16, Kami Twsoro Villas, Pleasant Part, Attapur, Rajendranagar, Ranga Reddy District-500048 ....PLAINTIFF
AND
The Tahsildar, Rajendranagar, RR.District ....DEFENDANTS
All concerned

NOTICE

The plaintiff herein had filed the above suit for declaration to declare them as legal heirs of late Rajkumar Agarwal S/o Dharamchand Agarwal against all concerned. The Hon'ble Court was pleased to order for substitute service for any objections from anybody and posted the matter to **04-09-2023**.

Hence, if any one got any objections are requested to appear before the above said Hon'ble Court at 10:30 a.m. on the said date either personally or through your authorized counsel for submitting your claim or otherwise the matter will be adjudicated as per law.

Hence, this notice.

(BY ORDER OF THE COURT)
(B.SIDDAIAH)
ADVOCATE
H.No. 5-4-38/2
Bhavani colony, Rajendranagar, RR Dist. 500030
8790416823

IN THE COURT OF THE HON'BLEIX JUNIOR CIVIL JUDGE:: CITY CIVIL COURTS ::AT HYDERABAD
ORIGINAL SUIT NO.197 OF 2023
AND
IA. No. 87 of 2023
IN
ORIGINAL SUIT NO.197 OF 2023

Between:
Smt. V. Krishna Kumari.
represented by her General Power of Attorney Holder
Sri Uddaraju Rama Jogi Raju. ... Petitioner/Plaintiff
AND
Sri Ashok Jaiswal alias
Sri Mohammed Anwar and others. ... Respondents/Defendants

To,
TheRespondents/Defendants No.7, 13, 15&16.
1.Sri S.V.Raghava Reddy, S/o. Sri S.Ramachandra Reddy, Aged about 49 years, Occupation: not mentioned by him in the Subject Suit Documents fabricated by him, R/o. Flat No.601, Veda Apartments, # 152/B, S.R. Nagar, Hyderabad - 500038. (Respondent/Defendant No.7)
2. Sri. A. Yadagiri, S/o. Sri. Babaiah, Aged about 56 years, Occupation: Govt. Employee, R/o.H.No.13-6-438/3, Satyanarayana Colony, Gudimalkapur, Hyderabad, T.S. (Respondent/Defendant No.13)
3. Sri. M. Vidya Sagar, S/o. Late Sri. M. Ramchander, Aged about 49 yeOccupation: Advocate, R/o. H.No.13-6-616/1, Karwan, Hyderabad. (Respondent/Defendant No.15)
4. Sri. J. Ravinder, S/o. Sri. J. Kashiram, Aged about 49 years, Occ: Business, R/o.13-6-616/1, Karwan,Hyderabad, T.S. (Respondent/Defendant No.16)

Please take notice that, the Petitioner/Plaintiff had filed the above suit for seeking perpetual injunction against you Respondents/ Defendants and others. Hence you all are required to appear before the Hon'ble IX Junior Civil Judge Court, at City Civil Courts, Hyderabad, either in person or through an authorised Advocate, on 8th day of September 2023, at 10.30 a.m., as otherwise the said Suit and its Interlocutory Application would be adjudicated in accordance with law in your absence.

//BY ORDER OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, HYDERABAD//
Sd/-
For M/s. **B.SHASHIDHAR,** Advocates.
COUNSEL FOR THE PETITIONER/PLAINTIF.1

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE, CYBERABAD AT RAJENDRA NAGAR
I.A. No: 375 of 2023
In
O.S. No: 247 of 2023

Between:
Smt. Nikita Poddar & others .....Petitioners/Plaintiffs
AND
The Tahsildar, RJNR &
All concerned Respondents/Defendants

The Hon'ble Court vide order dated: 23-08-2023 O.S No 247 of 2023 in I.A No 375 of 2023, directed the Petitioners/Plaintiffs to publish the notice in Nava Telangana daily newspaper, News Paper directing the Respondents/ Defendants to appear before the Hon'ble Court on **08-09-2023** either in person or through counsel, otherwise the matter will be heard in ex-parte.

// BY ORDER//
I Addl Junior Civil Judge, Cyberabad at Rajendra Nagar."
ASADULLA SHAREEF
ADVOCATE
Cell: 8801483048, 9848380992
Above Firdous Hotel, Chadarghat Circle, Hyd, T.S.

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE :: CITY CIVIL COURTS ::AT: HYDERABAD
ORIGINAL SUIT NO.106 OF 2023
AND
IA. No. 53 of 2023
IN
ORIGINAL SUIT NO.106 OF 2023

Between:
Sri Uddaraju Rama Jogi Raju. ... Petitioner/Plaintiff
AND
Sri Ashok Jaiswal alias
Sri Mohammed Anwar and others. ... Respondents/Defendants

To,
The Respondents/Defendant No. 7.
1. Sri S.V.Raghava Reddy, S/o. Sri S.Ramachandra Reddy, Aged about 49 years, Occupation: not mentioned by him in the Subject Suit Documents fabricated by him, R/o. Flat No.601, Veda Apartments, # 152/B, S.R. Nagar, Hyderabad - 500038.
(Respondent/Defendant No. 7)

Please take notice that, the Petitioner/Plaintiff had filed the above suit for seeking perpetual injunction against you Respondents/ Defendants and others. Hence you all are required to appear before the Hon'ble IX Junior Civil Judge Court, at City Civil Courts, Hyderabad, either in person or through an authorised Advocate, on 8thday of September 2023, at 10.30 a.m., as otherwise the said Suit and its Interlocutory Application would be adjudicated in accordance with law in your absence.

//BY ORDER OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, HYDERABAD//
Sd/-
For M/s. **B.SHASHIDHAR,** Advocates.
COUNSEL FOR THE PETITIONER/PLAINTIF.

IN THE COURT OF THE HON'BLEIX JUNIOR CIVIL-JUDGE:: CITY CIVIL COURTS ::AT: HYDERABAD
ORIGINAL SUIT NO.198 OF 2023
AND
IA. NO. 88 OF 2023
IN
ORIGINAL SUIT NO.198 OF 2023

Between:
Smt. V. Krishna Kumari.
represented by her General Power of Attorney Holder
Sri Uddaraju Rama Jogi Raju. ... Petitioner/Plaintiff
A N D
Sri Ashok Jaiswal alias Sri Mohammed Anwar and others. ... Respondents/Defendants

To,
The Respondents/Defendants No.7, 13, 15&16.
1. Sri S.V.Raghava Reddy, S/o. Sri S.Ramachandra Reddy, Aged about 49 years, Occupation: not mentioned by him in the Subject Suit Documents fabricated by him, R/o. Flat No.601, Veda Apartments, # 152/B, S.R. Nagar, Hyderabad - 500038. (Respondent/Defendant No.7)
2. Sri. A. Yadagiri, S/o. Sri. Babaiah, Aged about 56 years, Occupation: Govt. Employee, R/o.H.No.13-6-438/3, Satyanarayana Colony, Gudi malkapur, Hyderabad, T.S. (Respondent/Defendant No.13)
3. Sri. M. Vidya Sagar, S/o. Late Sri. M. Ramchander, Aged about 49 yeOccupation: Advocate, R/o. H.No.13-6-616/1, Karwan, Hyderabad. (Respondent/Defendant No.15)
4. Sri. J. Ravinder, S/o. Sri. J. Kashiram, Aged about 49 years, Occ: Business, R/o.13-6-616/1, Karwan, Hyderabad, T.S. (Respondent/Defendant No.16)

Please take notice that, the Petitioner/Plaintiff had filed the above suit for seeking perpetual injunction against you Respondents/Defendants and others. Hence you all are required to appear before the Hon'ble IX Junior Civil Judge Court, at City Civil Courts, Hyderabad, either in person or through an authorised Advocate, on 8th day of September 2023, at 10.30 a.m., as otherwise the said Suit and its Interlocutory Application would be adjudicated in accordance with law in your absence.

//BY ORDER OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, HYDERABAD//
Sd/-
For M/s. **B.SHASHIDHAR,** Advocates.
COUNSEL FOR THE PETITIONER/PLAINTIF.

IN THE COURT OF THE HON'BLE CHAIRMAN MACT CUM XI ADDL CHIEF JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
MVOP. NO. 2893 OF 2021

Between:-
Banavath Srinu. ...Petitioner
And
Mohiuddin Shah Khan and Others. ....Respondents

To,
1. Mohiuddin Shah Khan, Occ:Business/ Owner of Car Bearing No, TS 23 D 5973, R/o.H.No.9-40131/10/57/1, Neeraja Colony, Seven Tombs, Towlichowki, Golkonda Post, Hyderabad. CJ 4234, R/o.H.No.18-12-418/0/72/A, Hafez Babanagar, Chandrayangutta, Hyderabad. ....Respondent 1

Please take Notice that the above named Petitioner filed above O P against you and other for Compensation, Praying that the Hon'ble court for grant of compensation in favor of the petitioner. The Hon'ble Court posted the above case on 27-09-2023.at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)
M/s. P. CHANDRA MOULI
SMT. ARUNDATHI
ADVOCATES,
H.NO. 8-1-58/5, BANGARU ENCLAVE, JYOTHINAGAR, KARMANGHAT, HYDERABAD

THE COURT OF HON'BLE HIGH COURT FOR STATE OF TELANGANA AT : HYDERABAD
W.P.N0.18570 OF 2023

BETWEEN:-
E.Meena and others .....Petitioner
AND
The Government of Telangana Rep by its Principal Secretary (Revenue), Secretariat Buildings, Hydeabad. and Others. .....Respondent

To,
1. M/s.BES Constructions, Rep by its Managing Patner/s B.Edukondala Srinivas, S/o.B. Venkateshwarlu, Aged about 50 years, Occ:Business, R/o.H.No.159/15/3, Kondapur Village, Serilingampally, Rangareddy Disttrict. ..R4
2. B.Arun, W/o.B.Edukondala Srinivas, Aged about 50 years, Occ:Business, R/o.H.No. 159/15/3, Kondapur Village, serilingampally, Ranga Reddy Dist.

Please Take Notice that the above W.P.No. 18570 of 2023 is filed against you and others, the Hon'ble court posted above case on **21-9-2023 at 10.30 am** for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)
M/s.G.Easwaraiah,
Advocate
Flat No.2C, Pulareddy Royal Apts, Kachiguda, Hyderabad.

IN THE COURT OF THE HON'BLEIX JUNIOR CIVIL JUDGE:: CITY CIVIL COURTS ::AT: HYDERABAD
ORIGINAL SUIT NO.112 OF 2023
AND
IA. No. 59 of 2023
IN
ORIGINAL SUIT NO.112 OF 2023

Between:
Sri S. Prabhakar Yadav. ... Petitioner/Plaintiff
AND
Sri Ashok Jaiswal alias
Sri Mohammed Anwar and others. ... Respondents/Defendants

To,
The Respondents/Defendants No. 7,9,10,12& 13.
1. Sri S.V.Raghava Reddy, S/o. Sri S.Ramachandra Reddy, Aged about 49 years, Occupation: not mentioned by him in the Subject Suit Documents fabricated by him, R/o. Flat No.601, Veda Apartments, # 152/B, S.R. Nagar, Hyderabad - 500038.(Respondent/Defendant No.7)
2. Smt. Vijaya Laxmi, W/o. Sri M. Deepak Kumar, Aged about 44 years, Occupation: Business, the Subject Suit Documents fabricated by him, R/o. H.No.18-7-720/38/2B, Sriramnagar Colony, Gowlipura, Charminar. Hyderabad. (Respondent/Defendant No.9)
3. Sri. A. Yadagiri,S/o. Sri. Babaiah, Aged about 56 years, Occupation: Govt. Employee, R/o. H.No.13-6-438/3, Satyanarayana Colony, Gudimalkapur, Hyderabad, T.S. ..(Respondent/Defendant No.10)
4. Sri. M. Vidya Sagar, S/o. Late Sri. M. Ramchander, Aged about 49 years, Occupation: Advocate, R/o. H.No.13-6-616/1, Karwan, Hyderabad (Respondent/Defendant No.12)
5. Sri. J.Ravinder, S/o. Sri. J. Kashiram, Aged about 49 years, Occ: Business, R/o.13-6-616/1, Karwan, Hyderabad. T.S. (Respondent/Defendant No.13)

Please take notice that, the Petitioner/Plaintiff had filed the above suit for seeking perpetual injunction against you Respondents/Defendants and others. Hence you all are required to appear before the Hon'ble IX Junior Civil Judge Court, at City Civil Courts, Hyderabad, either in person or through an authorised Advocate, on 8thday of September 2023, at 10.30 a.m., as otherwise the said Suit and its Interlocutory Application would be adjudicated in accordance with law in your absence.

//BY ORDER OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, HYDERABAD//
Sd/-
For M/s. **B.SHASHIDHAR,** Advocates.
COUNSEL FOR THE PETITIONER/PLAINTIF.1

IN THE COURT OF THE I ADDL. JUNIOR CIVIL JUDGE -Cum- IX ADDL. METROPOLITAN MAGISTRATE: RANGA REDDY DISTRICT: AT: KUKATPALLY.
O.S.NO. 1473 OF 2022

BETWEEN:-
Mohd. Samiuddin @ Mohd Sameeuddin Safdar
Rep. By his GPA holder, Puskuri Venkateshwara Rao ....PLAINTIFF.
AND
Md.Gaffar Khan AND OTHERS. .....DEFENDENTS.

To
D1). Sri. Md. Gaffar Khan, S/o. Hyder Ali Khan, Aged 65 years, Occ: Business, R/o. BHEL Quarters, Ramchandrapuram, Hyderabad.
D2). Sri. Muvva Sathyanarayana, S/o. Venkateshwar Rao, Aged 45 Years, Occ: Business, R/o. MIG Quarters, HUDA Colony, Madeenaguda, Hyderabad.
D3). Sri. Varaprasad Rao, S/o. N.Subba Rao, Aged 63 Years, Occ Business, R/o. H.No. 28/121C, Allwin Colony, Miyapur, Hyderabad.
D4). Sri. V.Kanaka Raju, S/o. Late. Sri. Venkata Subba Raju, Aged 68 years, Occ: Business,R/o. MIG Quarters, HUDA Colony, Madeenaguda, Hyderabad.
D5). Sri. S.H. Maheshlal, S/o. S.P. Heeralal, Aged 40 years, Occ: Business, R/o. H.No. 4-6-197, Bollaram, Secunderabad.
D6). Sri. S.H.Kishan lal, S/o. S.P.Heeralal, Aged 56 Years, Occ: Business, H.No. 6-9-345/BA, Machabollaram, Secunderabad.
D7). Sri. S.H.Prakshlal, S/o.S.P. Heeralal, Aged 44 Years, Occ: Business, H.No. 1-2-94/A, Bollaram, Secunderabad.

Please take notice that the Plaintiff filed the above suit O.S. No. 519 of 2020 against Defendants for Perpetual Injunction. The said suit re-numbered as O.S. No. 1473 of 2022 and stands posted on 08-09-2023 for your appearance and W.S. Therefore, you should be present in person or through Advocate on the aforesaid date at 10-30 A.M. at Hon'ble I Additional Junior Civil Judge -Cum- Metropolitan Magistrate court at Kukatpally. Otherwise, you will be set exparte on the said day and the Suit will be decided on merits.

SCHEDULE OF PROPERTY
All that Piece and parcel of land in Plot No. 7 admeasuring 1100 Sq. Yards or 919.60 Sq. metres, in Survey No. 224, Situated at Near HIG (BHEL) in Block No.1 of Madeenaguda Village, Seri Lingampally Mandal and Municipality, Ranga Reddy District, and bounded by:- **North**: 30 Feet wide Road, **South** : 30 Feet wide Road, **East** : Plot No. 8, **West** : 40 Feet wide Road.

By Order of the Court.
M.NAVANEETHA RAO,
KOTILINGAM
Advocates,
O/at. Flat No. 202, Gokul enclave, Opp: Govt. Jr. College, Main Road, Kukatpally, Hyderabad - 500 072

IN THE COURT OF THE HON'BLEIX JUNIOR CIVIL-JUDGE:: CITY CIVIL COURTS ::AT: HYDERABAD
ORIGINAL SUIT NO.108 OF 2023
AND
IA. No. 55 of 2023
IN
ORIGINAL SUIT NO.108 OF 2023

Between:
Sri Uddaraju Rama Jogi Raju. ... Petitioner/Plaintiff
A N D
Sri Ashok Jaiswal alias Sri Mohammed Anwar and others. ... Respondents/Defendants

To,
The Respondents/Defendants No. 7, 9, 10, 11, 13, 14 & 15.
1. Sri S.V.Raghava Reddy, S/o. Sri S.Ramachandra Reddy, Aged about 49 years, Occupation: not mentioned by him in the Subject Suit Documents fabricated by him, R/o. Flat No.601, Veda Apartments, # 152/B, S.R. Nagar, Hyderabad - 500038. (Respondent/Defendant No.7)
2. Smt. Patnam Swapna, W/o. Sri Patnam Subba Rao, Aged about: 42 years, Occupation: Housewife, The Subject Suit Documents fabricated by him, R/o.H.No.13-6-460/36, Mahesh Nagar, Shivbhagh, Gudimalkapur,Hyderabad. (Respondent/Defendant No.9)
3. Sri. Sri Patnam Subba Rao, S/o. Sri Patnam Subbaiah, Aged about: 50 years, Occupation: Business, The Subject Suit Documents fabricated by him, R/o.H.No.13-6-460/36, Mahesh Nagar, Shivbhagh, Gudimalkapur, Hyderabad. ...(Respondent/Defendant No.10)
4. Sri. A. Yadagiri,S/o. Sri. Babaiah, Aged about 56 years, Occupation: Govt. Employee, R/o. H.No.13-6-438/3, Satyanarayana Colony, Gudimalkapur, Hyderabad, T.S. (Respondent/Defendant No.11)
5. Sri. M. Vidya Sagar, S/o. Late Sri. M. Ramchander, Aged about 49 years, Occupation: Advocate, R/o. H.No.13-6-616/1, Karwan, Hyderabad. (Respondent/Defendant No.13)
6. Sri. J. Ravinder, S/o. Sri. J. Kashiram, Aged about 49 years, Occ: Business, R/o.13-6-616/1, Karwan Hyderabad, T.S. (Respondent/Defendant No.14)
7.Sri. G Sudershan Yadav, S/o. Sri. G Satthaiah, Aged about 49 years, Occ: Business, R/o.13-6-250/3/17/2, Vishewshwar Nagar, Karwan, Hyderabad,T.S. (Respondent/Defendant No.15)

Please take notice that, the Petitioner/Plaintiff had filed the above suit for seeking perpetual injunction against you Respondents/Defendants and others. Hence you all are required to appear before the Hon'ble IX Junior Civil Judge Court, at City Civil Courts, Hyderabad, either in person or through an authorised Advocate, on 8th day of September 2023, at 10.30 a.m., as otherwise the said Suit and its Interlocutory Application would be adjudicated in accordance with law in your absence.

//BY ORDER OF THE HON'BLE IXJUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, HYDERABAD//
Sd/-
For M/s. **B.SHASHIDHAR,** Advocates.
COUNSEL FOR THE PETITIONER/PLAINTIF.

సెరినిటీ పాఠశాలలో ఘనంగా రాఖీ వేడుకలు



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాలిటీలోని సెరినిటీ పాఠశాలలో రాఖీ పండుగ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులు రాఖీ అక్షర రూపంలో నిలబడి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పండుగ అక్షర రూపంలో విద్యార్థులు ప్రదర్శించిన వేడుకలు పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ముఖ్య కార్యదర్శి నోముల వసంత పాఠశాల కరస్పాండెంట్ జంగారెడ్డి విద్యార్థులను అభినందించారు.

రక్షాబంధన్ వేడుకలో బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి ఓపెన్ జైల్లో బుధవారం రక్షాబంధన్ కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ కాప్రా, ఏఎస్‌రావు నగర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ హరీష్‌రెడ్డి జన్మదినం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని అభినందించారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎం. శ్రీదేవి ,స్నేహ, నిహారిక, శ్వేత ఖైదీలకు రాఖీలు కట్టారు. జీఎస్‌టీ కోఆర్డినేటర్ లయన్ సురేష్ కుమార్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి సిహెచ్ వరప్రసాద్, ఆర్సీ శ్రీనివాస రెడ్డి ,జెడ్సీ మనోజ్ కుమార్, రవికుమార్, లయన్ కృష్ణ ప్రసాద్, లయన్ ఇన్నారెడ్డి, తదితరులున్నారు.

'జిల్లాలకు పోరాటయోధుల పేర్లను పెట్టాలి'

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

మహా పోరాటయోధులు, మాజీ కేంద్ర మంత్రి పి.శివశంకర్, దళితనేత, మాజీ కేంద్ర మంత్రి జి.వెంకటస్వామి, తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ, బహుజన చక్ర వర్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ పేర్లను జిల్లాలకు నామ కరణం చేయాలని సౌత్ ఇండియన్ కాపు అసోషియేషన్ రాష్ట్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేసింది.ఈ మేరకు బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూపి.శివశంకర్ కేంద్ర న్యాయశాఖ మంత్రిగా అనేక సంస్కరణలు తెచ్చారని, ఆ సంస్కరణల ఫలితమే నేడు దళితులు, బల హీన వర్గాలకు చెందిన న్యాయవాదులు హైకోర్టు, సుప్రీంకోర్టులలో న్యాయమూర్తులు, ప్రధాన న్యాయమూర్తులుగా ఎంపిక అవుతు న్నారని, జి.వెంకటస్వామి కార్మికుల హక్కుల కోసం ఎన్నో పోరాటలు చేశారని గుర్తు చేశారు. తెలంగాణ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ రజాకారుల దౌర్జన్యాలను అడ్డుకున్నారని, భూస్వాములను ఎదిరించడమేకాక నిజాం పాలనను దడదడలాడించిన వీరనారి అని కొనియాడారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ తెలంగాణ మహా పోరాట వీరుడని తెలంగాణ ఆత్మ గౌరవానికి నిలువెత్తు నిదర్శనమని పేర్కొ న్నారు. సామాజిక న్యాయం కోసం పోరాట యోధుల పేర్లు జిల్లాలకు పెట్టి, ప్రజా యుద్ధ నౌక గద్దర్ కాంస్య విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల వేదిక నేత అంబేద్కర్, తెలంగాణ సామాజిక న్యాయ సాధన సమితి కార్యదర్శి విజయదేవి, తెలుగు సేన రాష్ట్ర అధికార ప్రతినిధి ఎం.సుస్మిత, రాష్ట్రబీసీ పోరాట సమితి నాయకులు సురేష్ పాల్గొన్నారు.

30 శాతం పీఆర్సీ పెంచడం పట్ల హర్షం వ్యక్తం

సాంస్కృతిక సారధి ఉద్యోగుల సంఘం

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ప్రభుత్వం తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులకు 30 శాతం పీఆర్సీ ప్రకటించడం పట్ల తెలంగాణ సాంస్కృతిక సారధి ఉద్యోగుల సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి యశ్‌పాల్ మాట్లాడుతూ తెలంగాణ సాం స్కృతిక సారధిలో పని చేస్తున్న ఉద్యోగులకు సీఎం కేసీఆర్ 30 శాతం పీఆర్సీ పెంచినందుకు తమ సారధి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలి పారు. రాష్ట్రం ఏర్పడడంలో కవులు, కళాకారులు ఎంతో కృషి చేశారని, డీపీఆర్ఓను అనుబంధం చేసి 583 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆదుకుందని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా 30 శాతం పిఆర్సీ పెంచి రూ.31 వేలకు పైగా వేతనం పెంచిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సారధి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అభినయ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కోదారి శ్రీను, అంబటి వెంకన్న, కోశాధికారి బి.చంద్రప్రకాష్, ప్రచార కార్యదర్శి విద్యానందచారి, దేవత సుధాకర్, శ్రీనివాస రాజు, బాలు నాయక్, మహిళా కార్యదర్శి జలజ, స్వప్న, అనూష తదితరులు పాల్గొన్నారు.

'కేసీఆర్ ప్రాణాలను లెక్క చేయకుండా రాష్ట్రాన్ని సాధించారు'



నవతెలంగాణ-ఘట్కేసర్

సీఎం కేసీఆర్ తన ప్రాణాలను సహితం లెక్కచేయకుండా ప్రత్యేక రాష్ట్రం సాధించారని, తొమ్మిదేండ్లలో దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు.

బుధవారం వడ్డెర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివ, వెంకటేష్ వివిధ గ్రామాల నుంచి దాదాపు 500 మంది అనుచరులతో కలిసి ఘట్కేసర్ పట్టణంలోని మైసమ్మ గుట్ట వద్ద మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ చేరారు. వారికి కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఖాళీ అయ్యాయని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధితో పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లోకి వలస వస్తున్నారని అన్నారు. తిరిగి మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందన్నారు. కేసీఆర్ హాట్రిక్ ముఖ్యమంత్రిగా రికార్డు సాధించనున్నారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిఎంఆర్ హెల్త్ సిటీ చైర్మన్ చామకూర భద్రారెడ్డి, మున్సిపాలిటీ చైర్ పర్సన్ ముల్లి పావని, వైస్ చైర్మెన్ పలుగుల మాధవరెడ్డి, బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు నాగులపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శి వన్నాల కొండల్ రెడ్డి, రైతు బంధు సమితి అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి, కౌన్సిలర్లు బండారి అంజనేయులు గౌడ్, బేతాల నర్సింగ్ రావు, కుతాడి రవీందర్, నాయకులు మేకల నర్సింగ్ రావు, వడిగెం వెంకటేష్ రావు, చిలుగూరి గోపాల్ రెడ్డి, వివిధ వడ్డెర సంఘం నాయకులు ఉన్నారు.

బీసీలలో ఆత్మ గౌరవాన్ని నింపింది కేసీఆరే

- రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మెన్ డాక్టర్ కృష్ణ మోహన్‌రావు
- బీసీలను అవమానిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం : వడ్డెర సంఘం



నవతెలంగాణ-ఉప్పల్

బీసీలలో ఆత్మగౌరవాన్ని నింపింది కేసీఆర్ అని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మెన్ డాక్టర్ కృష్ణ మోహన్‌రావు అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా బలహీన వర్గాల కుల భవనాలకు వేలాది కోట్ల విలువ చేసే ఖరీదైన స్థలాలను కేటాయించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. బుధవారం సంచార, వడ్డెర కులాల ఆత్మగౌరవ భవన నిర్మాణానికి భూమి పూజ, శిలా ఫలకానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీసీ వర్గాలలో అనైక్యత తెచ్చి చిచ్చు పెట్టే వ్యక్తుల ను ప్రోత్సహించరాదన్నారు. సీఎం కేసీఆర్ బలహీన వర్గాల ప్రగతికి ఎంతో కృషి చేస్తుంటే హర్షించాల్సింది పోయి, కొంత మంది అనుచిత వ్యాక్యలకు దిగడం తగదని సూచించారు. అలాంటి వికృత చేష్టలు ప్రతిష్టను దిగాజార్చుతాయే తప్పా.. ప్రయోజనం ఏమీ ఉండదని పేర్కొన్నారు.

అలాంటి వ్యక్తులతో అప్రమత్తతతో మెలగాలని కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ రంగానికి వార్షిక బడ్జెట్‌లో 40శాతం నిధులను కేటాయిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి పథకం పేద, దిగువ, మధ్య తరగతి ప్రజల శేయస్సును ఉదేశించి అమలులోకి తెచ్చారని చెప్పారు. ఇక్కడి సంక్షేమ పథకాలు "రోల్ మోడల్ స్కీం" లుగా దేశాన్ని ఆకర్షిస్తున్నాయని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే నెంబర్1 రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు.

బీసీల ఆత్మగౌరవాన్ని అవమానిస్తున్న ప్రభుత్వం : సంచార వడ్డెర సంఘం

ఉప్పల్ బాగాయత్ లేఔట్‌లో ప్రభు త్వం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వడ్డెర ఆత్మగౌరవ భవనం శంకుస్థాపనలో రసాభాసాగా మారింది. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా సంఘం నాయకు లు నినాదాలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీల ఆత్మగౌరవాన్ని అవమానిం చిందని బీసీల ఆత్మగౌరవ భవనాల శంకుస్థాపనకు రాష్ట్ర మంత్రులు ఎందుకు రాలేదని వారు ప్రశ్నించారు. దీంతో తోపులాట జరగడంతో పోలీసులు లాఠీచార్జ్ చేసి ఘర్షణ వాతావరణం లేకుండా చేశారు.

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

వచ్చే రెండు, మూడు నెలలు ముస్లింల, హిందువుల పండుగలు జాగ్రత్తగా జరుపుకోవాలని బోరబండ ఎస్సార్ నగర్ ఏసీపీ వై.వెంకటేశ్వర రావు అన్నారు. బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక నగర్ బోర బండ సైట్ త్రీలోని ప్రొఫెసర్ జయశంకర్ కమ్యూనిటీహాల్లో అన్ని బస్తీల నాయకులతో బుధవారం పీస్ కమిటీ సమావేశాన్ని బోరబండ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సార్‌నగర్ ఏసీపీ వై.వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడుతూ ప్రజలు బాగా ఇష్టపడే వినాయక చవితికి కుల మతాలకతీతంగా జరుపుకోవాలని సూచించారు. ఈ మధ్య ఈ ఏరియాల్లో గంజాయి తాగే వారు, బహిరంగంగా మద్యం సేవించేవారు, రాత్రిపూట తిరుగుతూ తాగి కొట్లాట వంటి కేసులు ఎక్కువగా వస్తున్నా యని, అవి జరగకుండా జగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలీసులుగా మేము పూర్తి గా మీకు అండగా ఉండి, మా వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమం ంలో అన్ని మత పెద్దలు, బస్తీ నాయకులు పాల్గొని పలు సమస్యలు తెలియజేశారు. వాటిని నివారించేందుకు తప్పకుండా చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు చెప్పారు. ఈ కార్యక్రమంలో బోరబండ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ భూపాల్ గౌడ్, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

దేశ విదేశాల్లో తెలంగాణ శాస్త్రీయ నృత్య సంగీతానికి ఆదరణ

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

దేశ విదేశాల్లో సైతం మన శాస్త్రీయ నృత్య సంగీతరీతులకు విశేష ఆధరణ లంభించడం మనందరికి గర్వకారణమని నవ్యనాటక సమితి అధ్యక్షులు ఆచార్య ఫణీంద్ర అన్నారు. ఈ మేరకు అబిడ్స్‌లోని తెలంగాణ సారస్వత్ పరిషత్లో నవ్యనాటక సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న 48వ జాతీయ స్థాయి నృత్యసంగీత పోటీలు నాలుగోరోజుకు చేరాయి. ఈ పోటీల్లో ఆంధ్రనాట్య గురువులు పద్మమోహన్ దెందులూరి, సునీల గొల్ల పూడి, మ్యాడం స్రవంతి మాట్లాడుతూ ఆలయ నర్తనం, ఆస్థాన నర్తనం, ప్రబంధ నర్తనం అనే మూడు రీతు లతో కూడిన ఆంధ్ర నాట్యం బహుళ ప్రజాధరణ పొందడం ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. ఆంధ్ర నాట్య ప్రాచుర్యానికి విశేషమైన కృషి చేసిన డా.నటరాజ రామకృష్ణ చిరస్మరణీయులని తెలిపారు. గౌరవ అతిథి డా. నండూరి విద్యారణ్యస్వామి మాట్లాడారు. సందర్భంగా పలువురు నాట్యగురువులను నవ్యనాట్యక సమితి ఆధ్వర్యంలో సత్కరించారు. నిత్సల సుధామాల ఈ కార్యక్రమానికి స్వాగతోపన్యాసం చేశారు. నృత్య గురువులు రేణుకా ప్రభాకర్, స్నేహ రాంచందర్, ఆర్.ఎన్. హాజరయ్యారు. సుధారాణి, సమితి అధ్యక్షులు విజయ్కుమార్, ఎం. లక్ష్మీ మానస, మధుమతి తదితరులు పాల్గొన్నారు.

ఓయూ నాన్ టీచింగ్ హెూమ్ పునః ప్రారంభం

మహిళ దినోత్సవం సందర్భంగా చీరల పంపిణీ



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని "నాన్ టీచింగ్‌హెూమ్ " రూ.24 లక్షల వ్యయంతో మరమ్మతులను బుధవారం ఓయూ వీసీ ప్రొ.రవీందర్, రిజిస్ట్రార్ ప్రొ.పప్పుల.లక్ష్మి నారాయణ చేతుల మీదుగా ప్రారంభించారు. 2వ,విడతలో కాంట్రాక్టు ఉద్యోగులకు ఈపి ఎఫ్ అమలు చేస్తామని, ఉద్యోగులకు క్రీడా సదుపాయాల కల్పన కోసం కృషి చేస్తానని తెలిపారు. ఓయూ యూజీసీ డిన్ ప్రొ. మల్లేశం, ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొ. శ్రీరామ్ వెంకటేష్, డైరెక్టర్ ప్రొ.మంగునాయక్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తుంటియా అధ్యక్షులు జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ నాన్ టీచింగ్ హెూమ్‌ని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగుల అందరికీ అనువుగా తయారు చేస్తున్నామని, శారీరక దేహదారుడ్యం కోసం షటిల్ కోర్టులు, ఇండోర్ గేమ్స్ మొద లు పెడుతున్నామన్నారు. రక్షాబంధన్ సందర్భంగా ఉద్యోగ మహిళ ఉద్యోగులకు చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మూడు బోధనేతర ఉద్యోగ సంఘాల ప్రతినిధులు నాయకులు రవి, నాగరాజారావు, ఎస్.విజయ్ కుమార్, శివశంకర్, అక్బర్ బెగ్, శంకర్ నాయక్ భీమయ్య, అశోక్ కుమార్,భూమరావు, ఉద్యోగులు భారీగా పాల్గొన్నారు.

ఘనంగా ఇంజినీరింగ్ కళాశాలలో ఒరియంటేషన్



నవతెలంగాణ-ఓయూ

ఓయూ ఇంజనీరింగ్ కళాశాలలో బీఈ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు ఓరియెంటేషన్ కార్యక్రమన్ని బుధవారం ఓయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలోఓయూ వీసీ ప్రొ.రవీందర్, రిజిస్ట్రార్ ప్రొ.పి. లక్ష్మీనారాయణ, ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ శ్రీరాం వెంకటేష్, వివిధ కంపెనీలు సీఈవోలు, ఇంజనీరింగ్ ఏడు డిపార్టుమెంట్‌ల నూతన విద్యా ర్థులు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నూతన విద్యార్థులకు కళాశాల తెలిపి వారి మధ్యలో సఖ్యత పెంచటానికి ఈ ఓరియెంటెషన్ ప్రోగ్రాం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులకు సెప్టెంబర్ 8 వరకు ఇండక్షన్ ప్రోగ్రాం లో భాగంగా చదువుతో పాటుగా విద్యార్థులకు హ్యూమన్ వాల్యూస్‌పై వక్తలతో క్లాస్‌లు ఇప్పించి మంచి భావి భారత పౌరులుగా తయారు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంట్రీహెడ్ ఐటీ సీనియర్ మేనేజింగ్ డైరెక్టర్ రమేష్ కాజా, సోలిస్ ఫౌండర్ సీఈఓ సాయి గూడవేల్లిలు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.పి. చంద్రశేఖర్,వివిధ విభాగల హెడ్స్, డైరెక్టర్స్, అధ్యాపకులు, విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉప్పల్ బీజేపీ సీటును ప్రభాకర్‌కు ఇస్తే గెలుపు సునాయాసం

నవతెలంగాణ-ఓయూ

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గం నుంచి బీజేపీ నుంచి పోటీ చేసే అవకాశం ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ఎస్ ఎస్ ప్రభాకరికే కేటాయిస్తే గెలుపు నల్లేరుపై నడకేనని హబ్సిగూడ డివిజన్ అధ్యక్షుడు కక్కిరేణి హరీష్ ప్రధాన కార్యదర్శులు చెల్లోజు ఎల్లాచారి, చింతకింది ప్రవీణ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత విద్యావంతుడు, మేధావి అయిన ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్‌కి మళ్లీ బీజేకీ టికెట్ ఇస్తేనే సముచితంగా ఉంటుందనేది ఉప్పల్ నియోజకవర్గ బిజెపి శ్రేణుల అభిమతమ న్నారు.

ఉమ్మడి ఆంధ్ర ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు పరిపాలించిన సమయంలో ఉప్పల్ నియో జకవర్గంలో బిజెపిని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దింది ప్రభాకర్ అని తెలిపారు. ముఖ్యంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని ఒప్పించి ఉప్పలు వందల కోట్ల కేంద్ర నిధులు మంజూరు చేయించి ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టును తీసుకొచ్చారని గుర్తు చేశారు.

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- వికేఎస్ షరణ్యా ఆర్జ్ ఫౌండేషన్..



నవతెలంగాణ-బంజారాహిల్స్

వివిధ రకాల వ్యాధులు ప్రత్యేకంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వారికి వికేఎస్ శరణ్య ఆర్జీ ఫౌండేషన్లు సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని రెహమాన్ డాక్టర్ ఫరిదాలు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పంజాగుట్ట లోని వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు కరోనా సమయంలో ప్రతి ఆస్పత్రికి వంట బెడ్ షీట్లు, పండ్లు ఆహార పొట్లాలు అందజేశారని, రోగి సహాయకులకు ప్రత్యేక వైద్య శిబిరాలలో వైద్య పరీక్షలుఉచితంగా నిర్వహించి వారికి అవగాహన కల్పించామన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో వీకేఎస్ ఫౌండేషన్, యువతకు ప్రత్యేకంగా ఎంప్లాయిమెంట్ అందించే వివిధ కార్యక లాపాలను ప్రారంభించనున్నారని, ప్రత్యేకంగా క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు ఈ వైద్య శిబిరంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రజలు ఈ.నెం న9769228347 సంప్రదించి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎమ్మెల్యే మూఠా గోపాల్‌ను కలిసిన బీఆర్ఎస్ నేతలు



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

ముషీరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ముఠా గోపాల్ నియమితులైె సందర్భంగా బుధవారం బీఆర్ఎస్ నాయకులు ప్రేమ్‌కుమార్ దూత్, ఎండి సల్మాన్, ఎండీ.జీలానీ, ఎండి.అఖిల్, యాసీన్‌లు ఎమ్మెల్యే నివాసంలో కలిసి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

పనులు వేగవంతంగా పూర్తి చేయాలి



కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్

నవతెలంగాణ-ముషీరాబాద్

బస్తీల్లో ఏర్పాటు చేస్తున్న శాబాద్ బండల పనులు వేగవంతంగా పూర్తి చేయాలి అని కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ అన్నారు. బుధవారం, సబర్మతి నగర్ బస్తీ లో జరుగుతున్న పనులను అసిస్టెంట్ ఇంజినీర్ సలామ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేష్‌లతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలుగు నెలలు పూర్తి కావస్తున్న ఇప్పటివరకు శాబాద్ బండల ఏర్పాటు పనులు పూర్తి కాకపోవడంతో ఇంజినీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి బస్తీలో ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా త్వరగతిన పూర్తి చేసి స్థానికుల అందుబాటులోకి తేవాలని సూచిం చారు. కార్యక్రమంలో బీజేపీడివిజన్ అధ్యక్షులు రత్న సాయిచంద్, ఎం.ఉమేష్,సత్తిరెడ్డి, ప్రకాష్ యాదవ్, దొనేటి సత్యం, అరుణ్ కుమార్, రవీందర్‌గౌడ్ బస్తీవాసులు పాల్గొన్నారు.

డ్రయినేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తాం

ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలో డ్రయినేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. నియోజకవర్గంలోని అడిక్‌మెట్ డివిజన్ లక్ష్మమ్మ పార్కు, రాంనగర్ గుండు మెయిన్ రోడ్డులో డ్రయినేజీ పైపులైన్ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో డ్రయినేజీ సమస్య తీవ్రంగా ఉందని, దీని స్థానంలో నూతన పైప్‌లైన్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులు త్వరగా జరుగుతున్నాయనితెలిపారు.ఈకార్యక్రమంలో యువ నాయకులు ముఠాజైసింహ, మచ్చకుర్తి ప్రభాకర్, డివిజన్ అధ్యక్షులు బల్ల శ్రీనివాస్ రెడ్డి, సురేం దర్, ఖదీర్ ,బొట్టు శీను, గురుదీప్ సింగ్, గోపి, హరీష్, నాగులు, ప్రవీణ్, నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల బరిలో జాన్ బాబు



నవతెలంగాణ-కంటోన్మెంట్

త్వరలో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున తాను పోటీలో ఉండబోతున్నానని ఆ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ మామిడిగళ్ల జాన్ బాబుతెలిపారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్టానం పెద్దల సూచనతోనే తాను కంటోన్మెంట్ అభ్యర్థిత్వానికి దరఖాస్తు చేశానని, 40 ఏళ్లుగా విద్యార్థి నాయకుడిగా, యువజన కాంగ్రెస్‌లోనూ, అనుబంధ కార్మిక విభాగం ఐఎన్‌టీయూసీలో పనిచేశానన్నారు. కంటోన్మెంట్‌కు నిధుల కేటాయింపు విషయంలో ఒకరిపై ఒకరు విమర్శలు తప్ప బీజేపీ, బీఆర్ఎస్‌లు ఒరగబెట్టిందేమీ లేదన్నారు.

మహిళ అభ్యున్నతికి కృషి చేసింది కాంగ్రెస్సే



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఖైరతాబాద్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌ల వారీగా మహిళా నాయకురాలను నియమిస్తూ గాంధీభవన్‌లో బుధవారం ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్ అధ్యక్షతన తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్య క్షురాలు మొగిలి సునీతారావుతో కలిసి నియామక పత్రాలను అందజేశారు. ఖైరతాబాద్ నియోజకవర్గం ఉప అధ్యక్షురాలుగా పి విజయలక్ష్మిఖైరతాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శ్రీదేవిలను, బంజారాహిల్స్ డివిజన్ మాధురి, హిమాయత్ నగర్ డివిజన్ బి.కమల,సోమాజిగూడ డివిజన్‌కు కన్యాకుమారి, ఖైరతాబాద్ డివిజన్ పార్వతి, బి-బ్లాక్ కె.ప్రియాంకలను నియమించారు.

శ్రీవారిని దర్శించుకున్న డిప్యూటీ మేయర్



నవతెలంగాణ-ఓయూ

కలియుగ వైకుంఠం అనబడే తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని, అలివేలు మంగమ్మ అమ్మవారికి కుటుంబసమే తంగా ప్రత్యేక దర్శనం చేసుకున్న గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ దంపతులు మోతె శ్రీలతశోభన్ రెడ్డి, , బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతెశోభన్‌రెడ్డి దర్శించుకున్నారు. సీఎం కేసిఆర్ కుటుంబసభ్యుల పేర్ల మీద ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్రంలో మూడో సారి కేసిఆర్ అధికారంలోకి రావాలని, అటు దేశ రాజకీయాల్లో బీఆర్ఎస్ జెండా ఎగురావేయాలని కోరుకునట్టు ఆమె చెప్పారు.

విద్యార్థులకు రాఖీలు కట్టిన కార్పొరేటర్ దీపిక



నవ తెలంగాణ-కంటోన్మెంట్

మారేడపల్లి కింబు చిల్డ్రన్స్ స్కూల్లో బుధవారం రక్షాబంధన్ కార్యక్రమం ఘ నంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ దీపిక ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు రాఖీలను కట్టారు అంతకుముందు మారేడపల్లి బ్రహ్మకుమారి మఠంలో జరిగిన కార్యక్రమానికి కార్పొరేటర్ దీపిక హాజరై రాఖీలు కట్టారు

సీపీఆర్‌తో ప్రాణాలు కాపాడిన ట్రాఫిక్ అదనపు కమిషనర్



నవతెలంగాణ-బేగంపేట

బేగంపేట హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వద్ద గుండెపోటు వచ్చి కింద పడిన వ్యక్తికి ఉత్తర మండల ట్రాఫిక్ అదనపు కమిషనర్ మధుసూదన్‌రెడ్డి సీపీఆర్ (హృదయ శ్వాస పునరుజ్జీవనం) చేసి ప్రాణాలు కాపాడారు. దాదాపు పది నిమిషాల పాటు సీపీఆర్ చేసి హృదయ శ్వాసను మెరుగుపరిచి ప్రాథమిక చికిత్స ద్వారా ఆయన ప్రాణాన్ని రక్షించారు. వెంటనే అంబులెన్స్ ద్వారా హుటాహుటిన ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సకాలంలో వ్యక్తి ప్రాణాలను కాపాడిన మధుసూదన్‌రెడ్డిని పలువురు అభినందించారు.



మూడు సంవత్సరాలుగా పరారీలో ఉన్న బోరబండ నివాసి మహమ్మద్ ఫయాజ్‌ను బుధవారం నాంపల్లి ఫోక్సుకోర్టులో హాజరు పర్చినట్లు సీఐ కెరవికుమార్ తెలిపారు. అనంతరం కోర్టు తీర్పు అనంతరం చంచల్‌గూడజైలు రిమాండ్‌కు తరలించినట్లు తెలియజేశారు.

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

నవతెలంగాణ

ఉపాధ్యాయుల బదిలీలపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన హైకోర్టు

తెలంగాణ రాష్ట్ర స్పౌజ్ ఫోరమ్ అధ్యక్షులు వివేక్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఉపాధ్యాయుల బదిలీల కేస్‌లో ఉన్న స్టేను తొలగిస్తూ హైకోర్ట్ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందని తెలంగాణ రాష్ట్ర స్పౌజ్ ఫోరమ్ అధ్యక్షులు వివేక్, నాయకులు నరేష్, జైపాల్ రెడ్డి, వారణాసి శివశంకర్ తెలిపారు.బుధవారం హైకోర్టులో బదిలీల కేస్ లో జరిగిన సుదీర్ఘ వాదనలలో ఉపాధ్యాయ బదిలీల కోసం జారీ చేసిన జీవో 5 చట్టబద్దత, యూనియన్ నాయకులకు, స్పౌస్ లకు ఇస్తున్న స్పెషల్ పాయింట్స్ విషయంపై వాదనలు జరిగాయన్నారు. తెలంగాణ ఎడ్యుకేషన్ యాక్ట్ 1982 సెక్షన్స్ 78, 99 ప్రకారం జీవో జారీ చేయడం, సరైన పద్ధతిలో జరగలేదని, చట్టవిరుద్ధమని, పిటిషనర్ తరపున చిక్కుడు ప్రభాకర్, పీవీ.కృష్ణయ్య వాదించారని వారు పేర్కొన్నారు.ప్రభుత్వం తరపున అడిషనల్ అడ్వకేట్ జనరల్ జీవో 5ను చట్టసభలలో ఆమోదించడం జరిగిందని తెలిపారు.యూనియన్ నాయకులకు ఇస్తున్న పాయింట్స్ విషయంలో పిటిషనర్ తరపున అడ్వకేట్ పీవీ.కృష్ణయ్య వాదిస్తూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ముగ్గురు ఎమ్మెల్సీలు ఉండగా మరల యూనియన్ నాయకులకు పాయింట్స్ ఇవ్వడాన్ని వ్యతిరేకించారని తెలిపారు.స్పౌజ్ పాయింట్స్ విషయంలో ఇంప్లీడ్ పిటిషనర్ ల తరపున సీనియర్ అడ్వకేట్ సురేందర్ రావు వాదిస్తూ ఉద్యోగ ఉపాధ్యాయ దంపతులను ఒకే దగ్గర నివసించే సౌలభ్యం కోసమే పాయింట్స్ ఇస్తున్నారని, ఇది ఈసారి మాత్రమే కాదు గతంలో జరిగిన బదిలీలలో ఇచ్చారని కోర్ట్ కు తెలిపారు. వాదనలు విన్న చీఫ్ జస్టిస్ ఆలోక్ ఆరాధే, జస్టిస్



వినోద్ కుమార్ లతో కూడిన ధర్మాసనం ఉపాధ్యాయ బదిలీలపై ఉన్న స్టేను తొలగిస్తూ, యూనియన్ నాయకులకు ఇస్తున్న స్పెషల్ పాయింట్స్ తొలగించి, ఉపాధ్యాయుల దంపతులకు ఇస్తున్న స్పౌస్ పాయింట్స్ కొనసాగిస్తూ, తుది తీర్పుకు లోబడి బదిలీలు చేపట్టవచ్చని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారని వారు తెలిపారు.

కృష్ణ స్వామి విగ్రహం ఏర్పాటుకు చొరవ తీసుకోవాలి

పుట్టి యాదగిరి ముదిరాజ్



నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట నియోజక డివిజన్ పరిధిలో చే.నెంబర్ ఫ్లై ఓవర్ కింద చౌరస్తాలో కృష్ణ స్వామి ముదిరాజ్ విగ్రహం ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని తెలంగాణ ముదిరాజ్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి యాదగిరి ముదిరాజ్ ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేశారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వర లోనే నగర మొదటి మేయర్ కృష్ణస్వామి ముదిరాజ్ విగ్రహం ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటానని తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన సలహాదారు తూర్పు రామచంద్ర ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు ముదిరాజ్, జెయింట్ సెక్రెటరీ అనంతయ్య ముదిరాజ్ అనంతయ్య ముదిరాజ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మహేష్ ముదిరాజ్, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల సత్యనారాయణ ముదిరాజ్, గ్రేటర్ మహిళా అధ్యక్షురాలు రమా ముదిరాజ్, మిత్రులు పడకండి బ్రహ్మాచారి, తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ స్పీకర్ పద్మారావుకు ఘన సన్మానం



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

తెలంగాణ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ టి.పద్మారావును ఈఆర్ఎస్ నాయకులు ప్రేమ్‌కుమార్ దూత్, గోషామహల్ నియోజకవర్గం నాయకులుఎండీ సల్మాన్, ఎండీ జిలానీ, ఎండి ఒబైద్ తదితరులు ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన శాలువాతో ఘనంగా సన్మానించారు.

వట్టే జానయ్యపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

మంత్రి జగదీశ్వర్ రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలి

బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అరుణ క్వీన్




నవతెలంగాణ-హిమాయత్ నగర్

నల్గొండ జిల్లా డీసీఎం చైర్మెన్ వట్టే జానయ్య యాదవ్ పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అరుణ క్వీన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల మద్దతుతో రాజకీయంగా ఎదుగుతున్న వట్టే జానయ్య యాదవ్‌ను రాజకీయంగా అడగదొక్కేందుకు మంత్రి జగదీశ్వర్ రెడ్డి 73 కేసులను పెట్టించి వేధిస్తున్నాడని తీవ్రంగా ఆరోపించారు. సొంత బీఆర్ఎస్ పార్టీకి చెందిన జాన య్యను ఎమ్మెల్యేగా పోటీ చేయకుండా పీడీయాక్ట్ ద్వారా జైల్లో పెట్టించాలని చూస్తున్నారని ఆమె ఆరోపిం చారు.ఈ మేరకు బుధవారం బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అరుణ క్వీన్ మాట్లాడుతూ మంత్రి అవినీతిని ప్రశ్నిస్తున్నందుకు జానయ్యపై అక్రమ కేసులు మోపుతున్నారని, బీసీ సామాజిక వర్గానికి చెందిన జానయ్యను అగ్రవర్ణానికి చెందిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఆయనను అడ్డు తొలగించుకునేందుకు చేస్తున్న అక్రమాలను తిప్పికొట్టాలన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ కలగజేసుకుని 24 గంటల్లో కేసులన్నీ ఎత్తివేసి జగదీశ్వర్ రెడ్డిని మంత్రి పదవి నుండి తప్పించి పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే సెక్రటేరియట్, అసెంబ్లీ, ప్రగతి భవన్ లను ముట్టడి స్తామని ఆమె హెచ్చరించారు.ఈ సమావేశంలో పార్టీ అధికార ప్రతినిధి జక్కని సంజయ్ కుమార్, కోశాధికారి ఎల్లన్న పాల్గొన్నారు.

గ్యాస్ సిలీండర్‌ను రూ.500లకే ప్రజలకు సరఫరా చేయాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్

నవతెలంగాణ-హిమాయత్ నగర్



కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అబద్దాలు చెప్పటంలోను, మోసం చేయటంలోనూ ప్రపంచంలోని హిట్ల ర్‌ను అధిగమించిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్ బుధవారం ఒక ప్రకటనలో విమర్శిం చారు.పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరిగినప్పుడు ఆ ధరల పెరుగుదలతో కేంద్ర ప్రభుత్వానికి సంబంధం లేదని కేవలం ఆయిల్ కంపెనీలు మాత్రమే స్వతం త్రంగా నిర్ణయం తీసుకుంటాయని ధరలు పెరిగిన ప్రతిసారి కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తుందని, ఇలాంటి నిర్ణయాలలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోలేదని మోడీ ప్రకటించాడు.కానీ నేడు గ్యాస్ సిలీండర్‌పై రూ.200లు తగ్గిస్తానని మోడీ నాయకత్వంలోని బిజె పి ప్రభుత్వం నిర్ణయించి ప్రకటించ టంలో నిజాయితీ ఎంత అని ప్రశ్నిం చారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మోసాలు చేయటం మానుకొని కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం వంట గ్యాస్ సిలీండర్‌ను రూ.500లకే ప్రజలకు పంపిణీ చేస్తున్నట్లు అదే తరహాలో కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలీండర్‌ను రూ.500 లకే దేశ ప్రజలందరికి అందించాలని డిమాండ్ చేశారు.కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యమైన వంట గ్యాస్ ధరలు దేశంలో బిజెపి ప్రభుత్వానికి ఎం దుకు సాధ్యం కాదని ఆయన ప్రశ్నించారు.మోడీ నాయ కత్వంలోని బిజెపి చేస్తున్న మోసాలను దోపిడీని ప్రజలు ఇంకేమాత్రం సహించరని తిరుగుబాటు చేయటానికి సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు.

రెండవ ఏఎన్ఎంలపై డీఎం అండ్ హెచ్ఓల వేధింపులు ఆపాలి

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు ప్రభుత్వం కుటిల నీతితో వ్యవహరిస్తున్నదని,, తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి గత 15 రోజులుగా సమ్మె నిర్వ హిస్తున్న రెండవ ఏఎన్ఎం లను జిల్లాలో ఉన్న డి అండ్ అండ్ హెచ్ ఓ అధికారులు వేధింపులకు గురి చేసి వారితో సమ్మె విరమింప చేసేందుకు ప్రయత్నిం చటం అన్యాయమని ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ విమర్శించారు. రెండవ సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వ ద్వంద నీతిని వ్యతిరేకిస్తూ నేడు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఒకవైపు చర్చలు జరుపుతూనే మరొకవైపు జిల్లాలలో ఏఎన్ఎం లకు షోకాస్ నోటీసులు పంపించి భయ పెట్టేందుకు ప్రయత్నిస్తున్నదని వారు తెలియజేశారు. ఏఎన్ఎంలు ప్రభుత్వం ముందు ఉంచిన డిమాండ్లపై స్పష్టమైన హామీ ఇవ్వకుండా కిందిస్థాయి అధికారులు ఏఎన్ఎంలను భయపెట్టేందుకు ప్రయత్నించడం అన్యాయమని తద్వారా సిబ్బంది తిరుగుబాటుకు దిగితే దానికి రాష్ట్ర ప్రభుత్వమే కారణం అవుతుందని వారు హెచ్చరించారు.కవ్వింపు చర్యలను మానుకొని న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేని పక్షం లో సమ్మెను మరింత ఉధృతం చేయనున్నట్లు వారు తెలియజేశారు.నేడు రాష్ట్రంలోని అనేక జిల్లాలలో ఏఎన్ఎంలకు షోకాజు నోటీసులు పేరుతో బెదిరిం పులకు గురి చేయడం తగదని వారు వివరించారు.

స్థానిక అభ్యర్థి ద్వారానే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం : అడ్వకేట్ నరేష్

నవతెలంగాణ-ఓయూ



స్థానిక అభ్యర్థి ద్వారానే అభివృద్ధి సాధ్యమని అడ్వకేట్ నరేష్ అన్నారు. బుధవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మేధావి, విద్యావంతులు డాక్టర్ మెతుకు ఆనంద్ వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా ఉంటూ, నిరంతరం వికారాబాద్ నియోజకవర్గ అభి వృద్ధికై పటుపడుతున్నారు. నియోజక వర్గానికి అనేక నిధులను సమకూరుస్తున్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కి అత్యంత విశ్వాసనియ పాత్రునిగా ఉంటూ బీఆర్ ఎస్ పార్టీని నియోజకవర్గంలో బలో పేతానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ లా విద్యార్థులు అశోక్, ఇఫ్తేకర్ సాహెబ్, సుధాకర్ యాదవ్, స్వామిగౌడ్ పాల్గొన్నారు.

మంత్రి జగదీశ్‌రెడ్డిపై అసత్య ఆరోపణలు మానాలి

టీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు నల్గొండ అంజి

నవతెలంగాణ-ఓయూ



బహుజన వాదం పేరుతో మంత్రి జగదీశ్వర్‌రెడ్డిపై జానయ్య అసత్య ఆరోపణలు చేయడాన్ని తెలంగాణ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నల్గొండ అంజి తీవ్రంగా ఖండించారు. జగదీశ్వర్ రెడ్డి సూర్యాపేట జిల్లాను ఎంతగా అభివృద్ధి చేశారో అక్కడి ప్రజలే చెప్తారన్నారు. ఆయన ఉన్నతిని తట్టుకోలేకనే జగదీశ్వర్‌రెడ్డిపై జానయ్యఆయన కుటుంబ సభ్యులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. సూర్యాపేట మున్సి పల్ చైర్మన్ జన రల్‌లో ఉన్న ఒక ఎస్సీకి అవకాశం ఇచ్చి గెలిపించారని గుర్తు చేశారు. సూర్యా పేటను అభివృద్ధి చేసిన ఘనత జగదీశ్వర్ రెడ్డికే చెల్లుతుందని, అది ప్రజలే చెప్తార న్నారు. కొంతమంది కుట్రదారులతో కలిసి జానయ్య మంత్రిపై అసత్య ఆరోపణలు చేయడంసిగ్గుచేటన్నారు.ఆరోపణలుచేయడం మానాలని జానయ్యకు సూచించారు.

డబుల్ బెడ్రూంలో అసలైన వారికి అన్యాయం

కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్

నవతెలంగాణ-బంజారాహిల్స్



డబుల్ బెడ్ రూమ్‌ల కేటాయింపులలో అసలైన వారికి అన్యాయం జరుగుతుందని నగరమేయర్ గద్వాల్ విజయలక్ష్మిని జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ కలిసి విన్నవించుకున్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గానికి 500 మందికి ఇండ్లు మంజూరు కాగా తన డివిజన్ పరిధిలోచాలా మందికి నివాసం ఉన్న వారికే వస్తున్నాయనే సమాచారం ఉందని ఆమెకు తెలిపారు. గతంలో కలెక్టర్ ఆఫీ సులో ఈ విషయంపై గురించి విచారణ చేపట్టి అసలైన వారికి చూడాలని బీఆర్ ఎస్ కార్యకర్తలు, ఉద్యమకారులు, పేదలు సొంత ఇండ్లు లేక కిరాయి ఇళ్లల్లో నివాస ముంటున్న వారికి న్యాయం చేయాలని వినతిపత్రం అందించారు. దీనికి సాను కూలంగా స్పందించి ప్రత్యేక విచారణ చేపడతామని హామీ ఇచ్చారనీ తెలిపారు.



ఉత్సవాల పేరుతో రాజకీయాలొద్దు

నవతెలంగాణ-బంజారాహిల్స్

గణేష్ ఉత్సవాల పేరుతో రాజకీ యాలు చేయవద్దని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ సమావేశంలో కమిటీ ప్రతినిధులు అభిప్రాయాన్ని ప్రకటిం చారు. బుధవారం బంజరాహిల్స్ రోడ్ నెంబర్ 12 లోని సీతారాం హోటల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉత్సవ సమితి కమిటీ సభ్యులు కన్వీనర్ పల్లపు గోవర్ధన్ రాజ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కమిటీల ద్వారా భాగ్యనగర్ గణేష్ ఉత్సవాలను ఘ నంగా నిర్వహిస్తున్నామని. రాజకీయ నాయ కులు గణేష్ ఉత్సవాలను పార్టీల పేరుతో విడదీయవద్దని గణేష్ పండగ జరుపు కునేది ఐక్యతకు మారుపేరుగా అందరూ కలిసి జరుపుకునేదన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ఉత్సవాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

ఎమ్మెల్యే చేశాం..విమర్శలెందుకు

నియోజకవర్గ తెలంగాణ ఉద్యమకారులు

నవతెలంగాణ-బంజారాహిల్స్



ఓడిన మీకు గెల్చే అవకాశం సీఎం కెసిఆర్ ఇచ్చారని అలాంటి కేసీఆర్ పైనే విమర్శలు చేయడం సరికాదని ఉప్పల్ నియోజకవర్గ తెలంగాణ ఉద్యమకా రులు ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఓడిపోయిన బేతిని ఎమ్మెల్యే గెలిపించిన ఉద్యమ నాయకులను విమర్శించడం తగదని హితవు పలికారు. బొంతు రామ్మోహన్‌ను మేయర్ చేసి ఆయన భార్యను కార్పొరేటర్‌గా

రాఖీ సోదరభావాన్ని పెంపొందిస్తుంది



•పలు స్కూళ్లల్లో ఘనంగా రక్షా బంధన్

నవతెలంగాణ - ధూల్ పేట్

రాఖీ పండగ సోదరభావాన్ని పెంపొందిస్తుందని ప్రధాన ఉపాధ్యాయులు సంతోష్ కుమార్ అన్నారు. రాఖీ పండుగ సందర్భంగా పయనీర్ బజార్ పాఠశాలలో సామూహిక రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. దీంట్లో విద్యార్థులు ఎంతో చురుగ్గా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..సోదరభావంతో మెలగడం మన భారతదేశంలో తరతరాల నుండి వస్తున్నదని తెలిపారు. తర్వాత విద్యార్థులచే నీవు నాకు రక్ష, నేను నీకు రక్ష మనమందరం దేశానికి రక్ష అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై.సుజాత, జి.బ్లాండిన తదితరులు పాల్గొన్నారు.

కిండర్ క్లే స్కూల్‌లో రక్షా బంధన్ వేడుకలు

చైతన్య పురి పోలీసులకు రాఖీ కట్టిన విద్యార్థులు

చైతన్యపురి :

చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలోని కిండర్ క్లే స్కూల్‌లో బుధవారం రక్షా బంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్యపురి పోలీస్ స్టేషన్ సిబ్బందిని స్కూల్ యాజమాన్యం ఆహ్వానించారు. స్టేషన్ సిబ్బందికి స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, రాఖీలు కట్టి, తిలకం పెట్టి, హారతి ఇచ్చారు. అనంతరం స్టేషన్ సిబ్బంది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు స్వీట్ బాక్స్‌లు ఇచ్చారు. అనంతరం కరస్పాండెంట్ సునీల్ మొర, రజిత మొరలు మాట్లాడుతూ తోబొట్టువులకు రక్షణగా జరుపుకునే వేడుక రక్షా బంధన్ అని అన్నారు. ప్రతి విద్యార్థి తోటి విద్యార్థినులకు రక్షణగా ఉండాలని సూచించారు. ఈ వేడుకల్లో చైతన్యపురి ఇన్‌స్పెక్టర్ నాగార్జున, సబ్ ఇన్‌స్పెక్టర్స్, స్టేషన్ సిబ్బంది, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



లార్డ్స్ హైస్కూల్లో ..

మీర్ పేట్ :

జిల్లెలగూడలో లార్డ్స్ హై స్కూల్‌లో బుధవారం రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారి బాలబాలికలు రంగురంగుల రాఖీలు కట్టి పండుగ యొక్క ప్రత్యేకతను చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సిద్ధాల బీరప్ప ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నా చెల్లెళ్ల, అక్కా తమ్ముళ్ల మధ్య గల అనుబంధానికి తరతరాలుగా రక్షా బంధన్ పర్వదినం నిదర్శనంగా నిలుస్తోందని తెలిపారు. తమ సోదరుల చేతులకు రాఖీలను కట్టి క్షేమాభివృద్ధిని అక్కా చెల్లెళ్ల కోరుకుంటారని తెలిపారు. ఈ రాఖీ వారి ప్రేమానుబంధానికి సూచికగా జరుపుకునే పండుగ అని అన్నారు. తమ సోదరీలకు అన్నాతమ్ముళ్లూ బహుమతులు ఇచ్చి సంతోషపరచడం ఆనవాయితీగా వస్తుందని వివరించారు. అంతే కాకుండా తమ సోదరీలకు ఏ కష్టం వచ్చినా ఆదుకోవడానికి సిద్ధంగా ఉండాలని అన్నాతమ్ముళ్లు పండగ సందర్భంగా గుర్తుచేసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ సిద్ధాల శ్రీలత, డీన్ సతీష్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



రక్షా బంధన్ కానుకగా తగ్గిన గ్యాస్ ధర

• అందెల శ్రీరాములు యాదవ్

నవతెలంగాణ- బడంగ్ పేట్

ప్రధాని నరేంద్ర మోడీ వంట గ్యాస్ సిలిండర్‌పై రూ.200, ఉజ్వల యోజన కనెక్షన్‌పై రూ.400 తగ్గించి..మహిళలకు రక్ష బంధన్ కానుక ఇచ్చారని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బడంగ్‌పేట్ చౌరస్తాలో మహిళలతో కలిసి ప్రధాని నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014 కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి పాత వాటికి తోడుగా తొమ్మిది కోట్ల పైచిలుకు కొత్త కనెక్షన్లు ఇచ్చి, బుక్ చేసిన వెంటనే సిలిండర్ ఇస్తున్న ఘనత మోడీ సర్కార్‌కే దక్కుతుందన్నారు. కేంద్రం ప్రజల అభివృద్ధికి పాటుపడుతుంటే.. రాష్ట్ర ప్రభుత్వం దిక్కుమాలిన మద్యం పాలసీని తీసుకువచ్చి మద్యం అమ్మకాలు జరుపుతూ ప్రజలను ఆర్థికంగా, ఆరోగ్యపరంగా లూటీ చేస్తుందని విమర్శించారు. రూ.10, 20 సిలిండర్ ధర పెరిగితేనే కట్టెల మోపుతో నిరసన తెలిపిన రాష్ట్ర మంత్రి సబితా ఇంద్రారెడ్డి.. పేద మహిళల పాలిట శాపంగా మారిన మద్యం అమ్మకాలపై ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ధనాపేక్ష తప్ప, పేదల సంక్షేమం పట్టదని మండి పడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదింపడానికి మహిళలు సమాయత్తమవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సామ సంజీవరెడ్డి, గుర్రం మల్లారెడ్డి, ఏనుగు రామ్ రెడ్డి, గడ్డం వెంకటేష్, కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి, గడ్డం లక్ష్మారెడ్డి, గూడెపు ఇంద్రసేన, రామిడి మాధురి వీరకర్ణ రెడ్డి, జెనిగ పద్మ ఐలయ్య, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గౌర రమాదేవి శ్రీనివాస్, నాయకులు జోరాల ప్రభాకర్, బీజేవైఎం.అధ్యక్షులు ఆర్. రామకృష్ణారెడ్డి, పేరమోని నరేష్, వరికుప్పల వెంకటేష్, చిత్రం శీను, జక్కిడి జంగారెడ్డి, మహిళా నాయకురాలు నివేదిత, అర్చన, కావ్య, పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



ఆలయ నిర్మాణానికి భూమి పూజ



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ తొర్రూర్ గ్రామ పరిధిలోని శ్రీ రేణుక రెసిడెన్సీ కాలనీలో బుధవారం శివాలయం గుడి నిర్మాణానికి కౌన్సిలర్ నక్క శివలింగం గౌడ్ భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు రూ.20 లక్షల వ్యయంతో గుడి నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్టు తెలిపారు. ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని కోరారు. భూమి పూజలో కాలనీవాసులు బండారు వెంకన్న, బొక్కు వెంకట్ రెడ్డి, మన్యం మోహన్ రెడ్డి, ఏ. రమణా రెడ్డి, శంకర్ రావు, ఆనంద్ కుమార్, వడ్లమాని నాగేశ్వరా చారి, మహిపాల్ రెడ్డి, నర్సింహా రెడ్డి, వరకాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ- చైతన్యపురి

మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్‌లోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం ప్రాంగణంలో ఆ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ ఆధ్వర్యంలో బుధవారం సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అరవింద శర్మ మాట్లాడుతూ ఆలయ అర్చకులకు ధూప దీప నైవేద్యం కింద రూ.6 వేల నుండి రూ.10 వేలు పెంచినందుకు హర్షం వ్యక్తం చేశారు. బ్రాహ్మణ సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేశారని, అందులో భాగంగానే గోపనపల్లిలో బ్రాహ్మణ భవనానికి భూమి కేటాయించి.. అభివృద్ధికి నిధులు మంజూరు చేశారని తెలిపారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి చొరవతో మహేశ్వరి నియోజకవర్గంలో కురుమలగూడలో 1100 గజాలలో రూ.25లక్షలతో బ్రాహ్మణ భవనం నిర్మాణం అవుతుందన్నారు. ఈ పాలాభిషేకంలో ప్రధాన అర్చకులు లక్ష్మణాచార్యులు, శ్రీనివాస శర్మ, విక్రమ్ శర్మ, అనురాధ శర్మ, నాయకులు గొడుగు శ్రీనివాస్, న్యాలకొండ శ్రీనివాస్ రెడ్డి, లింగస్వామి గౌడ్, కొండ్ర శ్రీనివాస్, జగిని రమేష్, ఎస్కే మహమ్మద్, కంచర్ల శేఖర్, దుబ్బాక శేఖర్, శ్యామ్ గుప్తా, పెంబర్తి శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, పాష పటేల్, వల్లూరి రమేష్, సోమేశ్వర రావు, దీపక్ తదితరులు పాల్గొన్నారు.



తెలుగు విశ్వవిద్యాలయం బోధన పరిశోధనకు ప్రాముఖ్యం

నవతెలంగాణ- కల్చరల్

తెలుగు విశ్వవిద్యాలయం బోధన పరిశోధనకు ప్రాముఖ్యతనిస్తూ కళలు, సాహిత్య రంగాలను ప్రోత్సహించాలని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపాధ్యక్షుడు ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్.టీ.ఆర్.కళా మందిరంలో విశ్వవిద్యాలయ ప్రతిభా పురస్కార ప్రదానోత్సవం సభ జరిగింది. ముఖ్య అతిథిగా ఆచార్య ఇనాక్ పాల్గొని మాట్లాడారు. వివిధ రంగాలలో ఆయా వ్యక్తులు చేసిన కృషికి ప్రతిభా పురస్కారాలు గుర్తింపు అన్నారు. అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగేడు కిషన్ రావు మాట్లాడుతూ 2018 నుంచి ఆగిపోయిన విశ్వవిద్యాలయ వివిధ పురస్కారాలు తన హయాంలో ఇస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం 2021వ సంవత్సరం ప్రతిభా పురస్కారాలకు అర్హులను నిక్కాక్షికం ఎంపిక చేశామని తెలిపారు. అనంతరం ఆచార్య ఇనాక్ పురస్కారాలు కవిత రంగంలో జీ.నరసింహారెడ్డి, పరిశోధనలో టీ. సత్యనారాయణ శర్మ, చిత్రలేఖనంలో నరహరి, శిల్పంలో ఈమని శివనాగి రెడ్డి, నత్యంలో నెలాట్యూర్ శైలి ఎస్.కుమార్, సంగీతంలో పీ.పూర్ణ చందర్, నాటకంలో దెంచనాల శ్రీనివాస్, పత్రికా రంగంలో జీ. వల్లీశ్వర్, జాన పదంలో వెడ్మా శంకర్, అవధానంలో ఎం.అమరనాథ శర్మ నవల/కథ రంగంలో డాక్టర్ జీ. అమతలత, ఉత్తమ రచయిత్రి డాక్టర్ నిహారినీలకు బహూకరించారు. విశ్వవిద్యాలయం విస్తరణ సేవా విభాగం ఇంచార్జి రింగు రామ మూర్తి పాల్గొన్నారు.

శాంతి సరోవర్‌లో రాఖీ వేడుకలు

అసఫ్ జాహీల 9వ నిజాం రౌనక్ యార్ ఖాన్‌కు రాఖీ కట్టిన బ్రహ్మ కుమారీలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

బ్రహ్మకుమారీలు రాజ వంశానికి చెందిన 9వ నిజాం రౌనక్ యార్ ఖాన్‌ను బ్రహ్మ కుమారీలు తమ సోదరునిగా భావిస్తారు. ప్రతి ఏడాది అతనికి రాఖీలు కట్టి వారి సోదర భావాన్ని చాటుకుం టారు. ఈ ఏడాది మొదటి సారి శాంతి సరోవర్‌కు ఆహ్వానించి ఘన స్వాగతం పలికి, మిగతా అందరి బ్రహ్మకుమారీల సమక్షంలో స్వాగత గీతాలతో రాఖీ వేడుకను జరుపుకున్నారు. ఈ సందర్భంగా రౌనక్ యార్ ఖాన్ మాట్లాడుతూ తన రాజకుటుంబానికి అధిపతిగా గాలిలో ప్రశాంతత ఉన్న ఈ ఆధ్యాత్మిక ప్రదేశానికి నేను ఇప్పుడు మరుసటిసారి తిరిగి రావడం విచిత్రంగా ఉందన్నారు. బ్రహ్మకుమారీల శాంతి సరోవర్ డైరెక్టర్ కులదీప్ మాట్లాడుతూ మా కమ్యూనిటీ అండ్ రౌనక్ ఖాన్ మధ్య ఇలాంటి నమ్మకాల వల్ల పరస్పర ప్రేమ ఉందన్నారు. తన సోదరుడు, హైదరాబాద్ రాష్ట్రంలోని అతని అసఫ్ జాహీ రాజకుటుంబానికి 9వ నిజాం అని, అతను ఎల్లవేళలా తమ బ్రహ్మకుమారీలను స్వంత సోదరీమణులుగా భావిస్తూ ఆరాధిస్తారని, అందుకే ప్రతి ఏడాదీ ఒక ఆత్మీయుడిగా రాఖీ కడుతూ వేడుకలు నిర్వహిస్తాం అని తెలిపారు.

15 వరకు మనబస్తీ-మనబడి పనులు పూర్తిచేయాలి

కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో



ప్రభుత్వ పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం మనబస్తీ- మనబడి కార్యక్రమాన్ని ప్రారంభించిందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఈ నెల 16న మనబస్తీ- మనబడికి సంబంధించి తీసుకున్న నిర్ణయాల అమలుపై బుధవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో సమీక్ష నిర్వహించారు. 80శాతం పనులు పూర్తయిన పాఠశాలలలో మిగిలిన పనులను వచ్చేనెల 15 వరకు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సివిల్ పనులు పూర్తయిన పాఠశాలలకు రంగులు వేసే కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మన బస్తీ-మన బడి కార్యక్రమంలో జరుగుతున్న పనులకు నిధుల కొరత లేదని, పనులు జరిగిన వెంటనే చెల్లింపులు జరుగుతాయని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో పచ్చదనాన్ని పెంపొందించే విధంగా మొక్కలు నాటి విద్యార్థులకు ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించాలన్నారు. రాష్ట్రంలో ఉత్తమంగా పనులు చేసిన పాఠశాలలను చూపించి వాటిని మోడల్‌గా తీసుకోవాలని సూచించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన వారికోసం ర్యాంపులు నిర్మించాలని, పాఠశాల రెయిలింగ్‌ను స్టెయిన్లెస్ స్టీల్‌తో ఏర్పాటు చేయాలన్నారు. సివిల్ పనులు పూర్తయిన పాఠశాలలో వెంటనే రంగులు వేయాలని, అవసరమైన ఫర్నిచర్ కోసం ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవో ఆర్.రోహిణి, ఈఈలు, డిప్యూటీ ఈఈలు, డిప్యూటీ ఈవోలు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు, సెక్టోరల్ ఆఫీసర్, సహాయ ఇంజినీర్లు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



తెలంగాణ సాహిత్యాన్ని భారతీయ భాషల్లోకి అనువదించాలి

తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

నీళ్ళపైన, కన్నీళ్ళ పైన తెలంగాణ నుంచి వచ్చినంత సాహిత్యం ఏ భారతీయ భాషల్లోను వచ్చి ఉండదని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ అన్నారు. రవీంద్రభారతి ఆడిటోరియంలో "జాతీయోద్యమంలో తెలుగు సాహిత్యం పాత్ర" అన్న అంశంపై కేంద్ర సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో జరుగుతున్న రెండు రోజుల సదస్సు ముగింపు సభకు అధ్యక్షత వహించిన జూలూరు మాట్లాడుతూ వలసలు పోయిన తెలంగాణల నుంచి వలస కథలు వచ్చాయని చెప్పారు. నీళ్ళు లేక నోళ్ళు తెరుచుకున్న బీళ్ళకు సంబంధించి అద్భుతమైన సాహిత్యం ఇక్కడి కవులు రచయితలు తమ కలాలతో రచించారని చెప్పారు. ఇంటింటికి తాగునీరు, ప్రతి ఎకరాకు సాగునీరు అందిన తీరుపై పరవశించిన తెలంగాణ నీళ్ళ పండుగల గురించి విరివిగా సాహిత్యం వచ్చిందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి నీళ్ళపై కన్నీళ్ళపై వచ్చినటువంటి సాహిత్యాన్ని ఇతర భారతీయ భాషల్లోకి అనువదించే పనిని కేంద్రంలో పెద్దన్నగా ఉన్న కేంద్ర సాహిత్య అకాడమీ బాధ్యతగా చేపట్టాలని ఆయన కోరారు. కేంద్ర సాహిత్య అకాడమీ, తెలంగాణ సాహిత్య అకాడమీ కలిసి సంయుక్తంగా భవిష్యత్ ప్రణాళికతో కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు రచించాలని కేంద్ర సాహిత్య అకాడమీకి సూచించారు. పురాణ ప్రబంధాల నుంచి నేటి ఆధునిక కాలపు అస్తిత్వ ఉద్యమాల వరకు వచ్చిన సాహిత్యాన్ని రికార్డు చేసే పనిలో కూడా కేంద్ర సాహిత్య అకాడమీ పాలుపంచుకోవాలన్నారు. బీసీ, యస్సీ, యస్టీ, మైనార్టీల అస్తిత్వ ఉద్యమాల కవిత్వం, కథ, నవల తెలుగులో ఒక ప్రవాహంలా వస్తుందని చెప్పారు. వీటన్నింటిని భారతీయ భాషల్లో అనువదించుకోవాలని, అందుకు కేంద్ర, రాష్ట్ర అకాడమీలు రెండు కలిసి కృషి చేయాలని అన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

● సొంటిరెడ్డి పున్నారెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ప్రజలను అన్ని విధాలుగా మోసం చేనస్తున్నాయని, సుస్థిర పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యమని ప్రజలు కోరుకుంటున్నారని 2024లో కేంద్రంలో ,రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం గాజుల రామారం లోగల కాంగ్రెస్ కార్యాలయంలో న తెలంగాణతో ఆయన మాట్లాడుతూ వార్తా ప్రపంచంలో నిజాలు నిర్భయంగా వెలికి తీసి ప్రజల పక్షాన అద్భుతమైన కథనాలు రాస్తూ అవినీతి పాలకుల పై కలం ఎక్కుపెట్టి సంచలన వార్తలు రాస్తున్న నవ తెలంగాణ దినపత్రిక యాజమాన్యానికి, డెస్క్ సిబ్బందికి ,విలేకరులకు, యావన్మంది సిబ్బందికి ఎనిమి దో వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కేంద్రంలో రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ప్రజలను మోసం చేయడం లో పట్టభద్రులని ఘాటుగా విమర్శించారు. ఎన్నికల సమయంలో ఓటు బ్యాంకు రాజకీయాలతో సంక్షేమ పథకాలు ఎరవేసి ప్రజలను మాయ మాటలతో ఇప్పటికీ దగా చేస్తున్నారని, విలువలు లేని రాజకీయాలు సమాజంలో ఎక్కువ రోజులు నిలబడవని పాలకులు గుర్తుం చుకోవాలన్నారు. కాంగ్రెస్ హయాంలోని దేశం అన్ని రంగాలలో ముందుకు వెళ్తూ సుభిక్షంగా ఉందన్నారు. ఆయా పార్టీల పాలనపై విసుగు చెందిన ప్రజలు సుస్థిర పాలన కాంగ్రెస్‌కే సాధ్యమని కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్నారు. ఏఐసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, తెలంగాణ టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిలు ప్రజా వ్యతిరేక విధానాలపై చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై రాష్ట్రంలోని చాలా నియోజ కవర్గాలలో, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ కంచుకోట అని రానున్న రోజుల్లో అనూహ్య మార్పులు వస్తాయని స్పష్టం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పాలకుల గుండెల్లో ఇప్పటికే రైళ్లు పరిగెడుతున్నాయని కాంగ్రెస్ అభ్యర్థుల చేతిలో ఆయా పార్టీల అభ్యర్థులు చిత్తుగా ఓడిపోవడం ఖాయమని పునరుద్ఘాటించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ కంచుకోట అని అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పథకాలకు ఆకర్షితులై వేల సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీకి శుభ పరిణామం అన్నారు.

పెండింగ్ పనులన్నీ త్వరలో పూర్తి చేస్తాం

● కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల ఆదేశాల మేరకు ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ పిలుపుమేరకు ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆల్విన్ కాలనీ డివిజన్ సమస్యలపై చేస్తున్న పాదయాత్రలో భాగంగా, డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీలలో జీహెచ్ఎంసీ అధికారులు, స్థానికులతో కలిసి పాదయాత్ర చేస్తూ ఇంటిం టికి వెళ్లి స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో అభివద్ధి పనులన్నీ దాదాపు తొంభై శాతం పూర్తయ్యాయని, కాలనీలలో కొంతమేర పెండింగ్‌లో ఉన్న డ్రయినేజీ, సీసీ రోడ్ల పనులను తొందరలో పూర్తిచేస్తామని అన్నారు. పాదయాత్రలో భాగంగా ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఆప్యాయంగా స్వాగతం పలుకుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఎటువంటి సమస్యలు ఉన్నా పాదయాత్రలో నోట్ చేసుకుని త్వరలో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. అలాగే పిజెఆర్ నగర్ కాలనీలో అమ్మవారి గుడి వద్ద ఉన్న ఖాళీ స్థలాన్ని పార్కుగా అభివృద్ధి చేయాలని స్థానికులు కార్పొరేటర్ దష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో మాట్లాడి పార్కు అభివృద్ధి పనులు మొదలుపెడతామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివద్ధి పనులు, అందించిన సంక్షేమ పథకాలను ముద్రించిన కరపత్రాలను ఇంటింటికి అందించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షులు జాన్, బాలస్వామి, ముజీబ్, మౌలానా, బాబునాయక్, రవీందర్, సాయిగౌడ్, పుట్టం దేవి, వెంకటలక్ష్మి, రేణుక, సురేఖ, తదితరులు పాల్గొన్నారు.



ఐ అండ్ పీఆర్ , భూగర్భ వనరుల మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ బీఆర్ఎస్ మేడ్చల్ అధ్యక్షులు శంభీపూర్ రాజు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వారితోపాటు జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, కొలుకుల జగన్, మహమ్మద్ రఫీ , బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

ఎమ్ఎల్ఆర్ఐటీఎంలో ఘనంగా ఓరియంటేషన్ డే వేడుకలు



నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ మున్సిపాల్టీ పరిధిలోని మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ కళాశాలలో 15వ ఓరియంటేషన్ డే కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సి.శాంతికుమార్ (డైరెక్టర్ ఈపాం సిస్టమ్స్) గౌరవ అతిథి డాక్టర్ కే. పాండురంగారావు(ఐవి ఆర్ సి ఎల్ లిమిటెడ్ (గ్రూప్ హెడ్) కళాశాల చైర్మెన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, ఎమ్ఎల్ ఆర్ గ్రూప్ ఆఫ్ ఇన్నిట్యూషన్స్ వ్యవస్థాపక కార్యదర్శి మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్ఎల్ఆర్ ఐటీఏం కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే వెంకటేశ్వర్ రెడ్డి లతో కలిసి మొదట జ్యోతి ప్రజ్వలన చేసి . ప్రారంభించారు. ముఖ్య అతిథులు డాక్టర్ పాండురంగారావు, శాంతి కుమార్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్య అనేది విద్యార్థు లకు ఉజ్వలమైన కెరీర్‌ను అందించాలని, అది మార్కెట్ అవసరాలను అనుసంధానం చేస్తుందని, అలాగే దేశ అభివద్ధి శాస్త్రీయ విజయాలు, సాంకేతిక అభివృద్ధిపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. ప్రస్తుత ఇంజినీరింగ్ టెక్నాలజీ దాని యొక్క ఉపయోగాన్ని గురించి మాట్లాడారు. ప్రతీ విద్యార్థి ఉజ్వల భవిష్యత్తును పొందేందుకు కషి చేయాలని, సాంకేతిక విజయాల దిశగా దేశం అభివద్ధి చెందాలని, విద్యార్థులందరికీ ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు.

ఎంఎల్ఆర్ ఐటీఎం డైరెక్టర్ డాక్టర్. కె. వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో మంచి మేనేజ్‌మెంట్, బిల్డింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మంచి ఫ్యాకల్టీ ఉన్నారని,విద్యార్థులను క్రమశిక్షణ, కఠోర శ్రమ, చిత్తశుద్ధి, అంకితభావంతో విజయాల బాటలో నడిపిస్తామన్నారు. "ప్రతి వ్యక్తిలో ఉపాధ్యాయుడు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాడని మన తల్లిదండ్రులతో పాటు వారిని మనం గౌరవించాలని అన్నారు. ఎంఎల్ఆర్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ వ్యవస్థాపక కార్యదర్శి మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లా డుతూ, విద్యార్థులు ప్రస్తుత రోజులు/ప్రపంచ సవాళ్లను ఎదుర్కొనేందుకు, తాము కోరుకున్న స్థానాల్లో చోటు సంపాదిం చేందుకు కార్పొరేట్ నైపుణ్యాలు అంటే కమ్యూని కేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, లీడర్‌షిప్ క్వాలిటీస్, డామిన్ స్కిల్స్ వంటి అంశాలను మెరుగుపర చుకోవాలని సూచించారు. విద్యార్థులం దరూ ఉజ్వల భవిష్యత్తును పొందాలని ఆకాంక్షిం చారు.



ఐక్యత, ప్రేమని తెలిపేదే రాఖీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఐక్యత, ప్రేమ భావాన్ని తెలిపేదే రాఖీ అని లయన్ 2వ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ జి.మహేంద్ర కుమార్ అన్నారు. మహిళలను గౌరవించి, రక్షించే వారికి శుభాకాంక్షలు తెలిపారు. రక్షా బంధన్ సమాజంలో అత్యంత ప్రసిద్ధ పండుగల్లో ఒకటిని తెలిపారు. మనుషులు మధ్య సంబంధాన్ని గౌరవించే రోజుగా జరుపుకుంటారన్నారు. ఆంగ్లంలో, ' రక్షా బంధన్ ' అంటే 'రక్షణ, బాధ్యత లేదా సంరక్షణ బంధం' అని అంటారన్నారు. డా.హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్, నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ముషీరాబాద్ డివిజన్ బోరబండలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్యం దినోత్సవ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు డాక్టర్ జి.మహేంద్ర కుమార్, డా.జి.దీప, రిటైర్ ఆఫీసర్ రమణమ్మ లయన్ జి.కష్ణవేణి, లయన్ డా.హిప్నో పద్మా కమలాకర్ పుస్తకాలు, పోషకాహారం, పెన్సిల్ ఎరేజర్లు, సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్ జి.కష్ణవేణి మాట్లాడుతూ ఒకరికొకరు మధ్య ఉండే లోతైన ప్రేమ, ప్రేమకు రక్షణ ప్రతీకగా ఇది అపారమైన ప్రాముఖ్యతను కలిగి ఉందన్నారు. ఈ పండుగ తోబుట్టువుల మధ్య బంధాన్ని బలోపేతం చేయడమే కాకుండా కుటుంబంలో ఐక్యత, ప్రేమ, గౌరవాన్ని పెంపొందిస్తుందన్నారు. ఇది ఏదైనా సంబంధంలో అవసరమైన విధేయత, విశ్వాసం, మద్దతు విలువలకు రిమైండర్‌గా పని చేస్తుందని తెలిపారు. రక్షా బంధన్ హద్దులు దాటి, కుటుంబాలను ఒకచోట చేర్చి, బంధం ప్రాముఖ్యతను పటిష్టం చేస్తుందని చెప్పారు. ఇది ప్రేమ విడదీయరాని బంధం వేడుక పాల్గొన్న అందరికీ ఆనందం, ఆనందాన్ని కలిగించే ప్రతిష్టాత్మకమైన సంప్రదాయమన్నారు. డా.హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ డైరెక్టర్ డా.హిప్నో పద్మా కమలాకర్ మాట్లాడుతూ 1905లో బెంగాల్ విభజన సమయంలో, రవీంద్రనాథ్ ఠాగూర్ బెంగాల్‌లోని హిందువులు, ముస్లింల మధ్య ఐక్యత, ప్రేమ భావాన్ని కలిగించడానికి రాఖీ మహోత్సవ్ - సామూహిక రక్షా బంధన్ పండుగను ప్రారంభించారన్నారు. వర్గాల మధ్య చిచ్చు పెట్టే బ్రిటిష్ వారి ప్రయత్నాలకు ప్రతిగా ఆయన ఈ సంప్రదాయాన్ని ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం విజయ, టీచర్ రమాదేవి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు కర్నాటక సర్కారు రక్షాబంధన్ కానుక



బెంగళూరు: రక్షా బంధన్ సందర్భంగా కర్నాటక ప్రభుత్వం మహిళలకు భారీ కానుక అందించింది. కర్నాటకలోని అక్కాచెల్లెళ్లకు సిద్ధరామయ్య ప్రభుత్వం రక్షాబంధన్ కానుక ఇచ్చింది. కర్నాటకలోని మైసూర్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఎంపీ రాహుల్‌గాంధీ గృహ లక్ష్మి యోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం ద్వారా కోటి మందికి పైగా మహిళలకు నెలవారీ రూ.2000 భృతిని అందజేస్తామని నేతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ గృహలక్ష్మి యోజన కార్యక్రమంలో ప్రసంగించారు. ఎన్నికల ముందు ఐదు వాగ్దానాలు చేశామని రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ ఏదైనా చెబితే అది చేసి చూపిస్తుందన్నారు. గృహలక్ష్మి, శక్తి యోజన, గృహజ్యోతి, అన్న భాగ్య, యువ నిధి యోజనలను కాంగ్రెస్ ప్రారంభించిందన్నారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. "ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కర్నాటకకు ఐదు వాగ్దానాలు చేసింది. కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ నేతలు ఏదైనా చెబితే అది చేస్తారని మేం చెప్పాం. ఈరోజు మనం ట్యాబ్‌లో క్లిక్ చేయగానే కోట్లాది మంది మహిళల బ్యాంకు ఖాతాల్లో నేరుగా రూ.2000 జమ అయింది." అని రాహుల్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఇంకా మాట్లాడుతూ, 'ఎన్నికల తర్వాత కర్నాటకలో మహిళలు బస్సుల్లో ప్రయాణించడానికి ఏమీ చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ పథకానికి 'శక్తి' అని పేరు పెట్టి దానిని పూర్తి చేశాం." అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఐదు పథకాలు చూడండి అని రాహుల్ అన్నారు. ఒక్కటి తప్ప మిగతావన్నీ మహిళల కోసం, మిగిలిన నాలుగు పథకాలు మహిళల కోసం రూపొందించబడ్డాయన్నారు. దీని వెనుక లోతైన ఆలోచన ఉందన్నారు. తాను భారత్ జోడో యాత్రలో వేలాది మంది మహిళలను కలిశానని రాహుల్ పేర్కొన్నారు. కర్నాటకలో దాదాపు 600 కిలోమీటర్లు నడిచానన్న రాహుల్ గాంధీ.. తనకు ఓ విషయం స్పష్టంగా అర్థమైందన్నారు. ద్రవ్యోల్బణాన్ని భరించలేకపోతున్నామని వేలాది మంది మహిళలు తనతో చెప్పారని.. కర్నాటక మహిళలే ఈ రాష్ట్రానికి పునాది అని తనకు అర్థమైందన్నారు. 1.1 కోట్ల మంది మహిళలకు నెలవారీ రూ.2,000 సహాయం అందించేందుకు కర్నాటక ప్రభుత్వం 'గృహలక్ష్మి' పథకాన్ని ప్రారంభించింది. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ గృహలక్ష్మి యోజన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు డీబీటీ ద్వారా మొత్తాన్ని బదిలీ చేశారు. అదే సమయంలో, ఈ పథకాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సమక్షంలో ప్రారంభించారు.

ఫుడ్ ఫ్యాక్టరీలో విషవాయువు లీక్..

- మధ్యప్రదేశ్‌లో ప్రమాదం...ఐదుగురు కార్మికుల మృతి

భోపాల్: మధ్యప్రదేశ్‌లోని మొరేనా జిల్లాలో ఓ ఫ్యాక్టరీలో విషవాయువు లీకై ఐదుగురు కార్మికులు మృతి చెందారు. సాక్షి ఫుడ్ ప్రొడక్ట్స్‌కు చెందిన ఫ్యాక్టరీలో ఈ ప్రమాదం చోటు చేసుకున్నది. ఈ ప్రమాదం జరిగిన సమయంలో పెద్ద ఎత్తున కూలీలు కర్మాగారంలో పని చేస్తున్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఫ్యాక్టరీని ఖాళీ చేయించారు. మృతదేహాలను ఆస్పత్రికి తరలించారు. ఆ ఫ్యాక్టరీ మొరేనా జిల్లాలోని జరేరువా ప్రాంతంలో ఉన్నది. అయితే, ఫ్యాక్టరీలోని ట్యాంకును శుభ్రం చేసేందుకు ఇద్దరు కూలీలు మొదట అందులోకి దిగారని తోటి కార్మికులు తెలిపారు. శుభ్రం చేస్తున్న సమయంలో విషవాయువు లీకై ముగ్గురు కార్మికులు అస్వస్థతకు గురయ్యారు. అక్కడే ఉన్న మరో ఇద్దరు కార్మికులు వారిని కాపాడేందుకు ట్యాంకులోకి దిగారు. వారు సైతం విషవాయును పీల్చడంతో చనిపోయారు. మృతుల్లో ముగ్గురు సోదరులు ఉన్నారు. ఈ ఫ్యాక్టరీలో చెర్రీలను తయారు చేస్తున్నట్టు అధికారులు తెలిపారు.

యూపీ పాఠశాలలో లైంగిక వేధింపులు

ఘాజియాబాద్ : బీజేపీ పాలనలోని ఉత్తరప్రదేశ్‌లో మరో దారుణం వెలుగుచూసింది. ఘాజియాబాద్‌లోని ఒక పాఠశాలలో ప్రిన్స్‌పాలే విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడని విద్యార్థులు ఫిర్యాదు చేశారు. దీంతో వేధింపులకు పాల్పడుతున్న ప్రిన్సిపల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు లేఖ రాశారు. వివరాల్లోకి వెళ్తే.. ఘాజియాబాద్‌లోని ఓ పాఠశాల ప్రిన్సిపల్ గత కొన్నిరోజులుగా విద్యార్థినులను తన క్యాబిన్‌లోకి పిలిచి అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు. ప్రిన్సిపల్ ఆగడాలు మరింత మితిమీరడంతో తల్లిదండ్రులకు చెప్పారు. విషయం తెలుసుకున్న విద్యార్థినుల కుటుంబ సభ్యులు పాఠశాల ఎదుట ఆందోళనలు చేశారు. అనంతరం ప్రిన్సిపల్‌తో వాగ్వాదానికి దిగి అతడిపై దాడి చేశారు. అ. పోలీసులు ఇద్దరిపైనా కేసులు నమోదు చేసుకుని ప్రిన్సిపల్ ను అరెస్టు చేశారు. పోలీసులు తమను బెదిరించి నాలుగు గంటలపాటు పోలీసు స్టేషన్‌లోనే కూర్చోపెట్టారని విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు ఆరోపిస్తూ.. యోగి ఆదిత్యనాథ్‌కు విద్యార్థినులు రక్తంతో లేఖ రాశారు. లేఖలో 'ప్రిన్సిపల్ వేధింపులకు గురైన మేమంతా మీతో వ్యక్తిగతంగా మాట్లాడాలనుకుంటున్నాం. మిమ్మల్ని కలవడానికి మాకు అనుమతి ఇవ్వండి. న్యాయం చేయండి. మేమంతా మీ కుమార్తెలమే. ప్రిన్సిపల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం ' అంటూ రక్తంతో లేఖ రాశారు.

పుష్ప 2 ప్రపంచంలోకి తీసుకెళ్లిన అల్లు అర్జున్...

నవతెలంగాణ - హైదరాబాద్

ఇన్‌స్టాగ్రామ్‌లోని రీల్ మిమ్మల్ని అతనితో సన్నిహితంగా, వ్యక్తిగతంగా ఉంచుతూ, పుష్ప2 -ది రూల్ భారీ సెట్‌లను అభిమానులకు మొదటి సారి వీక్షించేందుకు అవకాశం ఇస్తుంది. పుష్ప -ది రైజ్‌లో పుష్పరాజ్ పాత్రకు "ఉత్తమ నటుడు"గా 69వ జాతీయ అవార్డును దక్కించుకున్న అల్లు అర్జున్ మొదటి నుంచి ఆ సినిమాలోని సంభాషణలకు కేంద్ర బిందువుగా ఉన్నారు. సూపర్‌హిట్ నటనతో ఖ్యాతి దక్కించుకున్న ఈ నటుడ్ని పూర్తిగా ప్రైవేట్ పర్సన్ అనే చెప్పవచ్చు. ఒక అరుదైన గెశ్చర్‌తో, ఈ ఐకాన్ స్టార్ ప్రపంచంలోని అత్యంత ఎక్కువ మంది అనుసరించే ఇన్‌స్టాగ్రామ్ ఖాతా - @ఇన్‌స్టాగ్రామ్ రీల్‌లో తన పని, జీవితాన్ని ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులు సమగ్రంగా తెలుసుకునేందుకు తన ప్రేక్షకులకు అవకాశం కల్పించారు. పుష్ప2-ది రూల్ సెట్స్‌కి వెళ్లే సమయంలో ఆయన ఇల్లు, ఆఫీసు మరియు అతని కారులో ఎలా ఉంటారో వీటిలో చూడవచ్చు. సెట్‌లో ఉన్నప్పుడు, నటుడు తనకు తానుగా ఉండే ఈ చురుకైన స్టార్ నుంచి కఠినమైన పుష్పరాజ్‌గా మార్పు చెందుతారు. అల్లు అర్జున్‌ని మాస్ట్రో దర్శకుడు సుకుమార్ అండర్-ప్రొడక్షన్ సీక్వెల్‌కు ఒక సన్నివేశంలో దర్శకత్వం వహిస్తున్నారు. ఈ నటుడి ప్రదర్శనను ఇందులో వీక్షించడం ఒక సంపూర్ణమైన ట్రీట్ అని చెప్పవచ్చు.

ప్రపంచంలోని మొట్టమొదటి ఇంటిగ్రేటెడ్ ఇ-లైబ్రరీ యాప్

నవతెలంగాణ - హైదరాబాద్

మానసిక వికాసానికి, ఆధ్యాత్మిక మేల్కొలుపు కోసం పుస్తకాలు ఒక అనివార్య మాధ్యమం. ఇస్కాన్ యొక్క పబ్లిషింగ్ విభాగం భక్తివేదాంత బుక్ ట్రస్ట్ ఈ రోజు వారి వినూత్న యాప్ "ట్రాన్సెండ్"ని విడుదల చేసింది. ఇది ప్రపంచంలోనే ఆడియో, ఇ-బుక్స్ రెండింటినీ ఒకే చోట అందించే మొట్ట మొదటి ఇ-లైబ్రరీ యాప్. ఆడియోబుక్‌ల అభిమాని అయినా లేదా ఈ-బుక్స్ చదవడానికి ఇష్టపడినా, ట్రాన్సెండ్ మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. వినియోగదారులు కేవలం కొన్ని ట్యాప్‌లతో ఆడియో మరియు ఈ-బుక్ ఫార్మాట్‌ల మధ్య ఎలాంటి ఇబ్బందులు లేకుండా మారవచ్చు. తద్వారా తమ అవసరాలకు సరిగ్గా సరిపోయే విధంగా తమకు ఇష్టమైన పుస్తకాలనూ ఆస్వాదించే అవకాశమూ అందిస్తుంది. శ్రీల ప్రభుపాద పుస్తకాలలోని 2.7 లక్షల పేజీలకు పైగా విస్తరించి ఉన్న మొత్తం 5.6 కోట్ల పదాలు 8000+ గంటల ఆడియో మరియు 600+ ఇ-బుక్స్‌లుగా మార్చబడ్డాయి. ఈ యాప్ ఆండ్రాయిడ్ మరియు ఐఓఎస్ ప్లాట్‌ఫారమ్‌లలో, వెబ్ యాప్‌లో కూడా అందుబాటులో ఉంది. వివరణాత్మక సమాచారం మరియు డెమో ట్యుటోరియల్‌లు పూర్తి ఆలోచనాత్మకంగా www.transcendstore.comలో అందించబడ్డాయి. ఈ- యాప్ ఒక సారి కొనుగోలుతో జీవితకాల యాక్సెస్ ను మరియు 600+ ఇ-పుస్తకాలను ఉచితంగా అందిస్తుంది.



మోటారు సైకిళ్లను వెంటనే అందజేయాలి

భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వమిచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

- బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు ప్రకటించిన మోటార్ సైకిళ్లను వెంటనే ఇవ్వాలని, పెండింగ్ క్లెయిమ్స్‌కు వెంటనే పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో సిద్దిపేట కలెక్టరేట్ ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవి కుమార్ మాట్లాడుతూ.. 2022 అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిళ్ల ఇస్తామని ప్రభుత్వం ప్రకటించి ఏడాది దాటినా వాటికి సంబంధించిన రూల్స్ రూపొందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోటార్ సైకిల్ వస్తుందని ఆశించిన కార్మికులకు నిరాశే మిగిలిందన్నారు. వెంటనే విధి విధానాలు రూపొందించి వెల్ఫేర్ బోర్డులో కార్డు ఉన్న కార్మికులందరికీ మోటార్ సైకిల్స్, మహిళా కార్మికులకు స్కూటీలు అందించాలని కోరారు. ప్రమాద మరణాలు, సహజ మరణాలు, పెండ్లి కానుక, ప్రసూతి సహాయం తదితర అనేక పరిహారాలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటికి నిధులు అందించి కార్మికులను ఆదుకోవాలన్నారు. ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన వేలిముద్ర సిస్టంలో కార్మికుల వేలిముద్రలు పడటం లేదని, దాంతో మీ సేవ, ఆఫీసుల చుట్టూ వారికి తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పద్ధతిని మార్పు చేసి, ఐరిస్ పద్ధతిని పెట్టి కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని కోరుతున్నామన్నారు. రూ.1.30 లక్షల సహజ మరణ నష్టపరిహారాన్ని రూ.5 లక్షలకు పెంచాలని, ప్రమాదశాత్తు చనిపోయిన వారికి రూ.10 లక్షలకు పెంచాలని, ఇల్లు లేని కార్మికులకి గృహలక్ష్మి కింద ప్రభుత్వం ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు, జిల్లా సహాయ కార్యదర్శి పోతిరెడ్డి రాజు, కమిటీ సభ్యులు బాలయ్య, యాదయ్య, అంతయ్య, మహేందర్, శ్రీనివాస్, సత్యం, బాబు, నర్సివ్వ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఖాళీ పోస్టులన్నీ భర్తీ చేయండి

- సీఎం కేసీఆర్‌కు ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బహిరంగ లేఖ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. అసెంబ్లీ ప్రకటించిన ప్రకారం 13,500 పోస్టుల డీఎస్సీ నోటిఫికేషన్ పునరుద్ధరించాలని కోరారు. ఈమేరకు బుధవారం సీఎం కేసీఆర్‌కు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలో వేలాది టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఓ వైపు రిటైర్డ్ అవుతున్న వారి సంఖ్య పెరుగుతున్నా.. వారి స్థానాల్లో కొత్త వారిని తీసుకోవాలన్న సోయి ప్రభుత్వానికి లేకుండా పోయిందని పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టుల కోసం సంవత్సరాలుగా అభ్యర్థులు ఎదురు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిలో కొందరి వయో పరిమితి కూడా దాటిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అమరవీరుల త్యాగ ఫలితం ఇదేనా? సకల జనులు కొట్లాడి సాధించుకున్న తెలంగాణ ఇందుకేనా? అని ప్రశ్నించారు. 2020 డిసెంబర్‌లో అసెంబ్లీ సాక్షిగా టీచర్ పోస్టుల భర్తీపై ప్రకటన చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

ఎంతో ఆర్భాటంగా 13500 పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారనీ, ఐదువేల పోస్టుల భర్తీకి మాత్రమే నోటిఫికేషన్ విడుదల చేశారని తెలిపారు. రాష్ట్రంలో గత ఐదేండ్లుగా ఉపాధ్యాయ పోస్టుల భర్తీ జరగనే లేదని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలనలో ఆరు నెలలకోసారి టెట్, రెండేండ్లకోసారి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసేవారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో అభ్యర్థులు నోటిఫికేషన్ల కోసం ఏండ్లకు ఏండ్లు ఎదురుచూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కండ్లు తెరిచి నిరుద్యోగుల బాధలను గుర్తించాలని కోరారు. డీఎస్సీ నోటిఫికేషన్‌ను వారం రోజుల్లో పునరుద్ధరించకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లక్షల మంది నిరుద్యోగులతో ప్రగతి భవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఆరో అంతస్తు పై నుంచి దూకి రైతుల నిరసన

మహారాష్ట్ర సచివాలయంలో ఆందోళన

ముంబయి : ఆనకట్ట నిర్మాణంలో కోల్పోయిన భూములకు పరిహారాన్ని పెంచాలని కోరుతూ మహారాష్ట్ర రైతులు వినూత్న నిరసనకు దిగారు. ముంబయిలోని ఆ రాష్ట్ర సచివాలయం(మంత్రాలయం) ఆరో అంతస్తు నుంచి కిందకు దూకారు. ఈ సందర్భంగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. నాటకీయ పరిణామాల మధ్య రైతులను పోలీసులు అరెస్టు చేశారు. అమరావతి జిల్లా మోర్షిలోని అప్పర్ వార్ధా ఆనకట్ట నిర్మాణం కోసం ప్రభుత్వం సేకరించిన భూములకు అధిక నష్ట పరిహారం, నిర్వాసిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. వీటిని



సాధించుకునేందుకు రైతులు మంగళవారం మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో నినాదాలు చేస్తూ, ప్లకార్డులు ప్రదర్శిస్తూ మంత్రాలయానికి చేరుకున్నారు. అప్రమత్తమైన పోలీసులు కొంతమంది రైతులను అదుపులోకి తీసుకున్నారు. మరికొందరు నిరసనకా రులు ఆ భవనంలోని ఆరో అంతస్తు నుంచి కిందికి దూకారు. అయితే, ఆత్మహత్యలను నిరోధించడాని కి కొంత కాలం క్రితం మొదటి అంతస్తు భాగంలో భారీ రక్షణ వలను ఏర్పాటు చేసి ఉండడంతో ఎవరూ గాయపడలేదు. మరికొందరు రైతులు ఆ వలపైకి పాకుతూ చేరుకున్నారు. వీరందరినీ పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించి కేసులు నమోదు చేశారు.

ప్రిన్సిపాల్ తీరును నిరసిస్తూ విద్యార్థుల ఆందోళన

- ప్రధాన రహదారిపై రాస్తారోకో, కలెక్టరేట్ ముట్టడి
- విద్యార్థి యువజన సంఘాల మద్దతు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతిలక్ష్మి విద్యార్థులపై వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ పాఠశాల విద్యార్థులు రోడ్డెక్కారు. పట్టణంలోని పాఠశాల నుంచి అంబేద్కర్ చౌక్ వరకు ప్రిన్సిపాల్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీగా వచ్చి చౌక్‌లో సుమారు రెండు గంటల పాటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. ప్రిన్సిపాల్ తమకు సరిగ్గా భోజనం పెట్టడం లేదన్నారు. నైట్ వాచ్‌మెన్ అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని పలుమార్లు ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకు వెళ్లినా పట్టించుకోలేదని తెలిపారు. డార్మెంటరీలు శుభ్రంగా లేవని, రెండు రోజులుగా నీళ్ల రావడం లేదని తెలిపారు. గతంలో ఉన్న ప్రిన్సిపాళ్లతో తమకు ఎలాంటి ఇబ్బందులు రాలేదని, కానీ ప్రస్తుత ప్రిన్సిపాల్ ఇష్టరీతిన వ్యవహరిస్తూ దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. ప్రిన్సిపాల్ విషయం ఆర్సీఓకు చెప్పినప్పటికీ స్పందన లేదన్నారు. దాంతో తమ సమస్య ఎవరు తీరుస్తారో తెలియక రోడ్డెక్కినట్టు తెలిపారు. తల్లిదండ్రులు దూరంగా ఉన్న తమ బాధను ప్రిన్సిపాల్ పట్టించుకోకపోతే పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ప్రిన్సిపాల్‌ను తొలగించే వరకు ఆందోళనను ఆపేది లేదని స్పష్టంచేశారు. ఉదయం ఎనిమిది గంటలకు అల్పాహారం కూడా తినకుండా రోడ్డెక్కామన్నారు. ధర్నా అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయం వరకు వెళ్లి కలెక్టర్ ఇంటి ఎదుట బైటాయించారు. అదే సమయంలో ప్రిన్సిపల్ జ్యోతిలక్ష్మి అక్కడికి రావడంతో ఆమెకు వ్యతిరేకంగా విద్యార్థినులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న డీఎస్పీ శ్రీనివాస్ అక్కడికి చేరుకొని విద్యార్థులకు నచ్చజెప్పే



ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. క్యాంపు కార్యాలయం లోపల ఆందోళన చేయవద్దని హెచ్చరించడంతో విద్యార్థినులు కలెక్టరేట్‌కు చేరుకొని గేటు ఎదుట ధర్నా నిర్వహించారు. మధ్యాహ్నం వరకు ధర్నా కొనసాగినా ఏ ఒక్క అధికారి కూడా విద్యార్థుల ఆవేదన వినకపోవడంపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు ఎంతకూ వెనక్కి తగ్గకపోవడంతో విషయం తెలుసుకున్న ప్రిన్సిపల్.. లెక్చరర్స్‌ను విద్యార్థుల వద్దకు పంపించి వారిని తిరిగి తీసుకురావాలని లేదంటే తొలగిస్తానని హెచ్చరించినట్టు తెలిసింది. లెక్చరర్స్ అంతా అతిథి, కాంట్రాక్టు సిబ్బంది కావడంతో చేసేదేమీ లేక.. విద్యార్థులను బతిమిలాడి పాఠశాలకు తిరిగి తీసుకువెళ్లారు. విద్యార్థులు తాము భోజనం చేసేది లేదని, ప్రిన్సిపాల్‌ను తొలగించే వరకు పాఠశాలలోకి వచ్చేది లేదని, పాఠశాల గేటు ఎదుట భీష్మించుకూర్చోవడంతో పోలీసులు వారిని బెదిరించి లోపలికి పంపించారు. తిరిగి పాఠశాలకు వెళుతున్న తమపై ప్రిన్సిపల్ వేధింపులకు పాల్పడితే జిల్లా అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని విద్యార్థినులు ఒకింత ఉద్వేగానికి గురయ్యారు. ఇంత జరుగుతున్నప్పటికీ జిల్లా స్థాయి అధికారులు ఆ వైపు కూడా తొంగి చూడకపోవడం జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం చర్చనీయాంశమైంది.

సింగపూర్‌కు బియ్యం ఎగుమతులు

- అనుమతించిన కేంద్రం



న్యూఢిల్లీ : బియ్యం ఎగుమతులపై నిషేధం విధించిన నరేంద్ర మోడీ ప్రభుత్వం తాజాగా సింగపూర్‌కు మినహాయింపు ఇచ్చింది. రెండు దేశాల మధ్య 'అత్యంత సన్నిహితమైన వ్యూహాత్మక భాగస్వామ్యం' ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నామని కేంద్ర విదేశాంగ శాఖ తెలిపింది. ధరల పెరుగుదలను నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం జూలైలో బాసుమతి యేతర బియ్యం ఎగుమతులపై నిషేధం విధించిన విషయం తెలిసిందే. నిషేధం నుండి మినహాయింపు ఇవ్వాలంటూ సింగపూర్ ప్రభుత్వం అప్పటి నుండీ భారత్‌తో చర్చలు జరుపుతూనే ఉంది. ఇప్పుడు మోడీ ప్రభుత్వం సింగపూర్‌కు బియ్యం ఎగుమతులను అనుమతిస్తూ అధికారికంగా ప్రకటన చేసింది. 'భారత్, సింగపూర్ మధ్య అత్యంత సన్నిహితమైన వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది. పరస్పర ప్రయోజనాలు ఉన్నాయి. ఆర్థిక సంబంధాలు కొనసాగుతున్నాయి. రెండు దేశాల ప్రజల మధ్య సంబంధాలు కూడా బలంగా ఉన్నాయి' అని విదేశాంగ ప్రతినిధి అరిందమ్ బగ్చీ మంగళవారం రాత్రి బాగా పొద్దుపోయిన తర్వాత విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక సంబంధాల కారణంగా సింగపూర్ ఆహార భద్రతా అవసరాలను దృష్టిలో పెట్టుకొని బియ్యం ఎగుమతులను అనుమతించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన వివరించారు. ప్రపంచంలోని 40కి పైగా దేశాలు తమ బియ్యం దిగుమతులలో 50%కి పైగా భారత్ నుండే పొందుతున్నాయి. కొన్ని ఆఫ్రికా, దక్షిణాసియా దేశాలైతే తమ బియ్యం అవసరాలలో 80% భారత్ నుండే సేకరిస్తున్నాయి. సింగపూర్ దిగుమతి చేసుకుంటున్న బాసుమతి యేతర బియ్యంలో 17% మన దేశం నుండి పొందుతున్నదే.

అసెంబ్లీ బరిలో ఉంటా..

తప్పకుండా గెలుస్తా...

ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ అజ్మీర ప్రహ్లాద్



నవతెలంగాణ - ములుగు

అసెంబ్లీ బరిలో ఉంటా... తప్పకుండా గెలుస్తానని ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ డాక్టర్ అజ్మీర ప్రహ్లాద్ ధీమా వ్యక్తం చేశారు. ములుగు జిల్లా రామచంద్రపురం గ్రామంలో బుధవారం జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మాజీ మంత్రి అజ్మీర చందూలాల్ కొడుకు అజ్మీరా ప్రహ్లాద్ అభిమానులతో కలిసి పాల్గొన్నారు. వారందరూ ముక్తకంఠంతో అజ్మీరా చందులాల్ ఈ నియోజకవర్గంలో అనేక సేవలను అందించారని, ఆయన మన ముందు లేకపోవడం దురదృష్టకరమని, వారి రూపంలో ప్రహ్లాద్ ఉన్నారని అన్నారు. కానీ బీఆర్ఎస్ అసెంబ్లీ టిక్కెట్ ఇవ్వకపోవడం బాధాకరమని తెలిపారు. అసెంబ్లీ టిక్కెట్టు ఇచ్చి ఉంటే ములుగు నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలిపించుకునే వాళ్లమని కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ అసెంబ్లీ బరిలో ప్రహ్లాద్ ఉండాలని కోరారు. అనంతరం అజ్మీర ప్రహ్లాద్ మాట్లాడుతూ.. అందరి నిర్ణయం మేరకే తాను పనిచేస్తానని, తన బలం, బలగం కార్యకర్తలేనని అన్నారు. ఈ నియోజకవర్గంలో చందులాల్ అహర్నిశలు పాటుపడి నియోజకవర్గ కార్యకర్తలను, ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్నారని తెలిపారు. వారిలాగానే తానూ అందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. చివరి వరకు తనకు బీఆర్ఎస్ టిక్కెట్ ఇస్తుందని ఆశించినా ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. కార్యకర్తల నిర్ణయం మేరకే తప్పకుండా ఈసారి తాను పోటీలో ఉంటానని, విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రామచంద్రపూర్ గ్రామస్తులు, చందూలాల్, ప్రహ్లాద్ అభిమానులు పాల్గొన్నారు.

రాజకీయాల్లోకి వస్తున్నా...

- ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ
- ఆశీర్వదించండి, అభివృద్ధి చేస్తా..: మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య కూతురు డా.అనురాధ



నవతెలంగాణ-ఇల్లందు

నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలు, ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి అడుగు పెడుతున్నట్టు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య కూతురు డా. అనురాధ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో ఇల్లందు నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్టు చెప్పారు. ఎంతోమంది అభిమానులు, శ్రేయోభిలాషులు ప్రోత్స హిస్తు న్నారని, అధికార, ప్రతిపక్ష పార్టీలు టికెట్ ఇస్తామని ప్రాథమికంగా మాట్లాడిన విషయం వాస్తవమేనన్నారు. విప్లవ గ్రూపులు, న్యూ డెమోక్రసీ, ప్రజాప్రంథా, ఇతర రాజకీయ పార్టీల సహకారం కోరతానని తెలిపారు. తన తండ్రి, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అడుగుజాడల్లో నడుస్తానని, అభివృద్ధికి పాటు పడతానని, కబ్జా రాజకీయాలను అంతమొందిస్తానన్నారు. ఇల్లందు నియోజకవర్గంలో ఎన్నో వనరులు ఉన్నప్పటికీ అభివృద్ధికి నోచుకోలేదని, గిరిజన చట్టాలకు తూట్లు పొడుస్తున్నారని, పోడు, విద్యా వైద్యం, రైతు సమస్యలు అనేకం ఉన్నాయని తెలిపారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం ఎన్నో రకాల ప్రలోభాలకు ఓటర్లను గురి చేసినప్పటికీ ప్రజాభిమానంతో గెలవగలనని ధీమా వ్యక్తం చేశారు.

గుండెపోటుతో సోదరుడి మృతి

- మృతదేహానికి కడసారి రాఖీ కట్టిన చెల్లెలు



నవతెలంగాణ - సుల్తానాబాద్ రూరల్ (ఎలిగేడు)

గుండెపోటుతో ఆకస్మాత్తుగా మృతిచెందిన అన్నకు చెల్లెలు రాఖీ కట్టిన హృదయ విదారకర ఘటన పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ధూళికట్టలో బుధవారం చోటుచేసుకుంది. దూళికట్ట గ్రామానికి చెందిన చౌదరి కనకయ్య మంగళవారం తన పంట పొలానికి పురుగు మందు పిచికారీ చేశాడు. అనంతరం అలసటకు గురై ఇంటికి వచ్చి గుండెపోటుకు గురై పడిపోయాడు. గమనించిన స్థానికులు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. దాంతో అన్నకు రాఖీ కట్టేందుకు వచ్చిన అతడి సోదరి గౌరమ్మ పుట్టెడు దుఃఖంలో మునిగిపోయింది. అప్పటిదాకా సంతోషంగా ఉన్న సోదరుడు ఒక్కసారిగా విగతజీవిగా మారడంతో గుండెలవిసేలా రోదించింది. తీవ్ర దుఃఖంతోనే కనకయ్య మృతదేహానికి చివరిసారిగా రాఖీ కట్టింది. సోదరి అనురాగాన్ని చూసి గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు.

ఫోన్‌ఫే స్టాక్ బ్రోకింగ్ ప్లాట్‌ఫారం షేర్(డాట్) మార్కెట్ ఆవిష్కరణ

నవతెలంగాణ - హైదరాబాద్

తన అనుబంధ సంస్థ ఫోన్‌ఫే వెల్త్ బ్రోకింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధీనంలో ఏర్పాటు చేసిన షేర్(డాట్)మార్కెట్ ద్వారా స్టాక్ బ్రోకింగ్ రంగంలోకి ప్రవేశించినట్టు ఫోన్‌ఫే నేడు ప్రకటించింది. మార్కెటింగ్ మేధస్సు, పరిణామాత్మక పరిశోధన ఆధారితంగా పనిచేసే వెల్త్ బాస్కెట్లను, భారీ స్థాయి ప్రతిస్పందన సామర్థ్యం కలిగిన టెక్నాలజీ ప్లాట్ ఫారం, పెట్టుబడిదారులు, ట్రేడర్లు లాంటి వారికి గొప్ప కస్టమర్ అనుభవాన్ని అందించడం ద్వారా డిస్కౌంట్ బ్రోకింగ్ ఫీచర్‌ను షేర్(డాట్)మార్కెట్ తెర ముందుకు తీసుకువచ్చింది. షేర్(డాట్)మార్కెట్ మొబైల్ యాప్, నిబద్ధత కలిగిన వెబ్ ప్లాట్ ఫారంగా అందుబాటులో ఉంది. ఇది రీటైల్ పెట్టుబడిదారులను స్టాకుల కొనుగోలు, ఇంట్రా డే ట్రేడింగ్ చేయడం, క్యూరేటడ్ వెల్త్ బాస్కెట్లను, మ్యూచువల్ ఫండ్స్ ను కొనడానికి వీలు కల్పిస్తుంది. ఆధార్/ వీడియో కేవైసీ ద్వారా సులభమైన ఆన్ బోర్డింగ్, వేగవంతమైన సెటిల్ మెంట్, కస్టమర్ నిధులను సురక్షితంగా చేసే నియంత్రణ జోక్యాలు లాంటి ఎస్ఈబీఐ ప్రయత్నాలు తమ సంపదను పెంచుకోవడానికి స్టాక్ మార్కెట్లకున్న శక్తిపై నమ్మకాన్ని రీటైల్ పెట్టుబడిదారుల్లో భారీ స్థాయిలో పెంచింది. డీ మ్యాట్ ఖాతాలు, మ్యూచువల్ ఫండ్స్ ఎస్ఐపీలలో నిలకడైన వృద్ధి కూడా దీనికి సాక్ష్యంగా నిలుస్తున్నాయి. కార్యాచరణ అమలు, నిరూపితమైన టెక్నాలజీ ప్లాట్ ఫారం, అతి తక్కువ డిస్కౌంట్ బ్రోకింగ్ ధరతో కూడిన పరిణామాత్మక పరిశోధనను అందించడం ద్వారా షేర్(డాట్)మార్కెట్ స్టాక్ బ్రోకింగ్‌కు కొత్త అందాన్ని తీసుకువచ్చింది.

రక్షాబంధన్ శుభాకాంక్షలు

- గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సోదరులు, సోదరీమణుల మధ్య ఉండే శాశ్వతబంధానికి ప్రతీక రక్షాబంధన్ అని గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఆమె రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అక్కాచెల్లెళ్లు కట్టే రాఖీ వారి కోసం అన్నాదమ్ములు ఇచ్చే భద్రతకు గుర్తని గవర్నర్ పేర్కొన్నారు. అన్నాదమ్ములు తమ అక్కాచెల్లెళ్ల పట్ల చూపించే అమితమైన ఆప్యాయతకు, ప్రేమకు రక్షాబంధన్ పండుగ ప్రతిబింబిస్తుందని తెలిపారు.